# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

సంక్రాంతి శుభాకాంక్షలు





నూతన సంవత్సర శుభాభినందనలు

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

**JANUARY 1991**

**Address Correction Requested**

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి: 8 జనవరి 1991 సంచిక: 1





**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి





**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Y. Srilata Rao
~~(201) 755-7512~~
(718) 730-5632

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876




We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట :

పాఠకులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు. ఈ సంచికలో మన 8వ సంపుటి మొదలవుతున్నది. మన మూల - మన జీవిత విధానాలను పునరావలోకనము చేసుకునే అవకాశం ఈ సంచికలో మన రచయితల రచనల ద్వారా ఏర్పడుతోంది. వ్యంగ్య రూపంలో సరోజగారు, ఇందిర గారు, సూర్యప్రకాశరావు గారలు ఈ లక్ష్యాలనే స్పష్టీకరించారు. రవీంద్రనాథ్ గారి మన సంస్కృతికి అర్థం, బలపతిశర్మ గారి మనమే అవలంభించవలసిన సంస్కారములు వర్ణించబడ్డాయి. మనం, మన ఎన్నికలు పి.వి.జి గేయం, రాజకీయ కవళి ద్వారా స్పష్టమవుతున్నాయి. ఈ మధ్య జరిగిన తానా ఎన్నికల వ్యవహారం ఇందులో ఏమాత్రం తీసిపోలేదని నిరూపించాయి. కంసుడి సమ్మె, సుచరిత మన సంస్కృతిని మరో కోణంలో చూపిస్తున్నాయి. ఏటికి నీళ్ళు వదిలాయి కూడా వీటికి సంబంధించినదే. ఈ దేశంలో స్థిర నివాసం ఏర్పాటు చేయదలచుకున్న మనం మన నడవడిలో కొంత మార్పు తెచ్చుకోవడం సబబేమో. మున్నెవరో అన్నట్లు ఇక్కడ ఉంటున్నప్పుడు మళ్ళీ మన సంస్కృతి, ఆచార వ్యవహారాలు వట్టివేస్తుంది. మరి మీ అభిప్రాయం తెలుపుతారుగా.

ఇంతేమరి.

కిడాంబి రఘునాథ్

అట్టమీది బొమ్మ:

సంక్రాంతి పెళ్ళి భజన

## విషయసూచిక


1. మా మాట ... 2
2. సంపాదన... కథ... ఏడిద ప్రసన్నలక్ష్మి ... 3
3. ముగ్గురు నాయకులు.. గేయం... కరుణశ్రీ ... 3
4. సంగీత మూర్తిత్రయ దినోత్సవం ... 5
5. రాజకీయ కవళి... కథ... కే. సరోజ ... 7, 8, 9
6. నాతం దానలా నాతా... గేయం.. పి.వి.జి ... 9
7. పుస్తకప్రపంచం.. స్కెచ్... ఇందిర ... 11, 12, 13
8. బొర్నలు చూపి ఇచ్చేస్తా... గేయం... శ్రీరుద్ర ... 11
9. 20 Questions of the month ... KVR ... 13
10. ఉత్తర అమెరికాలో తెలుగు సంస్కృతి ... రవీంద్రనాథ్ ... 15,16,17,18
11. సంస్కారములు.. వ్యాసం.. కూనపులి వెంకటబలపతి శర్మ ... 19
12. పరిధులు, ప్రతిబంధకాలు.. గేయం... పి.వి.జి ... 20
13. రాజ్యలక్ష్మి award ... 20
14. ఉత్తరాలు ... 20
15. FROM THE PRESIDENT ... 21
16. ప్రవాసార్థులు.. కథ.. పిప్పళ్ళ సూర్యప్రకాశరావు ... 22,23, 25
17. పోయిటుకుర్ర.. పాటకుర్ర.. గేయం.. ఆరుద్ర ... 22,23
18. అమెరికాలో మన నవ్వులు, జోకులు.. మాచికొండ బలపతి ... 23
19. కంసుడి సమ్మె.. సీ యస్సే వసురశ్రీ ... 25, 26, 27
20. తెలుసు రుబాయీలు... తిరుమల శ్రీనివాసాచార్య ... 26
21. నూతన సంవత్సరానికి స్వాగతం.. సిరిప్రదప ... 27
22. ఎన్నికలు.. గేయం.. పిప్పళ్ళ సూర్యప్రకాశరావు ... 27
23. MATRIMONIALS ... 28
24. శిశిర సంక్రాంతి.. గేయం.. ఎస్.టి.పి. రామానుజాచార్యులు ... 29
25. సుచరిత.. కథ.. కొవకండి లక్ష్మీనరసింహరావు ... 31,32,33,34,35
26. మన జీవన విధానం - ఆవశ్యకం.. ఈశ్వర వేణుగోపాల్ ... 32
27. రెండు కలయికలు.. గేయం.. మాచికొండ బలపతి ... 33
28. ఏటికి నీళ్ళు వదిలాయి. కథ... పాలకర్తి ... 34,36
29. ANSWERS TO 20 QUESTIONS & QUESTION THE MONTH.. 37.



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==============================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**************************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

## సంపాదన

జనం!

సినిమా హాలు ముందు రద్దీగా జనం.

వాళ్ళందరిలో కొత్తగా రిలీజయిన ఆ సినిమాను చూసేయాలన్న తాపత్రయం.

అందుకే... టిక్కెట్ల కోసం కుమ్ముకుంటున్నారు- గుద్దుకుంటున్నారు.

ఓ బిచ్చగాడు చాలాసేపటి నుంచి ధర్మం చేయండి బాబూ అంటూ గొంతెత్తి అర్థిస్తున్నా... ఒక కన్ను కూడా అతనిపై పడకపోయేసరికి ఆ బిచ్చగాడిలో నిరాశ.

టిక్కెట్స్ అయిపోవడంతో బుకింగ్ క్లోజ్ చేసేసారు. చాలా మందికి దొరకనే లేదు టికెట్స్. ఈసారి అయినా తనని పట్టించుకుంటారేమోననే ఆశతో మళ్ళీ గొంతెత్తి అర్థించడం మొదలుపెట్టాడు బిచ్చగాడు.

అతని గోడు పట్టించుకోకుండా ఎవరికి వారే బ్లాక్ టిక్కెట్స్ కోసం దిక్కులు చూస్తున్నారు.

ఒక టిక్కెట్ కోసం ఎంత ఖరీదైనా పెడుతున్నారు కానీ, ఆ బిచ్చగాడి చేతిలో ఐదు పైసలు కూడా విదల్చలేకపోతున్నారు.

అక్కడ- గంటపై నుంచీ అరుస్తున్నా... ఐదు పైసలు కూడా సంపాదించలేని బిచ్చగాడు- పది నిమిషాల్లో విపరీతంగా డబ్బు సంపాదించిన బ్లాక్ టిక్కెట్స్ అమ్మే వాళ్ళని చూసి...'తెలివంటే వీళ్ళదే' అని మెచ్చుకోలుగా చూశాడు.

బిచ్చగాడు అడుక్కుంటూనే వున్నాడు. సందులు గొందులు తిరిగి కాళ్ళు అరిగిపోయేలా తిరుగుతూనే వున్నాడు. గొంతెత్తి అరుస్తూనే వున్నాడు.

అడుక్కోగా వచ్చిన దాంట్లో పొదుపుగా ఖర్చు చేసి కొంత డబ్బును మిగల్చగలిగాడు ఎలాగో.

బిచ్చగాడి కళ్ళల్లో ఆశ. తన బ్రతుకు బాగు పడుతుందనే ఆత్మ విశ్వాసం

రేపు విడుదలయ్యే సినిమా కోసం రెండు టిక్కెట్లు కొన్నాడు.

మర్నాటి నుంచి అడుక్కోడం మానేసి బ్లాక్ టిక్కెట్స్ అమ్మే మార్కెట్‌లోకి కలిసిపోయాడు బిచ్చగాడు!

— ఏడిద ప్రసన్నలక్ష్మి

## ముగ్గురు నాయకులు

ప్రవేశిక: ఆంగ్లేయుల హృదయతంత్రి యగు చర్చిల్ మహామంత్రి
అమెరికనుల మానవీయ అధ్యక్షుడు రూజు వెల్టు
రష్యా గణతంత్ర మహారథి స్టాలిన్ మహాశయుడు
ముప్వురు నాయకు లొకచో ముచ్చటాడుకొనే వేళ

చర్చిల్ : కలగంటిని కలగంటిని కలలో దేవుని గంటిని
చెంతకు దిగి వచ్చెను భగవంతుడు నా ప్రార్థన విని
ఐరోపా కంతటికీ రారాజును కావాలని
నే కోరిన వరమిచ్చెను లోకేశుడు నను మెచ్చెను.

రూజ్వెల్ట్: నేను కూడా చోద్యముగా నిన్న రాత్రి కలగంటిని
కలలోపల భగవంతుడు పలికిన వాక్యము వింటిని
సకల విశ్వమునకు నీవె చక్రవర్తి వౌతావని
వరమిచ్చెను నాకు గూడ పరమాత్ముడు కరుణతోడ

స్టాలిన్ : రాత్రి నాకు కూడ చాల చిత్రమైన కల వచ్చెను
కలలో ఇద్దరు భక్తులు సలిపిన ప్రార్థన వచ్చెను
ఇరువురు భక్తులకు కూడ ఇచ్చితి వరములను నేను
ఎవరికేమి ఇచ్చానో వివరంగా చెప్పలేను

భరతవాక్యం: మొదటి పెద్దలిద్దరొకరి మొగ మొక్కరు చూచుకొనిరి
మూడవ నాయకుని మీసములో చిరునవ్వుల సిరి

—డాక్టర్ కరుణశ్రీ


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

JEWELS INDIA INC.
at Sam & Raj
The Trendsetters in diamond & Gold jewelry

24 KT. Bangles
CHAINS & KARA BARS & COINS
22 KT. Jewelry
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
Jewels de paragon Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

37-08 74th Street, Jackson Heights, NY 11372




While You Are in India Visit:
JEWELS DE PARAGON
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


పాఠకులకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు

తె. క. స.





# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

**Seminars on Taxes, Insurance & Pension Topics**
**CALL FOR CONVENIENT LOCATIONS**

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# తెలుగు కళా సమితి

## తెలుగు సంస్కృతి కేంద్రం

సహకారంతో సమర్పించు

## సంగీత మూర్తి త్రయ దినోత్సవము

(సర్వశ్రీ త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్లను
సంస్మరిస్తూ

**శనివారం, ఫిబ్రవరి 23, 1991, 9:00 గంటలకు**
**రట్గర్స్ యూనివర్సిటీ ఫుడ్ సైన్సెస్ ఆడిటోరియంలో**

కార్యక్రమం:

| | | |
|---|---|---|
| 9:00 - 9:30 | వరకు | పూజ |
| 9.30 - 10:45 | వరకు | త్రిమూర్తి కీర్తనలు, పంచరత్నములు |
| 10.45 - 12.30 | వరకు | పిల్లల సంగీతం |
| 12.30 - 1.15 | వరకు | మధ్యాహ్న భోజనం. |
| 1.15 - 2.45 | వరకు | అతిథి కళాకారుల చే గాన కచ్చేరి (తర్వాత తెలుపబడును) |
| 2.45 - 4.30 | వరకు | పెద్దల సంగీతాలాపన |

రాగాలాపన లేకు 4 నిముషాల కీర్తనలను ఆలాపించుటకు ఫిబ్రవరి 15, 1991 లోపల ఈ ప్రక్కవారిని పిలవండి. త్రిమూర్తుల కృతులనే ఆలాపించాలి.

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
in cooperation with the
**TELUGU CULTURAL CENTER**
cordially invites you to celebrate
**SANGEETA MURTHY TRAYA DINOTSAVAM**
(in honor of Sarvasri Thyagaraja, Syama Sastri, Muthuswamy Dikshitar)
ON FEBRUARY 23, 1991 SATURDAY, AT 9.00 AM
Food Sciences Auditorium, Cook College
Rutgers University, New Brunswick, NJ

Program

| | | |
|---|---|---|
| 9.00 - 9.30 AM | - | Pooja |
| 9.30 - 10.45 AM | - | Group Singing of Kritis of Trinity |
| 10.45 - 12.30 PM | - | Music by Children |
| 12.30 - 1.15 PM | - | Lunch |
| 1.15 - 2.45 PM | - | Guest Artists (To be announced) |
| 2.45 - 4.30 PM | - | Music by Adults |

**For Participation please call till February 15, 1991. Only one Kriti (4 mts. only) of the Trinity should be presented without swaram or alaapana.**

For Info: Dr. Murty Bhavaraju (201) 334-4586, Mr. Rama K. Chalikonda (201) 937-6991, Ms. Shyamala Dasika (201) 247-4688, Mr. Sankara Rao Polepalli (201) 264-7422, Ms. Prabha Raghunath (201) 463-0876, Ms. Amba Rao (718) 463-5472, Ms. Srilata Rao (201) 755-7512.

**Directions to Food Sciences Auditorium:** 1. BQE 278 W. to 440 S. to 287 N. to 1 S.*, 2. NJTP to Exit 9 to 18 N. to 1 S.*, 3. GSP S. to Exit 130 to 1 S.*, 4. GSP N. to 287 N. to 1 S.*

***Rt. 1 South towards New Brunswick - After Route 18 and Sears turn right into College Farm Road. After about 3/4 mile find the Auditorium on the right.**
***Rt. 1 North - (after Route 130) College Farm Road Exit and after crossing Rt. 1 make a left on to College Farm Road - Find auditorium at about 3/4 mile.**

## TANA EXECUTIVE COMMITTEE, 1991-1993

**President:** Dr. Sathyanarayana Nallamothu, W.Bloomfield,MI
**Exec. Vice President:** Dr. Venkat Rao Yeleti, Columbus, OH
**Sec.:** Mr. Chandrasekhara Rao Tammareddy, Beaumont, TX
**Jt.Sec.:** Dr. Pakeera Reddy Parvatha, Durham, NC
**Treasurer:** Mr. Mallikarjuna Rao Chalasani, Houston, TX
**Regional Vice Presidents: 8**
**North:** Dr. Seetharamaiah Mannava, Cincinnati, OH
**North East:** Mr. Krishna M. Vempati, Jamaica, NY
**East:** Dr. J. S. Prasad, Washington, DC
**South East:** Ms. Sheela Lingam, La Grange, GA
**South West:** Mr. Surya Rao Thota, Houston, TX
**Mid West:** Dr. Narsingam Gatla, Springfield, IL
**West:** Mr. A. Balarami Reddy, Los Angeles, CA
**Mountain States:** Mr. Suvarna Dhananjaya Rao, Denver, CO

**5 elected trustees to Telugu Foundation**

1. Ms. Shyamala Naidu Kunamneni, Atlanta, GA
2. Mr. Madhusudana Rao Vadlamudi, Chicago, IL
3. Dr. Venkateswara Rao Veluri, Chicago, IL
4. Dr. U.S. Prasad, West Palm Beach, FL
5. Dr. Jaganmohan Rao Polavarapu, Toronto, Canada

NEWS:

## Rangapravesam of Subha Maruvada

TFAS congratulates our Youth Member Ms. Subha Maruvada (D/O of our life members Mr. Suryanarayana and Ms. Prabha Maruvada, West Lawn, PA) for her successful Rangapravesam on December 4, 1990 at Kasturi Srinivasan Hall in the Music Academy, Madras, sponsored by Kuchipudi Art Academy and Kalaranjani, Madras, in the presence of Dr. Vempati Chinna Sathyam, Mr. T.T. Vasu (President, Music Academy) and Dr. A.S. Raman (Former Editor of Illustrated Weekly of India). Ms. Subha also had her Bharatanatya Arangentram in 1983. She has learnt Bhartanatyam from Mrs. Esha Bhavanandan and from Padmabhushan Kamala Narayanan. She has learnt the Kuchipudi Dance under the guidance of Dr. Vempati Chinna Sathyam. In 1984 she has also performed at Felt Forum of Madison Garden on the occasion of the Vishwa Hindu Parishad Conference and has earned the title of "Bharata Nrutyamava Kaustubha." She has a BS in EE and at present studying for MS in EE. TFAS wishes her continued successes in her endeavors.

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*





## Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

A-8, Newport Center Mall
30, Mall Drive West
Jersey City, NJ 07310
(201) 626-6200

34-33, 75th Street,
Jackson Heights,
NY 113722
(718) 429-5230

We do repairs at nominal prices

Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

# రాజకీయ రవళి... కే. సరోజ.. TORONTO - CANADA.

మన వూళ్ళో తెలుగు అసోషియేషన్ లేకపోవడం ఏమాత్రం సమంజసంగా లేదండీ." కోక్ కొద్దిగా చప్పరిస్తూ అన్నాడు త్యాగి.

"నాకూ అలాగే అనిపిస్తుందండీ" వంతపాడాడు రామ్మూర్తి.

"మరేనండీ. తెలుగు సాంస్కృతిక సంఘము లేని ఊరు ఒక ఊరా అసలు! అటు న్యూయార్కు, న్యూజెర్సీల్లోనే గాక అమెరికాలోని ప్రతి చిన్న సిటీలోనూ, పట్నంలోనూ, తెలుగు సంఘాలు వెలిశాయి. కెనెడాలోనూ అంతేమరి. మనం యింత పెద్దపట్నంలో వుంటూ పరాన్నజీవుల్లా స్వేఛ్ఛా స్వాతంత్ర్యాలు లేకుండా ఆ మలయాళ్ళ సంఘ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడడం నాకు ఆవగింజలో ఆరోవంతుకూడా నచ్చలేదంటే నమ్మండి." చెప్పింది మిసెస్ శతావధాని.

"అవును సుమండీ... మనమందరం ప్రతి సంవత్సరం మెంబెర్షిప్ 'ఫీ' చేస్తూనే వున్నా... ఒక్క తెలుగు ఫంక్షన్ లేదు సరికదా! మంచి తెలుగు సినిమా కూడా వెయ్యడం లేదు. ఆ వనభోజనాలకు వెళ్తానేమో మలయాళ గంద్రగోళం. అయినా సరే అనుకుంటే నేమో మనలో వాళ్ళెవ్వరూ పలకరు. ఒకవేళ పొరపాటున మనం వెళ్ళి వాళ్ళప్రక్కన కూర్చున్నా... ముభావంగా వుంటారు. మరో మలయాళ్ళో రాగానే దీపావళి చిచ్చుబుడ్లల్లా అవుతారు. అదే కాంప్రమైజ్ అవుదామంటే.. ఎప్పుడూ కేరళ నుండి రచయితలూ, గాయకులూ, మద్రాసు నుండి నాట్య కళాకారులూ తప్ప మన ఆంధ్రదేశం నుండి ఒక్కనాడైనా, ఒక్క కళాకారుడైనా వచ్చిన పుణ్యాన పోయిందా! అసలు! ఎవరినైనా పిలిపించమంటే... "ఎందరికి ఫోన్లు చేయాలంటే మాటలా!" అంటూ తప్పించుకుంటారు. రోజూ గంటల తరబడి ఫోన్ల మీద కూర్చుండే వాళ్ళు కూడా ఇలా అంటూంటే నాకు అరికాలి మంట నెత్తికెక్కుతుంది" చెప్పింది భక్తవత్సల.

"అందుకే కదా మన తెలుగువాళ్ళను ముగ్గుర్ని వాళ్ళ కమిటీలో మన యొక్క ప్రతినిధులుగా నియమించాం" చెప్పాడు గురు. తిరిగి తనే మాట్లాడాడు. "మనవాళ్ళకు ఆవేశం పాలు అధికం. తెలుగువాళ్ళు యిద్దరుంటే మూడు పార్టీలు తయారవుతాయనే నానుడి కూడా వుంది. అదలా వుంచి... అమెరికాలోని తెలుగు సంఘాలవాళ్ళు పదవుల కోసం తన్నుకు ఛస్తూంటారు. ఆమధ్య ఒకళ్ళు కోర్టుకు కూడా వెళ్ళారు. ప్రస్తుతం యిక్కడ అసోషియేషనూ లేదు. రాజకీయాలూ లేవు. పోట్లాటలూ లేవు. ఎక్కువ తక్కువల భేదభావం అసలు లేదు. నేను గత పన్నెండేళ్ళుగా యిక్కడున్న వాణ్ణి. మీరు నిన్న మొన్న వచ్చిన వాళ్ళు. ఏదో అమెరికాలోని ఆ తెలుగు పత్రికలు, తెలుగు ఆర్టిస్టులు రావడం చూసి.. అవి చదివి... ఏదో వాళ్ళు యమ ఎంజాయ్ చేస్తున్నారనీ, మనమేదో అట్టడుగు వర్గంలో వున్నామనే అపోహ పడుతున్నారు. అవన్నీ మేడిపండు చందమని మీరు గ్రహించేరోజు వచ్చి తీరుతుంది." తనకు ఫ్యూచర్ బాగా తెలిసినట్లు చెప్పాడు.

"మీ మాట నిజమే. ఎటొచ్చీ సారస్వత సంఘమో, సాంస్కృతిక సంఘమో ప్రారంభిస్తే తప్ప మేము గ్రహించలేము గాబట్టి దానికి అంకురార్పణ చేయడం అవశ్యం." తన అభిప్రాయం సూటిగా చెప్పాడు కిరీటి.

"నేను మన గురులోనే ఏకీభవిస్తాను. మనవాళ్ళెలాగైనా పౌరుషం ఎక్కువ... కారాలు తినడం ఎక్కువైనందువల్లనేమో! పైగా అసూయ ఒకటి... వాళ్ళు ఏమీ చేయరు. చేసేవాణ్ణి చూసి ఎద్దేవా చేయడం. పుల్లవిరుపు మాటలూను. కాబట్టి గతంలో లాగే, వర్తమానంలో కానీ, భవిష్యత్తులో గానీ తెలుగు సంఘం పేరెత్తకపోవడం అందరికీ క్షేమదాయకం." సీరియస్‌గా చెప్పాడు శ్రీహరి.

"మీ అందరి మాటల్లోనూ నాకొక గొప్ప సందేశం లభించింది." సిగరెట్టు పీల్చి, ఒక్కక్షణమాగి, అందరి ముఖాలవంక ప్రశ్నార్థకంగా చూశాడు.

అక్కడవున్న వాళ్ళల్లో ఎక్కువమందికి డా॥ పతంజలి అంటే గౌరవం. అందువల్ల అతనేం చెప్పబోతున్నాడా? అని ఆతృతగా ఊపిరి బిగబట్టి కొద్దిగా సర్దుకుని కూర్చున్నారు.

"మన వాళ్ళకి స్వతంత్ర భావాలు విపరీతం. పరపాలనలో మగ్గిమగ్గి పోయిన మన వాళ్ళ రక్తం మనలో యింకా ప్రవహిస్తూనే వుంది. ముఖ్యంగా తెలుగువాళ్ళకు రోషం అధికం. పరాన్నభుక్కులుగా జీవించలేరు. ఎంత చిన్న విషయమైనా సరే, ఆ విషయాన్ని మీలో కొందరు సూటిగా చెప్పారు. ఇకపోతే మన గురు, శ్రీహరీ కూడా ఆ విషయాన్నే చెప్పారు. కానీ మరో రకంగా చెప్పారు. మన భాషా ప్రాశస్త్యాన్ని, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించక పోగా, తూలనాడడం శోచనీయం....."

"ఇలా మమ్మల్ని అవమానించడానికా ఈ పార్టీకి పిలిచావు మోహన్!" గురూ, శ్రీహరి యిద్దరూ హోస్ట్ మోహనరావు మీద పెద్దపులుల్లా లంఘించబోయారు. సామాన్య బలవంతుడూ, సాధు స్వభావి అయిన మోహన్ బిక్కమొహం వేశాడు.

"మీరిలా రండి" అంటూ మోహన్ భార్య శశికళ మోహన్ మొహాన్ని వెనక్కి నెట్టి తాను ముందుకు వచ్చి, "ఏమన్నారూ! మిమ్మల్ని అవమానించామా? ఏది అవమానించడమండీ! మిమ్మల్ని భోజనానికి పిలవడమా! చక్కో, చెడ్ ఆప్యాయంగా వంట చేసి, వడ్డించడమా! మన సంస్కృతీ, సాంప్రదాయం అని ప్రగల్భాలు పలికే మీకు తెలుగు సంఘం ప్రారంభించుదామని మిగతా వారందరూ చెబుతూవుంటే.. స్తబ్దుగా వుండడమా! సంస్థ వద్దని మీరిద్దరూ విచక్షణా జ్ఞానం కోల్పోయి నోరు పారేసుకుంటే మూగవాళ్ళల్లా వూరుకుండడమా! ఇందులో మీకు ఏది అవమానం!! ఇంటికి వచ్చిన అతిథులతో వాదించకూడదనే మా నియమం వల్ల అప్పటినుండి మేమిద్దరమూ నోరు మెదపలేదు. అవమానం జరిగింది మీకు కాదు. మిమ్మల్ని ఆహ్వానించిన మాకు. ఇంకా చెప్పాలంటే తెలుగు భాషామతల్లికి, సాహిత్య సరస్వతికి, శ్రీకృష్ణదేవరాయలుకి, తెనాలి రామకృష్ణకి, రంగాజమ్మకి.. ఇంకా మాట్లాడితే.. నన్నయ మొదలు శ్రీశ్రీ వరకూ అందర్నీ మీరు ఉమ్మడిగా అవమానించినట్లే. ఇంకా గట్టిగా అడిగారంటే.. మిమ్మల్ని మీరే అవమానించుకున్నట్లు. యావత్ తెలుగు జాతినీ, వారి యిండివిడ్యువాలిటీని దారుణంగా అవమానించినట్లు." ఊహించని ఈ పరిణామం గురు, శ్రీహరుల అహానికి దెబ్బతగిలి విలవిల్లాడిపోయారు. "కానివ్వండి... మీరు తెలుగు సమితి ఎలా ప్రారంభిస్తారో మేమూ చూస్తాం" అని మనస్సులో అనుకుని పైకి రాజకీయ చిరునవ్వొకటి పారేసి కూర్చున్నారు.

"మలయాళ సంఘములో చేరిన మన తెలుగు ప్రతినిధులు ఏమీ చేయడం లేదంటారూ?" సూదంటురాయిలా గుచ్చి చూస్తూ అడిగాడు గురు.

"ఏమీ చేయడం లేదని ఎవరన్నారూ? తెలుగు వాళ్ళకు కావలసిన విధంగా లేదంటున్నారు" చెప్పాడు మోహన్.

"అసలు తెలుగువాళ్ళెవళ్ళూ మలయాళంలో కలవటం నేనెక్కడా కనలేదూ - వినలేదూ. వాళ్ళకూ మనకూ భాషా-భావం, పండుగలూ కనీసం ఉగాది కూడా ఉమ్మడిగా లేదు" తాను కల్పించుకుంది మిసెస్ శతావధాని.

"చూడు గురూ. మనం ఎంతకాలంగానో యిక్కడుంటున్నవాళ్ళం. భవిష్యత్తులో భారతదేశంలో స్థిరపడే ఉద్దేశ్యం ఏకోశానా లేనివాళ్ళం. కాబట్టి నువ్వూ, శ్రీహరీ సహకరించి ఈ శుభకార్యానికి పూనుకుంటే అందరూ కలిసికట్టుగా వుందాం" చెప్పాడు పతంజలి.

గురు పిడికిళ్ళు బిగిసుకున్నాయి. "పతంజలీ! నీవెన్ని పరిజ్ఞానంలతో నాతో చదరంగమాడలేవు. పుస్తకాలలో చదరంగం ఆడే నువ్వు నన్ను ఓడించలేవు. అంతేకాదు. నా రాజనీతి చదరంగంలో నిన్నొక పావును ఉపయోగించినట్లు ఉపయోగించగలను కావాలంటే... ఏదో పాపం దలుస్తున్నాను." — ఈ మాటలేవీ పైకనలేదు గురు. పెదవులు విడివడకుండా ఒక చిరునవ్వు నవ్వేడు. శ్రీహరిం తక్కువ తినలేదు. సురుక అంటే తను ఛీ అంటాడు. "అసోషియేషన్ ప్రారంభించి మన పతంజలిగారిని ప్రెసిడెంటుగా నియమిస్తే బాగుంటుంది" చెప్పింది మోహన్ భార్య. ఎవరూ చూడకుండా ఆమెవైపు చురుక్కున చూశాడు గురు. "మీకేమిటో ఆయనంటే అంత యిది" అన్నాడు శ్రీహరి. "పతంజలి గార్ని గౌరవించని వారూ, ఆయన వ్యక్తిత్వాన్ని యిష్టపడని వారూ నాకెవ్వరూ యింతవరకూ తటస్థపడలేదు. ఏ ఒకళ్ళిద్దరో వున్నా అది కేవలం ఈర్ష్య, ఓర్వలేనితనం" చెప్పిందామె. మరొక పదినిమిషాలు గడిచాయి. రెండవసారి కాఫీలు సేవించి... యిళ్ళకు బయలుదేరారు వారంతా.

× × × × ×

"ఏమండీ తెలుగు సంఘం మీకిష్టమేనా?" అడిగింది భక్తవత్సల.
"నూటికి రెండువందల పాళ్ళు" అవతలనుంచి సమాధానం.
"హల్లో! తెలుగు సంఘం గురించి మీ ఉద్దేశ్యం?
"ఉండి తీరాలంటానండీ!"
'హాయ్! తెలుగు సంఘం కావాలంటారా?"
"కావాలి కానీ అండి పిల్లి మెడలో గంట కట్టేవాడెవడున్నట్లు ఎవరండీ ప్రారంభిస్తారు?" కొద్దిగా రీజనబుల్ థింకింగ్ మనిషిచ్చిన జవాబు.
"హల్లో! తెలుగువాళ్ళకి ప్రత్యేకంగా అసోషియేషన్ ఉండాలంటారా?"
"లేకపోతే.. ఎంతకాలమైనా మనకో గుర్తింపు లేకుండా, కేవలం అర్థంకాని ఆ భాషాసమితిలో సభ్యులుగా ఉండాల్సిందేగా!" విసిగిపోయిన ఓ మహిళ ఉవాచ. ఇలా కొందరి అభిప్రాయాలు సేకరించింది భక్తవత్సల.

గురుని పట్టుకుని వ్రేలాడుతున్న గురువిందగింజలు మాత్రం ససేమిరా అన్నారు. తమకు ఏ సంఘాలూ - సమాజాలు అవసరం లేదనీ, వాటివల్ల వచ్చే రాజకీయాలు తాము ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేమనీ చెప్పారు. కానీ, మోహన్ యింట్లో ఆరోజు సమావేశమై.. తెలుగు సాంస్కృతిక సంఘం ప్రత్యేకంగా తెలుగువారికే చెందివుండాలనీ అందుకు నడుము కట్టుకోవాలని నిర్ణయించిన వారందరూ కూడా పైలాగే కొందరికి ఫోన్లు చేసి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వీటన్నిటి వల్ల తేలిందేమంటే.. ఎవరూ ముందుకు వచ్చి అసోషియేషన్ ప్రారంభించరు. కానీ, ఎవరైనా మొదలుపెడితే తప్పక సహకరిస్తారు. అలా అయితే వాళ్ళకే సమస్యా ఉండదు. అందర్లో మంచిపేరూ వుంటుంది. అందరితోనూ మంచిగా ఉండాలి అందరిండ్లకూ భోజనాలకు వెళ్తుండాలి అంటే ఈదేశంలో యిలాంటివేమీ చేయకూడదు. అలా చేసినవాళ్ళకు కొంత కాలం గడిచేసరికి పలుకరించేవాళ్ళే కరువౌతారు. అందుకు కారణం గత యిన్ని సంవత్సరాలుగా తాము చేయనటువంటి సంఘసేవ, కళారాధనా, సాహిత్యసేవ మొదలైనవాటివల్ల వీరికి పేరుప్రఖ్యాతులు రావడం వారు సహించలేరు. అది వారికి వెన్నుపోటులా వుంటుంది. ఫలితంగా స్వార్థచింతన లేని వారిని దూషించడం, అపనిందలు వేయడం, వార్ని చూసి ముఖాలు మాడిపోయిన చపాతీల్లా పెట్టుకోవడం, దొంగల్లా తలలు వంచుకోవడం, లేకపోతే దొరల్లా నటించి పెదవులకు తేనె రాసుకోవడం చేస్తుంటారు. ఈదేశంలో అందరూ యిలాగే వుంటారని కాదు.. కానీ, హెచ్చు సంఖ్య అదే.

తన అభిప్రాయం నిక్కచ్చిగా చెప్పాడు కిరీటి.
"అయితే ఏం చేద్దామంటారు. వీళ్ళతో యిబ్బందేమోనని. ఈ గురూ శ్రీహరి.. వాళ్ళిద్దరూ కలిసి నామినేట్ చేసిన ఆ సత్రకాయలు ముగ్గురూ అల్లరి చెయ్యడానికి వెయ్యిమంది పెట్టు." చెప్పాడు త్యాగి.
"పోనీ క్రొత్తగా వచ్చి ఆ వీరభారతి చేత స్టార్ట్ చేయిస్తే ఎలా వుంటుంది?" అడిగాడు రామమూర్తి.
"ఏం లాభంలేదు. ఆమధ్య క్రొత్తగా వచ్చిన జయంతి తెలుగు క్లాసులు ప్రారంభించిందిగా! ఇప్పుడు చూడు, అకారణంగా అందరికే పగై పోయింది. అలాగే క్రొత్తగా వచ్చిన రామచంద్ర రావ్ తెలుగు పత్రిక ప్రారంభిస్తే.. అతన్ని ఆ పత్రిక ఆపేవరకూ రకరకాలుగా వేధించారు. ఈ గురు గాడు రామచంద్రరావ్ కు ఫోను చేసి నోటికొచ్చినట్లు తిట్టి పత్రిక మానెయ్యకపోతే అతన్ని మాయం చేస్తానని బెదిరించాడు ఆకాశరామన్న లాగా. ఈ తలకాయనెప్పి నాకెందుకంటూ అతను మానేశాడు. ఎవరం ఎంత చెప్పినా వినకుండా వర్క్ వీసామీద స్టేట్స్ కు వెళ్ళిపోయాడు. అతన్ని పాపం యింతా రకరకాలుగా బెదిరించారనుకో." తనకు తెలిసింది చెప్పాడు మోహన్.
"ఆడవాళ్ళు వద్దు. క్రొత్తవాళ్ళసలే వద్దు. వాళ్ళే సింహాలతో పోరాడలేరు. కనుక చాలా కాలంనుండి ఇక్కడుంటూ బాగా ఎస్టాబ్లిష్ అయిన వ్యక్తిని ముందుకు రమ్మనాలి. అప్పుడెవ్వరూ నోరెత్తరు." అన్నాడు రామమూర్తి.
"అటువంటప్పుడు మన పతంజలిగారే బెస్ట్ కాండిడేట్." చెప్పింది మిసెస్ శతావధాని. "నేనా..." సాలోచనగా చూశాడు పతంజలి.

× × × ×

రాత్రి పదిగంటల సమయం. పతంజలి మర్నాడు యూనివర్శిటీలో తాను టీచ్ చేయవలసిన టాపిక్ రెండోసారి చూసుకొంటున్నాడు. అతని భార్య పార్వతి కూతురు నిర్మల నిద్రపోయారు. ఫోన్ రింగైంది ట్రింగ్ మంటూ. మూడోసారి రింగయ్యాక రిసీవరందుకున్నాడు పతంజలి.
"హలో!" అవతలనుండి వీణానాదంలా వినబడింది.
"ఎవరబ్బా" అనుకుంటూనే "పారు నిద్రపోయిందండీ" అని చెప్పాడు.
"మీకోసమేనండీ, మీరేనా డాక్టర్ పతంజలి" అడిగిందామె.
"అవునమ్మా! మీరెవరు?"
"నాపేరు రవళి". "మా గురించి వినలేదే?"
"నేనిక్కడ గత యిరవై సంవత్సరాలుగా వుంటున్నాను. మిమ్మల్ని చాలాసార్లు ఫంక్షన్లో చూశాను నేను. ఇక్కడ దీపావళి, ఉగాది మొదలైన పండుగలు ఒక్కోసారి ఒక్కొక్కళ్ళు జరుపుతూ, అది కమ్యూనిటీకోసమని వేదిక నెక్కి ఉపన్యసిస్తూ... ఆవేదిక నెక్కే అవకాశాన్ని వారి హితులకు మాత్రమే యిస్తున్నారు. గత సంక్రాంతి జరిపిన శంకరం తనకు నచ్చినవారి ప్రోగ్రామ్స్ మాత్రం అరేంజ్ చేశాడు. ఆ తరువాత మిగిలినవారు జరిపిన వాటిల్లో కూడా వారి వారి యిష్టులకు మాత్రమే వేదిక యెక్కే యోగం. ఇంతకు మించిన రాజకీయం మరొకటుండదు. ఉండబోదు కూడానూ. పైగా తెలుగు సమితి పెడ్తే పాలిటిక్స్ వస్తాయి సుమీ అంటూ కబుర్లు. నన్నడిగితే తెలుగు సంఘం లేకపోవటం వల్లనే రాజకీయాలు చాలా అధికంగా వున్నాయి. ఒక తెలుగు అసోషియేషన్ అంటూ వుంటే సభ్యులైన వారందరూ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఇప్పటిలా డిస్క్రిమినేషను వుండదు."
"అయితే మీరేమంటారు?" అలర్టయ్యాడు పతంజలి.
"మీకు నేను చెప్పదల్చుకుందేమంటే... మనం తెలుగుసంఘం ప్రారంభిస్తే ఒక్క మలయాళీ వాడు కూడా అందులో చేరడని హామీ యిస్తాను. కాబట్టి వాళ్ళకు ఎంతటి భాషాభిమానముందో

మనవాళ్ళు గ్రహించేలా చేయాలి..." "ఏ విధంగా?"
"వెంటనే మనం తెలుగు సంఘం ప్రారంభించాలి. మీరంతా భయపడుతున్నట్లు నేను విన్నాను. నాకు వెనుకా–ముందూ ఎవరూ లేరు. వయస్సు నలభై అయిదు. ఎలాంటి భయమూ లేదు. ఎవరేమన్నా నాకేమీ అంటవు. కాబట్టి వచ్చే వారమే "తెలుగు రవళి" అనే పేరుతో తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం ప్రారంభించదల్చుకున్నాను. చెయ్యండి చూస్తాం అని బెదిరిస్తారే గానీ.. ఏదైనా చేశాక ఈ గురిగి సన్నాసులు నన్నేం చెయ్యలేరు."
రెండు నిముషాల పాటు విభ్రాంతిలో మునిగిపోయిన పతంజలి, "థాంక్యూ వెరీమచ్. గుడ్‌నైట్" అన్న రవళి పలుకులతో ఈ లోకంలోకి వచ్చి... "గుడ్‌నైట్" అంటూ ఫోను పెట్టేశాడు.

× × × ×

అది ఆదివారం. ఆడిటోరియం అంతా రంగురంగుల విద్యుద్దీపాలతోనూ, ఆకుపచ్చని ప్లాస్టిక్ మామిడాకులతోనూ అలంకరించబడింది. వేదికమీద "కలశ" పూజ జరిగింది. వినాయక ప్రార్థన, భరతనాట్యం కూడా అయింది. వీళ్ళు ఎలా జరుపుతారో చూద్దాం అని అసూయాగ్నితో మగ్గిపోతూ లోపలకడుగు పెట్టాడు గురు, భార్యతో కలిసి.
"తెలుగు రవళి".. అక్షరాలు అందంగా, పొందికగా, కెంపులా, పచ్చలా, నీలాలా, పుష్యరాగాలు పొదిగినట్లు దేదీప్యమానంగా వెలుగులు వెదజల్లుతున్నాయి.
వేదిక మీద ప్రముఖులు కొందరు ప్రసంగించారు. మరికొందరు కవితలు చదివారు. మరికొందరు "రవళి" నభినందించారు.
"తెలుగు రవళి అంటే ఏమిటి? తెలుగుదేశంలో దానికే ఇష్టులేరవ్వే నా?" శ్రీహరి మలయాళీ స్నేహితుడు ఎగతాళిగా వచ్చీరాని తెలుగులో అడిగాడు. శ్రీహరి తాను రాకుండా విషయ సేకరణకు యితగాణ్ణి పంపించేడు.
"తెలుగుదేశంలో దానికే యిష్టులేరవ్వగాదు. కేరళలో దానికే ఉన్నారవ్వా కాదు. "రవళి" అనగా ధ్వని, శబ్దం. ఇంతకాలం రాజకీయ రవళి మనకూ మన సంస్కృతికీ మధ్య అడ్డుగోడగా నిలిచింది. ఈరోజు తెలుగు రవళి ఆ అడ్డును మృదు మధుర నాదంతో ఛేదించింది."
ఆ గొంతువిని తలెత్తి చూసిన గురు మ్రాన్పడిపోయాడు. ఆమె.. ఆమె.. తాను వంచించిన రాగిణి. తాను పెళ్ళి చేసుకుంటానని చెప్పి, నమ్మించి, గర్భవతి కాగానే పలాయన మంత్రం పఠించాడు. అందుకే అయుంటుంది. తనకు యాభైయేళ్ళైనా సంతానం కలగలేదు. బహుశా ఆమె శపించియుంటుంది. "రవళి"గా పేరు మార్చుకుని యిక్కడుందన్నమాట. అతనికి ఆ దీపాలు తన పాపాల చితిలా కనిపించాయి. ఆ తోరణాలు తనను కాటేయడానికి వచ్చిన కట్లపాముల్లా అనిపించాయి. పతంజలిని తాను తిట్టిన తిట్లన్నీ తన శరీరం మీద వాతల్లా అనిపిస్తున్నాయి. అక్కడ అందరూ త్రాగుతున్న కోక్ తనకు గరళంలా కనిపిస్తోంది. కళ్ళు తిరుగుతున్నాయి. పశ్చాత్తాపం తనను నిలువునా కూల్చేస్తోంది.
"లక్ష్మీ. యింటికి వెళ్దాం పద." భార్య భుజం మీద మెల్లిగా తట్టి చెప్పాడు. "ఎందుకూ?" "ఒంట్లో బాగా లేదు. కడుపులో వికారం పెడుతోంది." అబద్ధం ఆడటం బాగా అలవాటయినా ఈసారి కొద్దిగా బాధపడ్డాడు.
ఇద్దరూ లేచి బయల్దేరారు. రవళి వేదిక మీదే వుంది. వెనక్కి తిరిగి ఆమెను చూశాడు గురు. ఆమె ముఖంలో ఎక్కడా గతానికి సంబంధించిన విషాదచ్ఛాయలు లేకపోగా పవిత్రంగా అపూర్వ తేజస్సుతో వెలిగిపోతోంది.
"రవళి!" "రవళి!" ఎవరినోట విన్నా అదేమాట. ఈసారి గురు మనస్సు ద్వేషంతో భగ్గుమనలేదు. పశ్చాత్తాపమనే పొర అడ్డుపడింది.
(ఈ కథ కేవలం కల్పితం... సరోజ)

## నాతం దానతా నాతా

పి.వి.జి

తాజెడ్డ మర్కటములు కొన్ని
నా తోటమొక్కల మధ్య
తంబుర తీగల మీటుచు
దా దా అని పలవరించుచు
నవరసములనాలకబోయుచు
తాకిటతక ధీం ధిణ్ణా
నాట్యమాడె నలువిధముల.

మూలపడిన గులకరాళ్ళు మోడువారిన పాతచెట్లు
మాటలెరుగని కట్టెపుల్లలు మొనలుతేరి మోములెత్తి
మకారమునకు గుణకారములై
మృదంగములు మోగెతోట.

నిద్రపోయి గుర్రుపెట్టి భద్రముగనున్న సంఘానికి
క్షుద్రజాతి తనకుక్షిని ఉద్రుతముగఉప్పెనలుతెచ్చె
నిద్రాణమయిన సంస్కృతి
చాంద్రాయణ వ్రతముపట్టె.

నానోటి మాటలన్నీ
తారాజువ్వలై వెలిగెను
నన్నెదిరించిన కోతులన్నీ
దారుణబాధల నలిగెను
తండ్రి తల్లి పిల్ల జల్ల
నా కులమతజాతి వివరములు
తారాపథమున చేరెను

ఓంకార ప్రణవనాదం గాయత్రి జపమంత్రం
మంత్రపుష్ప గీతోక్తి ఋగ్వేద ప్రసూక్తి
నాతం దానతా నాతా ఓం
భర్గో దేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్
నాతోట ప్రతిధ్వనించె

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.)**
**Morristown**

## 539-7433

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
**Featuring Seafood • Vegetarian • Meat Dishes**
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
•••••
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
•••••
We Arrange For Private Parties, Birthdays, Weddings
•••••
Full-Service On & Off-Premise Catering
•••••
Parties & Corporate Functions - All Occasions
•••••
Complete Take-Out Service




## 50% OFF

**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Take-Out Order of $10 or More**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

# పుస్తకప్రపంచం - ఇందిర, SUFFERN, NY




ఎరువిచ్చిన పుస్తకాలు

ఎప్పుడూ తిరిగే త్రిపాది నక్షత్రాలు

ఆనందమూర్తి దగ్గర్నుంచి రాంబాబు పట్టుకెళితే

ఆయన దగ్గర్నుంచి రంగయ్య తీసుకొన్నది

అక్షరాలా ఆదిలో నువ్వు కొన్నది

ఆ బుక్కు వాళ్ళింట్లో చూసినప్పుడు

నువ్వేం బాధపడకు

అయిదు నిముషాలసేపైనా కళ్లారా

చూడగలిగావు కదకు

ఎరువిచ్చిన బుక్కు

మళ్ళీ చూడ్డం కూడా గొప్ప లక్కు. — ఆరుద్ర

(ఆరుద్ర ఇంటింటి పజ్యాలు నుండి).

## ముందు కథ:

చాలా నెలల క్రితం కిడాంబి రఘునాథ్ గారు "ఏమిటండీ ఈ మధ్య "తెలుగు జ్యోతి"కి ఏమీ వ్రాయటం లేదు?" అని అడిగినప్పుడల్లా ఏదో కారణం చెబుతూ వచ్చాను. ఒకసారి మూడ్ రావడం లేదండీ అని, ఇంకోసారి మా ప్రాజెక్టుల డెడ్‌లైన్ దగ్గర పడుతోందండీ అని, ఆఫీసులో టైము చాలక ఇంటికి వర్కు తెచ్చుకుంటున్నాను అని, మరి కొన్ని సార్లు కొన్ని నెలలుగా బంధుమిత్రుల రాకపోకలతో మా ఇంటికీ - JFK కీ మధ్య షటిల్ సర్వీస్ తో యమ బిజీగా వుంటున్నామనీ . . . . . .

నా అదృష్టమో, వాటి (ప్రాజెక్టుల) దురదృష్టమో మరిక డెడ్‌లైన్స్‌తో పని లేకుండా అయిపోయింది - నేను పని చేస్తున్న ప్రాజెక్టులు కాన్సెల్డ్ అన్నారు ఆఫీసు పెద్దలు.

ఇంతలో చుట్టాలొచ్చే సీజను (సమ్మర్) కూడా వెళ్ళిపోయింది. మళ్ళ వచ్చే ఏటి సమ్మర్ దాకా మా షటిల్ వాన్‌ని గారేజ్‌లో పెట్టవచ్చు.

ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే కొంచెం తీరిక దొరికింది వీకెండ్స్‌లో నని. ఏమిటి వ్రాస్తే బాగుంటుందీ అంటూ ఆలోచించడం మొదలు పెట్టాను. ఉగాది టైములో ననుకుంటా ఒక చిన్న సంఘటన గుర్తుకొచ్చింది. నేనే ఓసారి రఘునాథ్ గారితో నన్నాను "ఈ సారి మీ మీదే చిన్న కథ లాంటిదేదో వ్రాద్దామనుకుంటున్నానండీ" అని. ఆయన నవ్వేసి, "అలాగే తప్పకుండా వ్రాసి, త్వరగా పంపండి మరి" అన్నారు.

తెలుగు జ్యోతి నవంబరు 1990 సంచికలో రఘునాథ్ గారి నభినందిస్తూ ఆస్ట్రేలియా నుండీ, ఫ్రాన్సు నుండీ, టెక్సస్ నుండీ వచ్చిన ఉత్తరాలు చూసాక నాకనిపించింది - ఇక్కడ వున్న తెలుగువారిలో చాలామంది నిజంగా "తెలుగు జ్యోతి"ని ఎప్రీషియేట్ చేసినా తెలుగుజ్యోతికి చేస్తున్న కృషి గురించి రఘునాథ్ గారిని బాహాటంగా అభినందించడం నేనింతవరకూ చూడలేదు. ఇందులో కూడా మన ఆంధ్రులు వారి నిజలక్షణాన్ని నిరూపించుకోవాలి కదా! అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చాక "ఔను సుమా" మనవాడే అంటూ మనం మేల్కొంటాం.

ఈ పాటికి పాఠకులు అసలు కథకు రాకుండా ముందు కథనే ఇంత పొడిగిస్తోందంటూ విసుక్కునే ప్రమాదం వుంది. అసలు కథకు వద్దాం మరి . . . . .

## అసలు కథ

అసలు కథ నేను రఘునాథ్ గారికి చేసిన వాగ్దానం ప్రకారం కథ లాంటి కథ కూడా కాని "కల్పిత కథ" లను ముచ్చటగా మూడింటిని యీ క్రింద వ్రాశాను. నిజం చెప్పాలంటే కథలు అనే కంటే సినేరియోలు అనడం సబబని నా అభిప్రాయం . . . . . . ఇక . . .

**నాలో నేను:** అప్పుడప్పుడనుకుంటాను కిర గారు ఒట్టి పూర్వకాలం మనిషని, ఆయనకు అతి చాదస్తం కూడా వుందని. నేను రాసిందంతా పూర్తిగా చదివాక పాఠకులందరూ కూడా ఏకగ్రీవంగా నాతో ఏకీభవిస్తారని నేను నిశ్చింతగా చెప్పగలను.

ఈ ఏడు అమెరికాలో కూడా ఎకానమీ అసలు బాగా లేదు కదా. ఇటువంటి గడ్డు రోజుల్లో కూడా అస్తమానూ కొత్త మెంబర్లు అంటే ఎక్కడి నుండి వస్తారు? చెప్పండి మరి . . . .

ప్రతి గృహస్థులి ఒక్కలాగే వుంటుంది కదా! ఈ రోజుల్లో నాలుగు రెక్కలాడితేనే గాని, మార్ట్‌గేజ్ పేమెంట్లు, రెండు/మూడు కార్ల మెయింటెనెన్స్ కాస్టులూ (గల్ఫ్ క్రైసిస్ ధర్మమా అని), కాలేజీ కుర్రకార్ల (ఆకాశాన్నంటే) ఇన్సూరెన్స్ ప్రీమియంలు, ప్రతి యేడూ రివాజుగా వెళ్ళే రిక్రియేషన్ వెకేషన్ల మధ్యలో టైముంటే (ఇంకా వెకేషనేమైనా మిగిలుంటేనూ, వీసా కార్డ్ లిమిట్ దాటకుంటేనూ) చేయాల్సిన బరువు బాధ్యతలతో నిండిన భారతదేశ ప్రయాణాలు (బరువులు - JFK కి వెళ్ళేదాకా తెలియనివి, బాధ్యతలు - భారతదేశపు గడ్డ మీద కాలుపెట్టేదాకా గుర్తుకు రానివి) ఇలాంటివే ఇంకా ఎన్నో ఎన్నో సాధ్యాసాధ్యాలు కదా! ఇవిగాక . . . ఇంకా ఇంకా . . . సోమవారం నాడు పిల్లల స్కూల్లో PTA మీటింగు, మంగళవారం నాడు మాండొలిన్ క్లాసు కాన్సర్టూ, బుధవారం నాడు బాలాంబ గారింట్లో బాబా భజన, లక్ష్మివారం నాడు లక్ష్మీప్యాలెస్‌లో కూతురి కూచిపూడి డాన్సు క్లాసు, శుక్రవారం నాడు సుభద్ర గారి తోటికోడలి ఆడబడుచుకి బ్రైడల్ షవర్ - వారాంతదినాలు శని, ఆదివారాలు పెద్దబ్బాయి సాకర్ గేములూ, ఎస్ ఏ టి ప్రిపరేషన్లు, చిట్టిబాబు లిటిల్ లీగ్ ప్రాక్టీసులు, కబ్ స్కౌట్ మీటింగులు, బుజ్జితల్లి బాలే క్లాసు రిసైటల్సు, బ్రౌనీ మీటింగులూ అంటూ ఎవరి బిజీగా వుంటూ . . . . .

అచ్చ తెలుగు కల్చరల్ ఫంక్షన్ (శ్రీ భోజనం అని పేపర్లో వేసినా) లకు కూడా అటెండవడానికి తీరిక దొరకని ప్రవాసాంధ్ర దంపతులను పట్టుకుని తెలుగుజ్యోతి, TFAS మెంబర్‌షిప్ అంటూ అడగడం భావ్యమా చెప్పండి! ఏదో మొహమాటపడి మెంబర్‌షిప్ తీసుకున్నా, చదవడానికి మాకు తీరికే లేదంటారు కొందరు.

**పుస్తకాలు** - ఏ మంచి పుస్తకాన్ని చూసినా నాకైతే ప్రాణం లేచి వస్తుంది. పుస్తక ప్రపంచంలో మొదట పేపరు తయారు చేసినవాళ్ళు చైనావాళ్ళు అని మొదలుపెట్టి పుస్తకాల గురించి పెద్ద గ్రంథం వ్రాయొచ్చు. స్థలాభావం వలన

ఆ ప్రయత్నాన్ని ప్రస్తుతం విరమించుకొంటున్నాను. అయితే ఇక్కడి అవసరమైనంత వరకూ పుస్తకాల గురించి కొంచెం చెప్పడం తప్పదు మరి. ——— ప్రపంచంలో పుస్తకాలెన్ని రకాలో చదువరులు కూడా అన్నిరకాలే వుంటారని నా అభిప్రాయం.

పుస్తకాలు కొని చదివేవారు, కొనకుండా కొట్లోనే నుంచుని చదివేవారు, అద్దెకు తెచ్చి చదివేవారు, అరువు తెచ్చి చదివేవారు కొందరైతే, అరువు తెచ్చిన వాళ్ళ దగ్గర అరువివ్వకుండా తెచ్చి చదివేవారు మరికొందరు. (ఇంతవరకూ ఇది చదివేసి ఇంకా మిగిలింది చదవడానికి ఉత్సాహభరితులైన చదువరులు పై ఆరుద్ర కవితను చదివినవారని పందెం.. )

మిస్టరీ నవలైనా సరే వెనక నుండి మాత్రం చదివేవారు. (ఆఖరు పేజీ ముందుగా చదువుతారని అర్థం). బస్టాండ్లలోనూ, రైల్వే ప్లాట్ ఫారం మీదా భుజాల మీద నుండి తొంగి చూస్తూ చదివేవారు. శీర్షికలు మాత్రమే చదువుతారు. పీఠికలు, ముందుమాటలు, యోగ్యతాపత్రాలూ లాంటివి చదివేసి పుస్తకమంతా పూర్తిగా చదివేసినట్టు పోజులుకొట్టేవారు. అసలే చదవకుండా నవలని మాత్రం నిజంగా ఏ క్లాసు పరీక్షకూ చదువనంత దీక్షగా చదివేసేవారు.... ఇలా మనకు తెలిసిన ఇన్ని రకాలవారే గాక, తెలియని ఇంకా ఎన్నో రకాలవారున్నారు ఈ విశాల పుస్తక ప్రపంచం నిండా. మన ఆంధ్ర పుస్తకలోకంలో మాత్రం నాకు ముఖ్యంగా మూడు రకాల వారు పేర్కొనదగిన వారుగా కనిపిస్తున్నారు.

**పుస్తకాలు కొనువారు** ఈ మొదటి రకం వారు ఎన్ సైక్లోపీడియాలు, షేక్స్పియర్ లాంటి పుస్తకాలను మాత్రమే కొంటారు. ఫ్యామిలీ రూముల్లోనూ, గెస్టు రూముల్లోనూ ఖరీదైన బుక్ షెల్ఫుల్లో అందంగా అరేంజ్ చేసి వుంచుతారీ బౌండు బుక్కులను. వీరికి చాలా సంఘాల్లో సభ్యత్వం కూడా వుంటుంది. తద్వారా వచ్చే మ్యాగజైన్ల, బ్రోషూర్ల (సం) గతి???

**సినేరియో - 1** పద్మిని గారింట్లో ఫామిలీ రూములో ఒక ప్రక్క కృష్ణకుమారి గారి ఆధ్వర్యంలో బాలబాలికల బృందనృత్యం ప్రాక్టీసు జరుగుతూంటుంది రాబోయే ఉగాది ఫంక్షన్ కొరకై. ఇంకో ప్రక్క చేరిన పాపర్ల బృందం ఆ గ్రూప్ డాన్స్ ప్రాక్టీస్ కి భంగం కలుగకుండా గొంతుతగ్గించి.....

సరోజ: సుందరిగారూ! క్రితం నెల తెలుగుజ్యోతి చూశారా? అమెరికా కార్టూన్లని క్రొత్త శీర్షిక మొదలుపెట్టారు. అందులో సురేంద్రగారి కార్టూను చూసి నవ్వలేక...నాకు పొట్ట చెక్కలయిందనుకోండి. (ఈవిడ చేత్తో పొట్టపట్టుకుని కొంచెం యాక్షన్ చేస్తూ మాట్లాడినట్లుగా పాఠకులు ఊహించుకోవాలి.)

సుందరి: (కొంచెం గట్టిగా) అంత తీరికెక్కడుంటుందండీ నాకు. మావారు ఏదో మొహమాటానికిపోయి ఆ నూటపాతిక డాలర్లు కట్టారుగానీ, మాయిద్దరికీ అసలు టైమే వుండదు తెలుగుజ్యోతి ఓపెన్ చేయడానికి కూడా. మావారు తెప్పించే మ్యాగజైన్లన్నింటితో మా బేస్ మెంట్ లోకి అడుగుపెట్టే జాగా కూడా లేదంటే నమ్మండి. మా టౌన్ షిప్ వాళ్ళు రీసైక్లింగ్ అంటూ ఈమధ్య చంపుతున్నారు గానీ, ఆ కట్టలన్నీ విడివిడిగా కట్టడమూ అవే మా క్లీనింగ్ లేడీ చేస్తుంది. లేకపోతే మాకు అంత తీరికెక్కడిది. ఈ రీసైక్లింగ్ గోల లేకముందు అన్ని మ్యాగజైన్లు వచ్చినవి వచ్చినట్లే గార్బేజిలో పారేసేవాళ్ళం తెలుసా!

**డైరెక్షన్ల కోసమనేవారు**: ఈ రెండో రకం వారు నిజంగా భోజనప్రియులు. అంతేకాదులెండి, వీరి కుటుంబసభ్యుల్లో ఎవరికో ఒకరికి కాస్త తెలుగు అన్నా, తెలుగు కార్యక్రమాలన్నా కొద్దో గొప్పో అభిమానం వుంటుంది. వారు అప్పుడప్పుడు కొన్ని పుస్తకాలను తిరగెయ్యడం లాంటి పనులు చేస్తుంటారు. మీకు అవసరం అయినప్పుడు కొంచెం మొహమాటపెడితే ఆ అభిమాని గారు ఇంటర్మిషన్లో కొద్దిగా సహాయం కూడా చేస్తారు.

**సినేరియో - 2** కాంతామణిగారి హౌస్ వార్మింగ్ పార్టీ, ఫ్యామిలీ రూములో..

సరోజ: సుందరిగారూ! ఈనెల తెలుగుజ్యోతి చదివారా? చాలావరకు మన మెంబర్లే వ్రాసిన కథలూ, కవితలూ, వ్యాసాలూ ప్రచురించారు. అసలింతమంది టాలెంటెడ్ పీపుల్ మన మెంబర్సులో వున్నారంటే మన TFAS గర్వించదగ్గదే సుమండీ!

సుందరి: మీలా మా వర్కింగ్ లేడీస్ కి కుదరదు లెండి! అవన్నీ చదువుతూ కూర్చోడానికి. మా వారికే ఆ ఇంటరెస్టులన్నీ. ఆ ఫంక్షన్లకు వెళ్ళేదే ఏడాదికి రెండుసార్లు. నాకైతే ఒక్కోసారి వీకెండ్స్ లో కాల్స్ కూడా వుంటాయని ఒక హౌస్ కీపర్ని కూడా పెట్టుకున్నాము. ఆ గుజరాతీ ఆవిడ చేసే స్వీటెండ్ వంటకాలు తినలేక చస్తున్నాం అనుకోండి. TFAS వాళ్ళు ఉగాదికీ, దీపావళికీ పెట్టే అసలైన ఆంధ్రా భోజనం తినవచ్చునని వెళ్తుంటాను నేనైతే. మా వారు వాళ్ళ డ్రామాలు బాగుంటాయని ఆ డ్రామా పూర్తయ్యేవరకూ కదలరు. మా వారికి ఎంత చెప్పినా అర్థం కాదు లెండి. ఆ డైరెక్షన్లు ఎవరినడిగినా ఇస్తారంటే వినిపించుకోరు. నేనైతే ప్రతి యేడాది 20 డాలర్లు కట్టను. మెంబర్ల టిక్కెట్టుకి డాలరే తగ్గిస్తారు. మా యిద్దరికీ రెండు ఫంక్షన్లకి రెండేసి టిక్కెట్ ఖరీదు లెక్కేసుకున్నా ఆ మెంబర్షిప్పుకి కట్టే 20 డాలర్ల వల్ల వచ్చే లాభం కనబడడం లేదు నాకు.

**పుస్తకం ... PASS IT ON!** పుస్తకం... PASS IT ON అను కలియుగ ధర్మాన్ని మనోవాక్కాయకర్మలా ఆచరించువారు ఈ మూడో రకం వారు. వీరు "మహాప్రస్థానం" అను మహాకావ్యాన్ని చదివిన వారో కారో నిర్ణయించుట అంత సులభము కాదు. వీరు "మహాప్రస్థాన" కావ్యమును చలంగారు వ్రాసిన యోగ్యతాపత్రం మాత్రం పఠియించినవారలు: ఏలన, వీరు '....పుస్తకం.. చదవండి... పారెయ్యకండి. అంతకన్నా దాచుకోకండి.... మీ చేతిలో పుస్తకం, PASS IT ON'. అనే చలంగారి సలహాను (అన్ని అక్షరాల్లో కాకున్నా) కొంతవరకైనా పాటిస్తున్నట్టుల తోస్తున్నది. ఈ పాఠకజనులు "తెలుగుజ్యోతి"కి, జాతికి మేలునే కలుగజేయుచున్నారని నేను నమ్ముచుంటిని.

**సినేరియో - 3** కి.క. గారు బిజినెస్ పనిమీద "అలాస్కా" కొకసారి వెళ్ళారు. ఆ స్టేట్ లోనున్న "ఒకే ఒక్క" తెలుగు జ్యోతి (TFAS) లైఫ్ మెంబరు సుందరాన్న గారింట్లో ఆ రాత్రి ఆతిథ్యాన్ని స్వీకరించడానికి వెళ్ళారు. (నిజముగా అలాస్కాలో తెలుగు జ్యోతికి (TFAS) కు మెంబర్సెవరూ లేరింతవరకూ అని పాఠకులు గ్రహించెదరు గాక.)

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum every month, 20 interesting questions will be asked and and answers provided elsewhere in this issue. This time the format is changed and we would like to see how much you know about a place.

Q 1-20 : NEW YORK IS A CITY AND NEW YORK STATE ARE FIRSTS IN MANY THINGS
Name at least 20 such 'firsts' about New York City or/and State

Answer in page no. 37

---

(12 వ పేజీ తరువాయి)

రఘునాథ్ గారు సదరు గృహస్థు సుందర్రావు గారి లివింగ్ రూములో పదిమంది తెలుగు కుటుంబాలను చూడగానే ఆనందాశ్చర్యాంబుధిలో ఒక్కసారి మునిగి తేలారు. మనస్సులో "మరికొన్ని తెలుగు జ్యోతి కాపీలు తేకపోతినే" అనుకుంటూ తెచ్చిన నాలుగు కాపీలు టేబులు మీద పెట్టారు. ఇంకా ఆతిథి మర్యాదలు, లాంఛనప్రాయమైన పరిచయాలందరిలోనూ పూర్తికాకముందే, తెలుగుజ్యోతి కాపీ తిరగేస్తూ,

ఒకటో రావుగారు: కిడాంబి రఘునాథ్ అంటే తెలుగుజ్యోతి ఎడిటర్ మీరే కదూ! నేను తప్పకుండా మీ పత్రిక ప్రతినెలా మొదటి నుండి చివరిదాకా అలా చదువుతానండి. మీ ఓపికకం, మీ క్రియేటివిటీకి మిమ్మల్ని చాలా మెచ్చుకోవాలి. తెలుగుజ్యోతికి మిమ్మల్నభినందిస్తూ ఓ లేఖ రాద్దామనుకుంటున్నాను.

రెండో రావుగారు: మిమ్మల్ని కలుసుకోవడం చాలా సంతోషమండి. నేను మా ఆవిడకు కూడా చదివి వినిపిస్తుంటాను తెలుగుజ్యోతిని. ఆవిడ ఢిల్లీ పెరిగింది లెండి. తెలుగు సరిగ్గా చదవటం రాదు. ఉండండి మా ఆవిడను మీకు పరిచయం చేయాలి. (ఏమేవ్, ఇదిగో ఇలా చూడు" అంటూ ఆవిడను పిల్చుక రావడానికి ఫ్యామిలీ రూము వైపు వెళ్ళారాయన.

మూడో రావుగారు: (రఘునాథ్ గారి భుజం తట్టి) So you are the famous editor of తెలుగూ జ్యోతి. Keep up the good work man. (అనేసి ఇంకో చేతిలోని పైప్ కి సేవలు చేయడంలో మునిగి పోతారు మూడో ఆయన.

నాలుగో రావుగారు: అమెరికా కార్టూన్లు చాలా బాగుంటున్నాయి సార్. మరి కొంచెమే వేస్తున్నారేమిటి? కార్టూన్లు ఎక్కువ వేయండి.

ఐదో రావుగారు: బర్త్ కార్టూన్లేమిటండి. మన తెలుగువాళ్ళ జీవితాన్ని ప్రతిబింబించే కామిక్ స్ట్రిప్ ఒకటి మొదలుపెట్టాలండి. నాకు బొమ్మలు వేయడం రాదు, లేకపోతే నేనే వేసేవాడిని సుమండీ. మీకు తెలిసిన ఆర్టిస్టు ఎవరైనా వుంటే చూడండి! నాకు వచ్చే ఐడియాలతో ముళ్ళపూడి, బాపు, బుడుగును మించిన కామిక్ స్ట్రిప్ ను క్రియేట్ చేసి పంపిస్తాను మీ తెలుగుజ్యోతికి.

ఆరో రావుగారు: మా ఆవిడ ఈ మధ్యనే చిన్న కథొకటి వ్రాసిందండి. మీకు పంపమని చెబుతున్నాను. అసలు మా ఇల్లు ఇక్కడికో మైలు దూరమే లెండి. డిన్నర్ అవగానే కాస్సేపు మా ఇంటికి రండి. My wife will be so thrilled to show you her writings.

ఏడో రావుగారి భార్య: ఏమండీ! ఎవరైనా రాయొచ్చునా? లేక మెంబర్స్ వ్రాసినవే ప్రచురిస్తామనే పాలసీ ఏమయినా వుందా?

రఘునాథ్ గారు: అబ్బే అలాంటిదేమీ లేదండీ. ఎవరైనా పంపించవచ్చు (ఇంకా ఏదో అనబోతూండగా.....)

ఇంతలో బిలబిలమంటూ కొంతమంది లేడీస్ ఫ్యామిలీ రూములోనుండి, కిచెన్ లోనుండి లివింగ్ రూమ్ లోకి వస్తారు. రెండో రావుగారి భార్య, ఎనిమిదో రావుగారి అత్తగారు, తొమ్మిదో, పదో (ఈ పాటికి రావుల కౌంట్ కొంత లేకుండా పోయింది) రావుగారి చెల్లెలు, ఇంకా మరికొందరు ఆయనగారికి ఫార్మల్ గా నమస్కారాలు చెప్పి తెలుగుజ్యోతిలోని కథలను ఒకరు, కవితలను ఇంకొకరూ, మరికొందరు మరికొన్ని అంశాలను తమకు నచ్చిన వాటిని మెచ్చుకొని, ఉచిత సలహాలను జతచేసిన అభినందనలను అందజేశారు.

**ముగింపు**: ఈ కథను, సారీ సినేరియోను ఇక్కడితో ముగించడానికి నిర్ణయించుకున్నాను. అయితే ఆరో రావుగారి భార్య వ్రాసిన కథను ఏ సంచికలో ప్రచురించారు లాంటి ప్రశ్నలిక్కడ అప్రస్తుతం. అటువంటి ప్రశ్నలు కాదు కానీ, విక్రమార్కుడి మార్కు ప్రశ్నొకటి మనకు మనమే వేసుకుంటే వచ్చే సమాధానం....

పైన పేర్కొన్న మూడు రకాల పాఠకుల్లోనూ మూడో రకం వారు మేలైన వారని! ఎందుకనగా "పుస్తకం.. PASS IT ON" అనే కలియుగ ధర్మాచరణాపరులు గనుక. మొదటి రకం వారు "పఠించువారే పాఠకులు" అనే సూత్రాధారంగా డిస్క్వాలిఫైడ్ కేటగరీలోకి వస్తారు. ఇక రెండో రకం వారు బొత్తిగా మధ్యతరగతి పేరుల్లాంటివారు. వీరి మూలంగా "తెలుగుజ్యోతి" ఖండ ఖండాంతర దేశాల్లో వ్యాపించే అవకాశాలు చాలా తక్కువ.

**ఈ రచన ముఖ్యోద్దేశ్యం**: రఘునాథ్ గారూ "తెలుగుజ్యోతి (TFAS) మెంబర్స్ కానక్కర్లేదు మీరంతా అని అందరికీ ప్రబోధించే ఉద్దేశ్యం నాదెంతమాత్రం కాదు సుమండీ! ఇది మీరర్థం చేసుకుంటే అంతే చాలు లెండి! ఇందిర.

**చివరిమాట**: 1991 నూతన సంవత్సరాగమన ఆనందోత్సాహాల్లో మునిగి త్వరలోనే తేలి, మన నిత్య జీవిత చక్ర భ్రమణంలో పరిభ్రమించే ముందాక సారి ఇంగ్లీషు వారి పద్ధతిలో అందరికీ ఆచరణ సాధ్యమయ్యే న్యూఇయర్స్ రెజొల్యూషన్ ఒకటి మనం కూడా చేసుకుంటే బాగుంటుంది కదూ!

"పుస్తకాలు సొంతదార్లని అడిగో, అడగకుండానో అరువు తెచ్చినా, చదవడం పూర్తికాగానే సదరు సొంతదార్లకి వాపసు చేయండి. ఒకవేళ ఆ సొంతదార్లు అడ్రసివ్వకుండా ఎక్కడికో ట్రాన్స్ఫర్ చేయించుకుని వెళ్ళిపోయినట్లో, ఆ పుస్తకాల్ని పారేయకండి. దాచుకోకుండా ఏ ప్రక్క వాళ్ళకో Pass on చేయండి!" (కల్పితం)

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

## LAKSHMI PALACE

**********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

****************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
****************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901
(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816
(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

# ఉత్తర అమెరికాలో తెలుగు సంస్కృతి

గుత్తికొండ రవీంద్రనాథ్ EDISON, NJ

## సంస్కృతి యననేమి?

ఒక జాతి అభివృద్ధి మార్గమున నడచిన పద్ధతి సంస్కృతి. అభివృద్ధి ప్రయత్నము సంస్కారము. సంఘమునందలి దురాచారములను సవరించుటకో, నిర్మూలించుటకో కృషి చేయువారు సంఘ సంస్కారులు. జాతులు కాని, సంఘములు కాని మానసికముగను, భౌతికముగను ఉచ్ఛ దశ నొందుటకై చేయు నిరంతర యత్నమే సంస్కృతి. మానవులు ఎల్లప్పుడు ప్రకృతి, మానవ సంఘములతో పోరాడుట, సహకరించుట వలననే సంస్కృతి తీర్చి దిద్దబడినది. నిజమైన సంస్కృతి మానవాభ్యుదయమునకు, కళ్యాణమునకు దారితీయుచూ సంఘైక్యతకు తోడ్పడగలదు. 'సహనము సంస్కృతికి ప్రథమ చిహ్నము.'

సంస్కృతికి విభాగములు మూడు: 1. <u>శాశ్వత జీవితము</u>: (1) భాష; (2) మతము; (3) నీతి; (4) మానసిక వికాసము; (5) కళా జీవితము; 2. <u>సంఘ జీవితము</u>: (1) గ్రామ, దేశ నిర్మాణము, పరిపాలన; (2) స్థిర నివాసము, సంచారము; (3) దేశ సంపద; (4) వర్ణ విభజన; (5) ఆర్థిక వ్యవస్థ; (6) వ్యవసాయము, వాణిజ్యము, రవాణా, దేశ రక్షణ, కార్మిక వ్యవస్థ; (7) విద్యా విధానాలు; (8) ఆరోగ్యము; 3. <u>వ్యక్తిగత జీవితము</u>: (1) ఆహారము; (2) వేషము; (3) గృహ నిర్వహణ; (4) సమిష్టి కుటుంబము; (5) వివాహ సంప్రదాయము; (6) పండుగలు, పబ్బములు; (7) స్త్రీ, పురుష నిత్యకృత్యములలో వ్యత్యాసము; (8) గృహ పరిశ్రమలు; (9) ఆస్తి, పొదుపు, వారసత్వము; అంత్యక్రియలు.

## భారత దేశంలో తెలుగు సంస్కృతి చరిత్ర:

దాదాపు మూడువేల సంవత్సరముల క్రితము ఋగ్వేదమునకు సంబంధించిన ఐతరేయ బ్రాహ్మణములో ఆంధ్రులు పేర్కొనబడిరి. మొదట వీరు వింధ్య పర్వతములకు దక్షిణమున ఉండిరి. దాదాపు 2200 సంవత్సరముల క్రితము నుండి దాదాపు 450 సంవత్సరములు శాతవాహనులు పాలించిరి. అమరావతి కట్టడములిందుకు నిదర్శనలు. తరువాత, ఇక్ష్వాకులు, సాలంకాయనులు, విష్ణుకుండినులు కృష్ణ, గోదావరి నదుల మధ్య నాగార్జున లోయలలో విజయవాడ ముఖ్యపట్టణముగా పాలించిరి. తదుపరి, పల్లవ, చాళుక్య రాజుల అధీనములో ఆంధ్రుల ప్రత్యేకత, స్వాతంత్ర్యాభిమానము గొప్ప కళలకు దోహద మిచ్చినవి. అప్పుడు, ఓరంగల్ కాకతీయ రాజుల కాలంలో ఆంధ్రుల గొప్పదనము వాఙ్మయము, సంస్కృతి, కళలు, వాణిజ్య వ్యాపారములలో ప్రతిభవించెను. వరంగల్ దగ్గర రామప్ప దేవాలయము, వెయ్యి స్తంభాల గుడి ఆనాటి శిల్ప చాతుర్యము చాటించును. తర్వాత, మహమ్మదీయ రాజుల పాలనానంతరము, విజయ నగర రాజులు, ఉన్నత స్థితికి వచ్చుచున్న ఆంధ్ర వాఙ్మయము, కళలను 'దేశ భాషలందు తెలుగు లెస్స' యని ప్రశంసించి ఆదరించిరనుటకు హంపి క్షేత్రము నిదర్శనము. తదుపరి, మహమ్మదీయ, మొగల్, నైజాం, బ్రిటిష్ వారి పాలనానంతరము, 1953లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రము, 1956లో ఆంధ్ర ప్రదేశ్ స్థాపించబడినవి.

## ఉత్తర అమెరికాలో తెలుగు సంస్కృతి:

ఇట్టి దీర్ఘ చరిత్రగల తెలుగు సంస్కృతిని యిటీవల వలసవచ్చిన తెలుగు ప్రజానీకము ఉత్తర అమెరికాలో తరతరాలుగా అనుభవించాలన్న ఆకాంక్ష హర్షనీయమే. గత రెండు దశాబ్దములలోను, ఉత్తర అమెరికాలో మన తెలుగు సంస్కృతి అనేక పరిణామములకు దారితీయుట విదితమే. తద్వారా, మన నిత్య జీవితములో వచ్చిన, మరియు రాగల మార్పులను నిశితముగ పరికించినచో మన సమస్యా పరిష్కారము సులభమను భావనతో యీ వ్యాసమును కుపక్రమించుట జరిగినది.

<u>1. శైశవము</u>: ఎన్ని సనాతన ఆచార వ్యవహారములతో మన జీవితము పెనవేసుకున్నను, చూలాలు, బాలింత, పసికందు విషయములలో వైద్యశాస్త్రాభ్యున్నత పద్ధతులను మనవారిచట ఆచరించుచున్నారు. చాలమంది పిల్లలను పుట్టిన కొద్ది రోజులకే యింటి బయటకు తీసుకు వెళ్ళుట, రెండవ నెలలోనే అన్నప్రాశన చేయుట పిండి పాలతోనే పెంచుట, మాంసాహారాదులు పసికందులకు పెట్టుట, వైపరీత్యములే. మీగడ, వెన్నలు శరీరమునకు వ్రాయుట, నలుగు పెట్టుట, ఆముదము పోయుట, సాంబ్రాణి పొగ పట్టుట, దిష్టి బొట్టు పెట్టుట, దిష్టి తీయుట, లాలి పాటలు, జోల పాటలు పాడుట కానరావు. నాగరికత పెరుగుట, మూఢాచారములను భావన కారణములు.

<u>2. బిడ్డల పెంపకము</u>: విభిన్న సంస్కృతులలోని వ్యత్యాసముల ఘర్షణ వలన కలిగే మానసిక సంక్షోభము అనిర్వచనీయము. ఆధునిక నాగరికత ప్రభావము వలన విచక్షణా జ్ఞానము మార్పు నొందుట కారణముగా, యీ సంస్కృతుల ఘర్షణలో పెద్దల, పిన్నల ప్రవర్తనా వ్యత్యాసము యొక్క ప్రాముఖ్యతను పరస్పరము సంతృప్తికరముగా వెల్లడి చేసుకొనలేక పోవుట, 'ఎందుకు చెయ్యాలి?', 'ఎందుకు చెయ్యకూడదు?', 'ఇది నా యిష్టము' యిత్యాది పిల్లల ప్రశ్నలకు పరస్పరము అన్యోన్యతతో సమాధానము లివ్వలేక పోవుట వలన, పిల్లలలో విసుగు, అహోహో, నిర్లక్ష్యము, ఘర్షణ, మానసిక ఆందోళనలు కలుగుననుట నిస్సందేహము. త్వరితగతినే పయనించుచున్న యిచటి యాంత్రిక జీవిత సంస్కృతిలోని మంచి, చెడులను ఈర్ష్యాసూయా రహితముగ తర్కించి, వర్తమాన భవిష్యత్తులలో మన తెలుగు సంస్కృతికి అండదండగా నుండగల ఆచార శ్రేయాంశములను మన పిల్లలకు వారి స్థాయిలో విపులీకరించుట మన కర్తవ్యము. అట్లే, తల్లిదండ్రులు మన తెలుగు సంస్కృతి పేరిట ఆదేశించు కట్టుబాట్లను, ఆచార వ్యవహారములను కూడ మన పిల్లలకర్థమగునట్లు నిశితముగ పరస్పరము చర్చించుట, వీలైనన్ని స్వయముగా పాటించుట కూడ మన విధియే.

<u>3. వేషములు</u>: పరికిణీలు, రవికలు, చీరలు, పంచెలు, కండువాలు, జడలో పూలు, <u>కుంకుమ</u> బొట్టు, పారాణి, గలగలమనే గాజులు యిత్యాది అలంకరణలు అపుడపుడు శని, ఆదివారములలోను, తెలుగు సంఘ సమావేశములలోను, అతిథి మర్యాదల సందర్భముననను తప్ప ఎక్కువగా కన్పించుట లేదు. ముక్కుపుడకలు వడ్డాణాలు దాదాపు వాడుట లేదు. వివాహితలు నల్లపూసలు, మంగళ సూత్ర ధారణ, బొట్టు పెట్టుకొనుట, కొంత మంది మట్టెలు పెట్టుకొనుట విధిగా అనుసరించుచుంటిరి. మగవారిలో దాదాపు అందరూ ప్యాంట్, షర్ట్, సూటులు వాడుచున్నారు. బిగుతైన పాశ్చాత్య వస్త్రధారణ, అనేక రకములయిన వస్త్రములను ధరించుట కలదు. కురులు దువ్వి, పాపటతో అందముగ జడలల్లుట సహజమైనను, పాశ్చాత్య సరళిలో వెంట్రుకలను కత్తించుకొనుట, కొప్పులు పెట్టుకొనుట యెక్కువగా కానవచ్చును. ఉద్యోగరీత్యా సంక్రమించిన ఆచార వ్యవహారములు, వాతావరణపు మార్పులు, బిడియము, మోటు అను భావనలు కారణములు.

<u>4. భాష</u>: అకళంకమైన తెలుగు భాష యిచట యింకను గట్టి పునాదులు వేసుకొనవలసిన అవసరము కలదనియే చెప్పవచ్చును. విశ్వశ్రేయస్సు కావ్య లక్ష్యము. భయ సంకోచములను, బాహ్య ప్రమాణములను వీడి సత్యారాధన చేయుచూ, జీవి భవిష్యత్తును ఉత్తేజపరచుట సాహిత్యము ముఖ్యోద్దేశము. కుల తత్వాలు, సంఘర్షణ, అధికార దాహము, ధన వ్యామోహముల కల్మషమును గూర్చిన అవివేకమును పారద్రోలుటయే మానసిక వికాసముగల రచయిత విధి. ఉత్తర అమెరికాలో అనేక తెలుగు సంఘములు, వ్యక్తులు తెలుగు పత్రికలను ప్రచురించుట వలన, రచయితలకు, పఠితలకు, యిట్టి ఆశయ నెరవేరణ నిమిత్తమై సదవకాశములు సమకూరినవి. మన పిల్లలు చాలమంది తెలుగర్థమైనను తెలుగులో మాట్లాడలేక పోవుట శోచనీయము. తెలుగు భాష యందు, పెద్దల యెడ గౌరవ భావము తగ్గినది. కుటుంబ వ్యవస్థ, పిల్లలలో సహజోత్సాహము నందు ఉపేక్ష కారణములు. ఇందుమూలముగ, కొన్ని ప్రాంతములలో మాత్రమే తెలుగు పాఠశాలలు, గ్రంథాలయములు శ్రమకోర్చి నడుపగలుగుచున్నారు. తెలుగుతో ఇంగ్లీషు, హిందీ, ఉర్దూలను మిళితము చేసి మాటాడుట వలన ఉద్భవించుచున్న నూతన తెలుగు భాషను 'దేశ భాషలందు తెలుగు లెస్స', 'పంచదార కన్న, పనస తొనలకన్న, కమ్మని తేనె కన్న తెలుగు మిన్న' యని వర్ణించుట హాస్యాస్పదమే. ఇచటి గ్రాంథిక వ్యవహారిక భాషలో అనేక మార్పులు కన్పించును. తెలుగు భాషను, లిపి, వాఙ్మయములను, విజ్ఞానమును పెంపొందించుటకు కంప్యూటర్ల ద్వారా అనేక యత్నములను మన తెలుగు సాంకేతిక నిపుణులు చేయుచున్నారు.

5. ఆహారము: అరిశెలు లాంటి కఠిన తినుబండారములు చేయుట అరుదైనను, దాదాపు అన్ని తెలుగు ఆహార పదార్థములు చేసికొని తినుటకు వీలగుచున్నది. తాజాగా పదార్థములు చేసుకొనుట, సపోటాలు, మామిడి పండ్లు తినుట, నిమ్మ, మామిడి వగైరా పచ్చళ్ళు పట్టుట కలవు. కొన్ని గృహములలో అరటి, కరివేపాకు చెట్లను పెంచుట విశేషమే. ఇచట తెలుగు వారు యిళ్ళ వెనుక తోటలో బీర, సొర, కాకర, పొట్ల, వంగ, మిరప, బెండ, చిక్కుడు, దోస, రామ ములగ, గోంగూర తోటకూర, పొదిన, బచ్చలి, కొత్తిమీర, యిత్యాది కాయగూరలు వేసవి కాలములో పండించుట సహజముగ జరుగుచున్నది. కాలయాపన లేకుండ త్వరిత పద్ధతిన చేయు ఆహార పదార్థములకు (పిజ్జా, హామ్ బర్గర్ లాంటివి) మన వారు చాలమంది అలవాటు పడుచున్నారు. ఐనను, క్లిష్ట పరిస్థితిలో కూడ, కొద్ది మంది శాకాహారులు తమ ఆహార నియమములను నిస్సంకోచముగా పాటించుట హర్షనీయమే. ఆహారమును తినుముందు దైవ సమర్పణ నియమముగా చేయుట దాదాపు లేదనియే చెప్పవచ్చును. తరచు, శాకాహారులు, ఇతరులు కూడ మద్యపానము చేయుట కలదు. కాని, దురాచారులరుదనియే చెప్పనగును. ఉత్తర అమెరికా నివాసులను ఆహ్వానించి తెలుగు విందులతో సంతుష్టులను చేయుట కలదు. వన భోజనములకు, తెలుగేతరుల విందు భోజనములకు తెలుగు ఆహార పదార్థములను తీసుకువెళ్ళి అందరి మన్ననలందుకొనుట కూడ జరుగుచున్నవి. విస్తరాకులు కానరావు.

6. గృహ నిర్మాణము: వాతావరణపు మార్పుల వలన వాస్తు శాస్త్రము ప్రయోజనకారి కాదేమోనను భావనతో తెలుగువారు తమ గృహములను ఆధునిక పద్ధతులలోనే కట్టించుచున్నారు. కాని, అనేకులు గృహ ప్రవేశము (పాలు పొంగించుట, పూజ చేయుట మొదలగు) శాస్త్రీయ పద్ధతుల లోనే చేయుట, తదుపరి వ్రతములు చేయించుట కానవచ్చును. కొంతమంది, ధ్యానమందిరమును కాక గదిని కేటాయింతురు. చాల గృహములలో మందార, మల్లె, సన్నజాజి, కనకాంబరముల వంటి మన పూల మొక్కలు కన్పించును.

7. సమిష్టి కుటుంబము: ఆప్త బంధువులు దరిదాపులలో నివసించుచున్నను, సమిష్టిగా నివసించుచున్న కుటుంబములు చాల అరుదు. క్రొత్తగా వలస వచ్చిన వారు ఆర్థికావసర రీత్యా తాత్కాలికముగ మాత్రమే బంధుమిత్రులతో కలిసి యుండుట సహజమే. ఇచటి సాంఘిక, ఆర్థిక వ్యవస్థ దీనికి ముఖ్య కారణము. ఉమ్మడిగా నుండక పోవుట వలన మనస్పర్థలు, కలహములు అరుదై పరస్పర గౌరవ భావము ప్రబలమైనను కష్ట సమయములలో ఆత్మీయుల ఆదరణకు కలుగు కొరత అనిర్వచనీయమే.

8. వృద్ధాప్యము: ప్రస్తుతము, యిచట నివసించుచున్న తెలుగు వారిలో వయోవృద్ధులు చాల తక్కువ. రాగల దశాబ్దినుండి ఉద్యోగ విరమణ వలన యేటేటా కొద్ది మంది మన తెలుగు వారు యీ కోవకు చెందగలరు. కొద్ది మంది, వారి భవిష్యత్తులోని వృద్ధాప్యపు జీవితమును గూర్చి యిప్పటినుండి ఆందోళన చెందుచున్నారు. నాగరికతా పరిమితమైన తరతమ భేదముల వలన, తెలుగు నాట ఉమ్మడి కుటుంబములో వృద్ధులకిచ్చు గౌరవ స్థానమిచటి తెలుగువారిలో లేక పోవచ్చును. యాత్రికులుగా వచ్చుచున్న వృద్ధులను సమాదరణతో చూచుట జరుగుచున్నను, వారు విసుగు, ఒంటరితనమును వ్యక్తపరచుట సహజమైనది.

9. వివాహాది సంప్రదాయములు: ఇచటి తెలుగు వారిలో, యీ సాంఘిక, మత సంప్రదాయములకు ఆదరణ ద్విగుణీకృతమైనది. చాలమంది, వివాహములు యిచట జరిపినను తెలుగు నాట జరిపినను అత్యంత శాస్త్రోక్తముగనే (చిన్నలగ్నము, శుభ ముహూర్తము, పాణిగ్రహణము, సప్తపది, నల్ల పూసలు, మంగళసూత్రధారణ ఐరేణి కుండలు తెచ్చుట మిత్యాదివి) చేయుచున్నారు. అత్యధిక సంఖ్యలలో వధూవరులు పెద్దల యిష్టాంగీకారముతోనే వివాహమాడుట, తెలుగు దేశ వాసులతో వియ్యమందుట కలదు. ఇందువలన, నూతన వధూవరులలో కొంత మందిలో రెండు సంస్కృతుల ఘర్షణా ప్రభావము దృగ్గోచరము. కుల, మత, వర్గ, వర్ణముల కట్టుదిట్టము లింకను అమలులో కలవు. బాల్య వివాహములు లేవు. ఎక్కువ మందిలో, వరకట్న మింకను ఆచరణలో నున్నట్లు గోచరించును. అపుడపుడూ, మేనరికము కూడ కన్పట్టును. వలస వచ్చు ఆసక్తితో కొందరు యిచటకు వలస వచ్చిన యువతీ యువకులను వివాహమాడి తదుపరి వంచించిరని వినుట శోచనీయమే. విడాకులిచ్చుకొనుట, వేరు పడుట వినికిడియే. ఆర్థిక పరిస్థితుల కారణముగ గర్భిణీ స్త్రీలు పుట్టింటికి వెళ్ళుట తగ్గినది. గర్భిణీ స్త్రీలకు సీమంతము చేయుట, తరచు క్షేమసమాచారములను పరామర్శించుట, బాలింతలకు గృహ కార్యములలో సహాయపడుట ఆప్త బంధుమిత్రులు చేయుచున్న సత్కార్యములు.

10. పండుగలు, నోములు, వ్రతములు: ఈ ఆచారములను కొద్ది మంది తెలుగువారు మాత్రమే స్వగృహములో పాటించుచున్నారు. ఉగాది, వినాయక చవితి, దీపావళి, సంక్రాంతి మొదలగు పండుగలు యెక్కువగా ప్రాంతీయ తెలుగు సంఘముల ద్వారా జరుపుకొందురు. జరుపుకొను పద్ధతిలో మార్పులు కొద్దియైనను, తిథి నక్షత్రముల ననుసరించి గాక, సకల సభ్యుల సౌకర్యమునకై శని, ఆది వారములలోనే యీ పండుగలను చేసికొనుట గమనీయము. తరచు, యీ సందర్భములలో మన పిల్లలు అమాయకతను, నిరుత్సాహమును, తర్కించదగు ప్రశ్నలను వెలిబుచ్చుచున్నారనుట నిస్సందేహము. మన పిల్లలకు వీటి ప్రాముఖ్యత, అవసరములను గూర్చి విశదీకరించవలసిన బాధ్యత కలదు.

12. కుటుంబ నిత్య జీవితము: ఎక్కువ కుటుంబములలో స్త్రీ పురుషులిర్వురూ జీవనోపాధి కొరకు నిత్యము కృషి చేయుచున్నారు. తక్కిన సమయములలో కూడ యింటా బయటా పనులలో తాము భాగస్వాములుగనే ప్రవర్తించుచుంటిరి. మానవ జీవితంలో భేదాభిప్రాయములు సహజము. ఇచట నివసించుచున్న తెలుగు వారిలో పరస్పర భేదాభిప్రాయములను గూర్చి ఆప్త బంధుమిత్రులతోను, నిపుణులతోను చర్చించుట, వారి సలహాలు కోరుట అరుదు. సమస్యా పరిష్కారము సామరస్యముగ జరుగక పోయిన తమలో తామే మనోవ్యథకు లోనైనను, తత్పరిణామముగ రాగల అత్యాచారములు అరుదు. దీని మూలముగను, తదితర వృత్తి, సాంఘిక, సాంస్కృతిక మార్పుల వల్లను స్త్రీ పురుషులలో అనురాగ సామరస్యములు తగ్గగలవనియే చెప్పనగును. మానసిక ఆందోళన, అపోహ, ఈర్ష్య, ద్వేషము, నిరుత్సాహము, తత్పరిణామములు అప్పుడప్పుడు వెర్రితలలు వేయుట నిదర్శనము. తెలుగు దేశములోని సమిష్టి కుటుంబములలో గల సౌకర్యము యిచట లేక పోవుట వలన బిడ్డల పోషణలో కూడ చాల మార్పులు వచ్చినవి. కొన్ని కుటుంబములలో కొంత ఉపశమనము కొరకు తల్లిదండ్రులు, తాతలు, నాయనమ్మ, అమ్మమ్మలు యాత్రికులుగ వచ్చి సంవత్సరముల కొలదీ యిచట నివసించుట విదితమే. నిత్య దినచర్యలను, ఆచారములను పాటించుటలోను, పరస్పర గౌరవ భావముతో నుండుటకును, పిల్లలతో సంస్కృతి పరమైన ఘర్షణ మూలముగ మానసికముగను, పిల్లల ఉన్నత విద్యాభ్యాసమునకు కాగల అత్యధిక ఖర్చుల వలన ఆర్థికముగను యిబ్బందులలో పడగల అవకాశములున్నవి.

13. ఆస్తి, పొదుపు, వారసత్వము: సహజముగ, బిడ్డల ఆర్థిక, సాంఘిక సంరక్షణ మనలో చాలమంది విధిగా తలచుట నిస్సందేహము. అందువలన, పొదుపు చేయుట, తత్ఫలితములను కష్ట సమయములో అనుభవించుటకు అవకాశమును కల్పించుట కర్తవ్యముగ భావించుట కలదు. ఇచటి తెలుగువారిలో చాలమందికి ఆస్తిపాస్తులు తెలుగుదేశములో యింకను కలవు. ఈ ఆస్తిపాస్తుల స్థిరత్వమును గూర్చి, వారసత్వమును గూర్చి, రాబడి మూలధనముల నిచట అనుభవించగల పద్ధతులను గూర్చి అనేక సంశయములు కలవు. ఐనను, కొద్ది మంది తెలుగునాట యెక్కువ ఆస్తులను కొనుటయు, యంత్రాంగ పరిశ్రమలు నెలకొల్ప సంకల్పించుటయు విదితమే. ఇట్టివారు బహుశః ఉద్యోగ విరమణానంతరమును, ఉద్యోగ రీత్యాను, తమ ఆర్థిక వ్యవస్థను పెంపొందించుకొనుటకును అచట స్థిరనివాస మేర్పరచుకొను యత్నములో నుండియుందురు. ఇచట ఉద్యోగ విరమణ గావించి, భారతదేశములో స్థిరనివాస మేర్పరచుకొన దలచిన వారు తమ 'పెన్షన్', 'సోషల్ సెక్యూరిటీ'కి సంబంధించిన నిధులను భారత దేశమునకు ప్రతినెలా తరలించు పద్ధతులను గూర్చి కూడ తెలిసికొనుటకు అనుమానాస్పదమైన కుతూహలముతో నున్నారు. ఉత్తర అమెరికాలో కూడ మన తెలుగువారు పరిశ్రమల ద్వారాను, యితర పెట్టుబడుల ద్వారాను స్వంత ఆర్థిక పరిస్థితులను పెంపొందించు యత్నములు చేయుచున్నారు. ఈ దేశమందు వారసత్వపు నిబంధనలన్నియు వీలునామా ద్వారా ప్రేరేపించబడును. వీలునామాలు వ్రాయుటకు మన వారు తాత్సారము చేయుదురనుట నిస్సందేహము. ఇందువలన, భవిష్యత్తులో అకాల మరణము చెందిన మన వారి కుటుంబములకు ఆర్థిక సంబంధమైన యిబ్బందులెన్నియో సంక్రమించ వచ్చును.

14. అంత్యక్రియలు: ఉత్తర అమెరికాలో గత మూడు దశాబ్దములలోనే మన తెలుగు జాతి పెరుగుట మొదలిడినను, అనేక అకాల మరణ దుఃఖాంతములు కలవు. ప్రప్రథమమున అంత్యక్రియా క్రతువులు శాస్త్రోక్తముగ జరుపుటకు పురోహితులు దొరుకుట కూడ కష్టమయ్యెడిది. ఈ మధ్య, దేవాలయ నిర్మాణములతో పురోహితులు అన్ని ప్రదేశములకు అందుబాటులోనే యున్నారు. దహన క్రియలకు కూడ అన్ని ప్రాంతములలోను అవకాశములు కలవు. కొద్దిమంది మాత్రమే, చిన్న కర్మ, పెద్ద కర్మ, సంవత్సరీకములు జరుపుచున్నారు. మరణము సహజమైనను, మనుజులపై తత్పరిణామము, మనోవ్యథ యిహము నందనుభవించవలసి వచ్చుట దుర్భరమే. గతించిన వారి కుటుంబ సభ్యులకు యితర బంధుమిత్ర తెలుగు కుటుంబీకులు ధైర్యము నిచ్చుచు తగు అండదండగా నుండుట హర్షనీయము.

<u>15. వర్ణ విభజన</u>: ప్రస్తుతము కుల, మత, వర్ణ, వర్గ విభేదములు ప్రత్యక్షముగను, పరోక్షముగను, బహిరంగముగను, అంతరంగికముగను అన్ని రంగములందు అప్పుడప్పుడూ వెర్రితలలు వేయుచునే యున్నవి. దీనికి ముఖ్య కారణములు భయ సంకోచములు, తద్వారా రాగల మనోవ్యధ. ఇచట వర్ణాంతర వివాహములు చాల తక్కువ. కారణాంతరముల వలన, స్వగృహములలో కులాంతర, మతాంతర కలయికలు అరుదైనను, ప్రస్తుత పరిస్థితులలో అనేక మార్పులు చూడనగును. అస్పృశ్యత నశించినదనియే చెప్పవచ్చును. వెలివేయుట అనునది కానరాదు. వర్ణాంతర పూజారులు, పురోహితులు అరుదే. ఈ వర్ణ విభజన, ఆచరణ యొక్క మంచి చెడుల విచక్షణ మనోవికాసానికి దారి తీసి కొన్ని మార్పులను తీసుకు రాగలిగే అవకాశము గలదు. కుల, మత, వర్ణ, వర్ణాంతర సంబంధములు పెరిగిన గాని మనుజుని సంపూర్ణ మానవత్వానికి యీ సంఘంలో ప్రాతిపదిక యేర్పడడం కష్టం.

<u>16. విద్యా విధానాలు</u>: ఇచట యే వృత్తికి, ఏ వ్యక్తికి సంబంధించిన విద్య యైనను అత్యున్నత పద్ధతులలో బోధించబడుట విదితమే. ఈ విషయమును గుర్తించిన తెలుగు వారు చాలమంది తమ పిల్లలు కూడ వైద్య, సాంకేతిక, శాస్త్ర రంగములలో ప్రావీణ్యులైన యెడల వారి జీవితము మన జీవితముకన్న ఉన్నత స్థాయికి రాగలదను భావనతో అట్టి విద్యలను ప్రోత్సహించుట కలదు. తెలుగునాట తెలుగులోనే బోధించుట వలన, యిచటకు వలస వచ్చిన కొద్దిమందికి యిచటి బోధనా పద్ధతులు, భాష తీరు అవగాహన చేసుకొనుటకు ఎక్కువ కాలము పట్టుట, మానసిక ఆందోళనకు గురియగుట కలదు! ఐనను, మన తెలుగు పిల్లలనేకులు కష్టించి విద్యనభ్యసించి, వివిధ రూపములలో ప్రశంసల నందుకొనుచున్నారు. ఇచట మన సంస్కృతిని నిలబెట్టుకొనుటకు మన బిడ్డలకు తెలుగు భాషను బోధించవలసిన అవసరమెంతైనను కలదు. కొన్ని ప్రదేశములలో తెలుగు సంఘముల ద్వారాను, వ్యక్తిగతముగను తెలుగు భాషను నేర్చుకొని మాట్లాడుట, చదువుట, వ్రాయుటకు సదవకాశములు కలుగుచున్నవి. క్రొత్తగా 'కంప్యూటర్ల' ద్వారా తెలుగు లిపిని సరళ పద్ధతులలో వ్రాయుటకు కొందరు నిపుణులు అన్వేషించుచున్నారు.

<u>17. ఆరోగ్యము - వైద్య సదుపాయములు</u>: దుమ్ము రోడ్లు, మురుగు నీళ్ళు, ఆరు బయట మలమూత్ర విసర్జన తదితర అనారోగ్యకరములు, దోమలు, ఈగలు, పుష్టిలేని ఆహారము, డబ్బు కొరత, తదితరములు వ్యాధులకు దారితీయుట తెలుగునాట విదితమే. ఇచట దోమలు, ఈగలు ఉన్నను అవి యింటి లోపలికి రాకుండు పద్ధతుల వలనను, పుష్టికరమైన ఆహారము, పరిశుభ్రత, ఆరోగ్యపు భీమా సంస్థల మూలమునను ప్రజల ఆరోగ్యము యీ దేశమున మెరుగైనదని చెప్పక తప్పదు. ముఖ్యముగ, కృత్రిమమైన ఎరువులు, క్రిమి క్రీడ నిర్మూలనకై రసాయనములు వాడుట యెక్కువైనప్పటి నుండి దీర్ఘకాలములో వెలువడగల అనారోగ్యములు సాంకేతికముగ అభివృద్ధి చెందుతున్న దేశములన్నింటిలోను ప్రబలమగుచున్నవి. ఐనను, ఆధునాతన వైద్య సదుపాయముల వలన ఇట్టి వ్యాధులను నిర్మూలించు ప్రయత్నము లిచట ముమ్మరముగ సాగుచున్నవి. దీనిని గుర్తించి, పలువురు తెలుగు ప్రముఖులు ఉత్తర అమెరికాకు చికిత్స నిమిత్తమై యిటీవల వచ్చిరనుట నిస్సందేహము. కాని, యిచటి కొంతమంది వైద్యులు ధనాపేక్షతో హర్షనీయమైన చికిత్సా పద్ధతిని ఉపేక్షించుచుంటిరను నెపములు కోకొల్లలు. స్వంత డబ్బు తక్కువ ఖర్చగుట వలనను, భీమా సంస్థలు చికిత్సకగు ఖర్చులను యెక్కువగ భరించగలుగుట వలనను, అందరి వలెనే మన తెలుగు వారు కూడ వైద్యమును చేయించుకొనుటకు ఉపేక్షించుట లేదు. పదవీ విరమణ తమపరి ప్రభుత్వ పాలనలోనున్న 'మెడికేర్' వంటి ఆరోగ్య పథకముల వలన అన్ని రకముల చికిత్సలకు సంతృప్తిగా వీలు కలుగుట లేదు. తత్కారణముగ, ఎక్కువమంది వయోవృద్ధులు స్వంత ఖర్చుతో అదనపు భీమా పథకములను గైకొనవలసిన అవసరములు కలవు. ఈ విషయములో మన తెలుగు వయోవృద్ధుల ఆరోగ్య నియమములలో ఎట్టి మార్పు రాగలదో భవిష్యత్తే వ్యక్త పరచును.

<u>18. రవాణా</u>: ఇచటి ప్రయాణ సౌకర్యములు సాటిలేనివి. స్వంత కార్లు ఉండుట వలన శుభాశుభ సమయములందు, విందు భోజనములకు, సంఘ సమావేశములకు సుదూరముగ నున్న తెలుగు వారు కూడ ఉమ్మడిగ సహకరించుటకు అవకాశములు కలిగినవి. చక్కటి రోడ్ల నిర్మాణముతో సరకుల రవాణా, ప్రయాణ సౌకర్యములు పెరిగినవి. ఇవి ఇప్పటి నాగరికతకు, దేశాభివృద్ధికి చిహ్నములు.

<u>19. మతము</u>: అన్ని జాతులలో వలెనే ఇచట మన తెలుగు వారిలో కూడ ఆస్తికులు, నాస్తికులు, తీవ్ర వాదులు, మిత వాదులు, సామాన్యులు కలరు. ఇచట మత సంబంధమైన విశేషములు అనేకమంది తెలుగు వారి జీవితములో ప్రముఖ పాత్ర వహించినవి. దేవాలయములు మతాచారములకు చిహ్నములు. పూజారులనేకులు భారత దేశము నుండి యిచటకు వలస వచ్చుట వలన పూజలు, కర్మకాండలు తదితర మతాచారములు శాస్త్రోక్తముగ జరుపుటకు అవకాశము కలిగెను. ఉత్తర అమెరికాలో నిర్మించిన దేవాలయములకు సహాయ సహకారములు తెలుగు దేశము నుండియే లభించినవనుట మన తెలుగు జాతికే గర్వ కారణము. దేవాలయ నిర్మాణములలోను, నిర్వహణలోను ముఖ్య పాత్ర వహించిన వారిలో భేదాభిప్రాయములు, ఈర్ష్యాసూయలు, ద్వేషము, అనుమానము చాల ప్రదేశములలో రెండు, మూడు దేవాలయముల నిర్మాణ, నిర్వహణలకు దారి తీయుట సహజమైనది. ఇందు వలనను, ఇతర సాంఘిక ఆటంకముల వలనను, నిత్యము దేవాలయ దర్శనమునకు వెళ్ళు వారరుదై, స్వగృహములలో పూజామందిరములను నిర్మించుట కుపక్రమించిరి. కష్టకాలమున మనశ్శాంతి, మనో నిబ్బరముల కొరకు దేవాలయమందు దైవ దర్శనమునకు వెళ్ళు వారనేకులు కలరు. శుభ సమయమునను, ఆపత్సమయమునను పూజలు, వ్రతములు చేయుట, మొక్కుకొనుట, తల వెంట్రుకలను తీయించుకొనుట కలదు. ప్రతి వారములో ఒక దినము ఉపవాసములుండుట, ఆహార నియమములను పాటించుట విందుము. మన పిల్లలు తమకు అర్థముకాని ఆచారములను ఆదరించుటకు వెనుకాడుట సహజమైనది. దేవాలయములందు భక్తి రస గీతములు పాడుట, సంగీత నృత్య నాటికలకు, భాషలకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమములను నడుపుట, గీతా ప్రవచనముల ధర్మ పథ తర్క వితర్కములకు సమావేశములను సమకూర్చుట దృగ్గోచరములు.

<u>20. నీతి</u>: అన్ని సంఘములలో వలెనే, మన తెలుగు వారిలో కూడ పరోపకారులు, స్వార్థ పరులు, వితరణబుద్ధి గలవారు, పిసినిగొట్టులూ, పొదుపరులూ, కార్యవాదులు, ఖడ్గ వాదుల్లూ, వంచక స్వభావులు, సత్య ప్రియులూ ఉండుట సహజమే. ఉత్తర అమెరికాలో మన తెలుగు వారు వ్యక్తిగతముగా అవినీతికి పాల్పడిరనియు, తత్ఫలితముల ననుభవించిరనియు వినుట చాల అరుదు. కాని, మన తెలుగు సంఘముల నిర్వహణలో సంఘముల ఆవశ్యకతను, విధులను విస్మరించుట, వంచన, స్వార్థపరత్వము, స్వాభిమానము కలవను నెపములు వేయుట, సామరస్యముతో పరిష్కార మార్గముల నన్వేషించక నిందాపనిందలు, ఆరోపణలు వేయుట న్యాయ చట్టముల తీర్పులకు పాల్పడుట, ముఠా తగాదాలు, పరస్పర భేదాభిప్రాయములు, అపోహలు, కలహములు ప్రేరేపించుట వలన మన తెలుగు వారి పరపతి, పరువు ప్రతిష్ఠలు తలవంపులగుట గమనార్హము. కాని, యిట్టి ప్రవర్తన పట్టుదలల రూపములో యితర భారతీయ సంఘములలో కూడ దృగ్గోచరము.

<u>21. కళా జీవితము</u>: భక్తి రస పూరితమైన కర్ణాటక సంగీతము, జానపద సంగీతము, వీణాది వాద్యములు ఆంధ్ర దేశము నందు వలెనే యిచట కూడ ఆదరణలోనికి వచ్చినవి. చాలమందిలో ఉపేక్ష కూడ గమనీయము. త్యాగరాజ ఉత్సవములు మన తెలుగు వారే కాక, యితర భారతీయులనేకులు జరుపుకొనుట మన తెలుగు సంస్కృతికి గర్వ కారణము. మన పిల్లలలో బహు కొద్ది మందియే సంగీతము నందాసక్తి చూపించుట శోచనీయము. ఇచట కూచిపూడి, భరత నాట్యములు కూడ సమాదరణ పొందినవి. పిల్లలకు, వయోజనులకు శిక్షణ నిమిత్తమై అనేక కళాకేంద్రములు దేశమంతటా నెలకొల్పబడుట వలన మన తెలుగు వారనేకులు కఠిన పద్ధతులను నేర్చి రంగ ప్రవేశార్హత పొందుట హర్షనీయము. ఉత్తర అమెరికాలో సమాదరణ పొందనివి తెలుగు శిల్పములు, చిత్రలేఖనము. అతి ప్రాచీనములైన యివియే మన తెలుగు జాతి సంస్కృతికి నిదర్శనములు, చిహ్నములు. ఇందు గుహా శిల్పములు, రాతి శిల్పము, లోహ శిల్పము, దారు శిల్పము, దేవతా విగ్రహములు, మట్టి బొమ్మలు, స్తూప దేవాలయాది నిర్మాణములు, రాతి కట్టడములు, యిటుక కట్టడములు శిల్పమునకు సంబంధించినవి. అట్లే, గృహ దేవాలయాలంకరణ వస్త్రముల మీద అద్దకము, ప్రాచీన కాలమున కుండల మీద రంగులతో చిత్రించుట, మొదలగు చిత్రలేఖనము కోవకు చెందినవి. ఇవి తెలుగు దేశములో ఎచట నున్నవో కనుగొని దర్శించిన యెడల మన తెలుగు సంస్కృతి వెల్లడి కాగలదు.

కొన్ని ఆచార వ్యవహారములు: నమస్కరించుట, సాష్టాంగ ప్రమాణము చేయుట, ఆశీర్వదించుట, అక్షింతలు వేయుట, తుమ్మినపుడు ఆశీర్వదించుట, దిష్టి తీయుట, దిష్టి బొట్టు పెట్టుట, మడి కట్టుకొనుట, వాస్తు సాముద్రికము, నొసటి వ్రాత, కర్మ సిద్ధాంతము, అక్షరాభ్యాసము, ముత్తైదువలు శుభ సమయములలో ఎదురు వెళ్ళుట, దిక్ప్రయాణ నిర్ణయము, తుమ్ముట - పిల్లి, విధవ యెదురు వచ్చుట అపశకునములు, పంచాంగము ప్రాముఖ్యత, యాత్రలు, పాద యాత్రలు, ఉపవాసములు చేయుట, పూజలు, నోములు, వ్రతములు, తద్దెలు చేయుట, వైవాహికాది కర్మ క్రతువులను సూచన ప్రకారము పాటించుట, అమ్మవారి పూజ, జాతర, బలి, చేతబడి, కట్టుబడి, మొక్కుబడి, మాయలు, మంత్రాలు, మొలత్రాడు కట్టుకొనుట, నుదుట బొట్టు పెట్టుకొనుట, కళ్ళకు కాటుక వ్రాయుట, పారాణి, తాళి ధరించుట, మెట్టెలు వేసుకొనుట, గాజులు తొడుగుకొనుట, జడలో పూలు పెట్టుకొనుట, ఉపనయనము, వడుగు చేయుట, జంధ్యము వేసికొనుట, రజస్వలానంతరము పెద్దమనిషిని చేయుట, శుభలగ్న నిర్ణయము, గోత్రము ప్రాముఖ్యత, గురు భక్తి, తల్లిదండ్రుల యందు గౌరవము, పెద్దలను గౌరవించుట, ఇంటి గురువుల ప్రాముఖ్యత, పసుపు కుంకుమలు ఇచ్చి పుచ్చుకొనుట, కాళ్ళతో తాకిన కాగితము, పుస్తకములను కళ్ళకద్దుకొనుట. వేలి వేయుట, బిచ్చము పెట్టుట, యవ్వనములో ఆడ, మగ పిల్లల సంబంధాలు, కట్టుబాట్లు, పొదుపు చేయుట, మనవలు, మనుమరాండ్రను పెంచుట, యిత్యాదులు.

## సమస్యా పరిష్కరణకు కొన్ని సలహాలు, సూచనలు

ఉత్తర అమెరికాలో మన తెలుగు సంస్కృతిని మరింత పటిష్టము చేయుటకు పైనుదహరించిన అంశములలో ఉత్తమమైనవాటిని ఆచరించుట ముఖ్యము.

1. తల్లిదండ్రులు స్వగృహములోను, అనుగుణమైన యితర సమయములలోను పిల్లలతో తెలుగులోనే మాట్లాడుట, వీలైనంతవరకు సమాధానములను కూడ తెలుగులోనే చెప్పించుట.
2. మన ఆచార వ్యవహారముల ప్రాముఖ్యతను, ప్రయోజనమును (ఆధ్యాత్మికముగను, శాస్త్రీయముగను) కూలంకషముగ చర్చించు నిమిత్తము మన ప్రాంతీయ, జాతీయ సంఘములు తమ సభ్యులకు సమావేశముల నేర్పాటు చేసి, ఆ చర్చల సారాంశములను పుస్తక రూపములో ముద్రించి, వాటిని మన తెలుగు వారికందరకు ఉచితముగ పంచిపెట్టుట.
3. ఇట్టి అనుభవముతో యింటిపెద్దలు, సంఘపెద్దలు (తెలుగు పాఠశాలల ద్వారా) మన పిల్లలకు మన ఆచార వ్యవహారములలోని మంచి చెడ్డలను గూర్చి చెప్పి వారికి సమస్యా పరిష్కారము చేసిన, మన సంస్కృతిలోని ఆచార వ్యవహారములలో వారు స్వేచ్ఛగా పాల్గొనుటకు ముందంజ వేయగలరు.
4. ప్రతి కుటుంబము 'వంశ వృక్షము'ను తయారీ చేయుటకు ప్రయత్నించిన, మన పూర్వీకులెట్టివారు?, వారి ఆచార వ్యవహారము లెట్టివి? వాటి ప్రాముఖ్యత, ప్రయోజనములు మన సంస్కృతికి మార్గదర్శకములు కాగలవు.
5. ఆంధ్రప్రదేశ్ యాత్రకు వెళ్ళినపుడు మన తెలుగు సంస్కృతిని వెల్లడి చేయగల యాత్రా స్థలములను ప్రతిసారి కొన్నింటిని దర్శించి, నిశిత పరీక్షతో కూడిన తమ అనుభూతిని ప్రాంతీయ, జాతీయ తెలుగు సంఘముల పత్రికలలో వ్యాస రూపంలోను, సంఘ సమావేశాలలో చర్చనీయాంశంగాను యితర తెలుగు వారికి విశదీకరించినచో మన తెలుగు సంస్కృతిని పెంపొందించుట సాధ్యము. ఈ విషయములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కూడ సహకరించుట విధియే.
6. మన తెలుగు సంస్కృతిలోని వివిధాంశములను ఒక ఛాయా చిత్ర రూపములో విడుదల చేసి, దానిని మన తెలుగు సంఘ సమావేశములలో తరచు చూపించిన యెడల, పిల్లలలో సంస్కృతి యందాకర్షణ ఇనుమడించును.
7. వేసవి కాలంలో, ప్రతి ప్రాంతములోను రెండు మూడు సంఘముల సహకారముతో తెలుగు 'క్యాంప్'లు పెట్టి మన సంస్కృతి వెల్లడి కాగల కార్యక్రమమును రూపొందించి ఆచరణలో పెట్టుట తక్షణమే చేయగల పని: తెలుగు భాషను మాట్లాడుట, చదువుట, వ్రాయుట; మన సంస్కృతికి సంబంధించిన చిత్ర లేఖనము, క్రీడలు, వినోదాలు; వేష ధారణ; ఆచార వ్యవహారములలో మంచి చెడ్డల చర్చలు; స్వయముగ సాంస్కృతిక కార్యక్రమములను రూపొందించుట.
8. తెలుగు పాఠశాలలు, గ్రంథాలయములను ప్రతి ప్రాంతములోను అందుబాటుగా ఏర్పరచవలయును.
9. ప్రతి మూడు నెలలకొకసారి మన తెలుగు పిల్లలకు మన సంస్కృతికి సంబంధించిన సమస్యలపై పోటీలను యేర్పాటు చేసి, పాల్గొనిన వారందరికి యథోచితముగ బహుమతుల నందించుట ముఖ్యము.
10. కొన్ని కార్యక్రమములను యాత్రికులుగ వచ్చిన వృద్ధులకు ప్రత్యేకముగ యేర్పాటు చేసి వారు పాల్గొను అవకాశములు కల్పించిన యెడల వారు మనకు ఆచార వ్యవహారముల ప్రాముఖ్యతను గూర్చి విశదీకరించగలరు.
11. ఉత్తర అమెరికా నివాసులను మన సాంస్కృతిక కార్యక్రమములకు ఆహ్వానించి వారి విమర్శలను సద్భావముతో పరిశీలించిన విచక్షణా పూరిత మనోవికాసము పెరుగును.
12. తెలుగు లిపిని 'కంప్యూటర్ల' ద్వారా వ్రాయ ప్రయత్నించుచున్న తెలుగు మిత్రులను ప్రోత్సహించి, తద్వారా వెలువడగల ఆసక్తి, ఉత్సాహమును మన పిల్లలకందుబాటులో నుండు అవకాశములు కల్పించుట.


**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# సంస్కారములు (RITUALS) : కూనపులి వేంకట చలపతి శర్మ ... FLUSHING, NEWYORK

సర్వప్రాణి కోటిలో మానవ జీవితము ఉత్కృష్టమైనది. మానవత్వము నుండి దైవత్వము పొందడమే మోక్షం. అట్టి మోక్షసాధనకు వేదములు చాలా మార్గములను ఉపదేశించాయి. సంస్కారములు ఆ కోవకు చెందినవి. సంస్కారమనగా ఉత్తమ స్థితిని పొందించే మార్గము, ప్రవర్తన, లేక క్రమశిక్షణ అని అర్థము. సంస్కృతము, సంస్కృతి, సంస్కారము - ఇవి యన్నీ కూడా దాదాపుగా ఒకే అర్థాన్ని సూచిస్తూ ఉత్తమ స్థితిని పొందేందుకు ఉపయోగపడే భాషను, కట్టు బొట్లను, పనులనూ సూచిస్తాయి. సంస్కారమనే మాటకు రెండు అర్థాలు చెప్పవచ్చు. ఉన్న స్థితినుండి ఉన్నత స్థితికి తీసుకవెళ్ళడమనేది మొదటి అర్థము. ఒక స్థితి నుండి దిగజారిపోయినప్పుడు మరల పూర్వపు స్థితికి రావడమనేది రెండవ అర్థము. ఆరోగ్యంగా వున్న శరీరాన్ని ధృఢతాయంగా తీర్చిదిద్ది ఆరోగ్యం క్షీణించకుండా వుండేందుకు, ఎల్లప్పుడూ ఆహారంలోనూ, అలవాట్లలోనూ, క్రమశిక్షణ పాటించడమనే ప్రక్రియను సంస్కారమనవచ్చు. అంతే గాక, ఆరోగ్యం క్షీణించినప్పుడు, మందుల ద్వారా తిరిగి ఆరోగ్యం పొందడమనే ప్రక్రియను కూడా సంస్కారమనవచ్చు.

వేదముల యందు కర్మకాండలో ఉపదేశించిన సంస్కారముల (RITUALS) నాచరించుట ద్వారా మనస్సు (చిత్తము) నందున్న మాలిన్యము తొలగి మనస్సు సంస్కరింపబడును. తద్వారా మోక్షసాధనకు అనుకూలమగును. వేదములలో చెప్పిన యీ సంస్కారములను ఉపదేశించి ఆచరించేటట్లు చేసేవారు సంస్కర్తలు. మన మహర్షులందరూ కూడా సంస్కర్తలే.

ముఖ్యంగా గౌతమ మహాముని ఈ వేదవిహితమైన సంస్కారములను 48 గా విభజించి సూత్రముల ద్వారా వివరించి మనకందించినాడు. ఈ 48లో 40 సంస్కారములు ఒక క్రమమైన పద్ధతిలో చేసే నిత్య నైమిత్తిక కర్మలు (ప్రతిరోజూ ప్రత్యేక సందర్భములలోను చేసే ప్రక్రియలు). ఉదాహరణకు, వివాహము, ఉపనయనము, దేవతాపూజలు, ఉపనయనము యజ్ఞములు, దానములు మొదలగునవి. అయితే క్లిష్టమైన క్రమశిక్షణలో కూడిన కొన్ని సంస్కారములను (యజ్ఞములు, వ్రతములు మొదలైనవి) యీ కాలములో ఆచరించటానికి కొంతమందికి కష్టము గావచ్చును. అందుచేత కేవలం మానసిక గుణాలైన మిగతా 8 సంస్కారముల నాచరించినా, పూర్తి సిద్ధి కలుగును. ఈ 8 మానసిక సంస్కారములు ప్రస్తుత కాలంలో కూడా ఆచరింపతగ్గవే. అవి 1) దయ, 2) క్షాంతి, 3) అనసూయ, 4) శౌచం, 5) అనాయాసం, 6) మంగళం, 7) అకార్పణ్యం, 8) అస్పృహ. వీటిని గౌతమ సూత్రాలు చక్కగా వివరించాయి.

1. దయ: ఆపన్నస్య ద్వేష్టురపి రక్షణం - దయ: సర్వప్రాణులయందు దయ కలిగి యుండవలయును. దుష్టులయందు, విషప్రాణుల యందు, నిర్దయుత్వము దయకు విరుద్ధము కాదు. ఆపదలో నున్న దుష్టులయందు మాత్రము దయను చూపించవలయును. కారాగారములో నున్న నేరస్తుడు, రోగగ్రస్తుడైనచో వైద్యసహాయము నందించుట దయకు తార్కాణము.
2. క్షాంతి: బాహ్యే అభ్యంతరేవా పరేణ దుఃఖే ఉత్పాదితేపి: కోపాభావః = క్షాంతి: ఇతరులపట్ల కష్టముగాని, దుఃఖము గానీ కలిగినప్పుడు కోపము లేకుండా యుండుటయే క్షాంతి (ఓర్పు). తనకు కలిగిన కష్టమును గాని, దుఃఖమును గానీ, ప్రతీకార వాంఛ లేకుండా నివారించుకొనుట కూడా ఓర్పుకు నిదర్శనము.
3. అనసూయ: గుణినాం గుణా నావిష్కరణం అసూయ; తద్భిన్నా, అనసూయా: ఉత్తముల లక్షణములను, మంచి గుణములను గుర్తించక నిరాదరించుట అసూయ. అట్లు కాక, ఉత్తములను ఆదరించుట, వారి గుణములను ప్రశంసించుట అనసూయ (Non-Jealous)
4. శౌచం: సంకర వర్జనం, నిందిత సంసర్గ, అభక్ష్యాది పరిహార పూర్వకం, స్వధర్మ వ్యవస్థాపనం = శౌచం: దుష్టులకు దూరముగా నుండుట, తిన కూడని పదార్థములను వదిలివేయుట, తన వృత్తి ధర్మమును ఆచరించుట శౌచం. ఒకప్పుడు, తన వృత్తి ధర్మము జీవనమునకు అనుకూలముగా లేనిచో, జీవనమునకు ఏ వృత్తి నవలంభించినా, నిజాయితీగా, విశ్వాసముతో, ప్రవర్తించినచో అది కూడా శౌచమే.
5. అనాయాసం: శరీరపీడావహ క్షుద్ర కర్మాచరణం ఆయాసః తద్భిన్నః అనాయాసః = అనాయాసము: శరీరమునకు కష్టము కలిగించే చెడు పనులు చేయుట ఆయాసము. శరీరమునకు కష్టము కలిగినా మంచి పనులను చేయుట అనాయాసము. దొంగతనము ద్వారా ధనము సంపాదించుట కష్టమైన పని (భయమును కలిగించే పని సుఖమైనా కష్టమే). అది ఆయాసము. కష్టపడి ధనము (ఉద్యోగము మొదలైనవాటిద్వారా) సంపాదించుట మంచిది. అది అనాయాసము. (సుఖమును కలిగించేది కష్టమైనా - సుఖమే.
6. మంగళం: అప్రశస్త కర్మ వర్జన పూర్వకం, ప్రశస్త వర్ణాచరణం మంగళం; తద్భావః, మాంగళ్యం = మంగళం: నిందాపూర్వకమైన పనులను మానివేసి ప్రశస్తమైన పనులను చేయుట మంగళము. అట్టి మంగళ స్వభావము నెల్లప్పుడు కలిగియుండుట మాంగళ్యము.
7. అకార్పణ్యం: అదైన్య పూర్వకం, సత్పాత్రే, భక్త్యా, శక్త్యాద, ప్రత్యహం దానం = అకార్పణ్యం: లోభగుణం లేకుండా ఆపత్తులో నున్న వారికి, అర్హత గలవారికి తన శక్తికి తగినట్లుగా, దానం (సహాయం) చెయ్యటం అకార్పణ్యము. దానం అనేది డబ్బు యివ్వడమే కాదు, ఒకరికి మంచి సలహా చెప్పడం, శారీరకంగా సహాయం చేయడం, కష్టములో నున్న వారికి ధైర్యం చెప్పడం, తనకు తెలిసిన విద్యను యితరులకు బోధించటం మొదలైనవి కూడా దానాలుగానే పరిగణింపబడుతాయి.
8. అస్పృహ: పరకీయ వస్తూన్యభిలాషః; స్పృహా: తద్భిన్నాః = అస్పృహా: ఇతరుల వస్తువులను అవసరమున్నా లేకపోయినా, కావాలనుకోవటం స్పృహ. అట్లు గాక, అవసరమున్నా కూడా, యితరుల నుండి వస్తువులను కోరుకొనకుండా వుండడం అస్పృహ. తనకు కావలసిన వస్తువులను, నీచమార్గముల ద్వారా కాకుండా, యితరుల మీద ఆధారపడకుండా, తనే కష్టపడి, గౌరవంగా సంపాదించుకోవడం అస్పృహ. దీనినే పరవస్తు చిన్నయసూరి చక్కని మాటలలో వివరించాడు: —

“కేసరి ఆసన్నమైన ముక్కిడి మృగములను తెక్కసేయక, నిజ ఖర నఖర విదారిత హస్తి హస్తమస్తిష్కమునే కోరును.” సింహము తన దగ్గరకు వచ్చిన బలహీనమైన లేడివంక చూడనైనా చూడకుండా, తనవాడియైన పంజా (గోళ్ళ) చేత చీల్చబడిన ఏనుగు యొక్క కుంభస్థలమునే ఆహారముగా స్వీకరించును. — కనుక ప్రస్తుత కాలంలో అన్ని శారీరక సంస్కారములను ఆచరించడానికి శక్తి లేకపోయినా గౌతమ వచనానుసారము పై చెప్పబడిన 8 ఆత్మ సంస్కారములను (గుణములను) పాటించినా, మానవులు దైవత్వము పొందటానికి తప్పక అవకాశం కలదు. **మనమాచరించిన ధర్మమే మనలను రక్షించును.**

## పరిధులు ప్రతిబంధకాలు

పి.వి.జి

కులవృత్తులు కులధర్మాలు
జీవితసాంప్రదాయాలు
మతాచారనిబంధనలు
ప్రభుత్వాధికార ఆంక్షలు
మనజీవితాలకు సరిహద్దులు
స్వయంకృత వక్రరేఖలు

కారణంలేని భయాలు
అవసరంలేని న్యూనతలు
అదుపులేని ఆడంబరాలు
హద్దులేని మూఢనమ్మకాలు
మనప్రవృత్తికిప్రతిబంధకాలు

పరిధులులేని స్వాతంత్ర్యం
ప్రతిబంధరహిత పూర్ణత్వం
ఆశించే మానవత్వానికి
వరమిచ్చే దేవుడు
పరలోకంలోలేడు.
అనుభవాలనంటిముట్టకుండా
జీవాణువుల ఆంతర్యంలో
మడికట్టుకు కూర్చున్న
ఆత్మజ్ఞానికే ఆ అధికారం

కులాలులేవని మతాలులేవని
మనలో మచ్చలులేవని
కళ్ళుమూసుకుని పాలుతాగే
పిల్లులకంధకారమే వెలుగు

కులాలుగాని మతాలుగాని
మచ్చలుగాని మెరుగులుగాని
బుద్ధిమంతుల బంధించవని
సుద్దులెరిగిన జ్ఞానులకు
అంతావెలుగేమనసంతామంచే

# లతామంగేష్కర్‌కు రాజాలక్ష్మి అవార్డు

## కృష్ణమూర్తిశాస్త్రికి సాహిత్య పురస్కారం



లతామంగేష్కర్

మద్రాసు, ఆగస్టు 14 — మధుర గాయని లతామంగేష్కర్‌కు ఈ ఏడాది రాజాలక్ష్మి అవార్డు, ప్రముఖ సంస్కృత పండితుడు శ్రీ రామవరపు కృష్ణమూర్తి శాస్త్రికి రాజాలక్ష్మి సాహిత్య పురస్కారం బహూకరించనున్నట్లు శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ నేడిక్కడ ప్రకటించింది.

వచ్చే నవంబర్ 19న తేదీన ఇక్కడ జరిగే ఒక ఉత్సవంలో లతామంగేష్కర్‌కు 50 వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రం, శ్రీకృష్ణమూర్తి శాస్త్రికి పది వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రం బహూకరిస్తారు. కాగా, రాజాలక్ష్మి అవార్డు గ్రహీతగా లతామంగేష్కర్‌ను అమెరికా న్యూజెర్సీలోని తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ వారు ఆహ్వానించి ఆమెకు డాక్టర్ కె.వి. రావు, డాక్టర్ జ్యోతిరావు అవార్డును కూడా ప్రదానం చేస్తారు.

మధుర గాయని లతామంగేష్కర్ గాన మాధుర్యం గురించి తెలియనివారంటూ ఉండరు. ఏ రకం సంగీతమైనా ఆమె కంఠం నుంచి జాలువారి శ్రోతలను అమితంగా పరవశింపచేస్తుంది.

1948 నుంచి 1984 వరకు ఇరవై భారతీయ భాషలలో ముప్ఫది వేలకు పైగా పాటలు పాడిన లత పేరు గిన్నెస్ బుక్‌లోకి కూడా ఎక్కింది. బాల్యంలోనే తన తండ్రి ఇచ్చిన స్ఫూర్తి ప్రోత్సాహంతో సంగీత కళను ఆరాధించిన లత ప్రముఖ శాస్త్రీయ సంగీత కళాకారు లెవరి వద్దా సంగీతాన్ని అభ్యసించ లేదు. అయినప్పటికీ లత నేడు సంగీత ప్రపంచంలో ఉన్నత శిఖరాల నధిరోహించింది.

1968 లో పద్మభూషణ్ అవార్డు స్వీకరించిన ఆమెకు 1989 లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది. తిరుమల-తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకురాలు అయిన ఆమె సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ గ్రహీత, లతామంగేష్కర్ పేరిట లక్ష రూపాయల నగదు బహుమతితో మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ఒక వార్షిక అవార్డును కూడా నెలకొల్పింది.

కాగా, తర్క, వ్యాకరణ, పూర్వోత్తర మీమాంస విశారద, శిరోమణి అయిన శ్రీ కృష్ణమూర్తి శాస్త్రికి రాజాలక్ష్మి సాహిత్య పురస్కారంతోపాటు అమెరికా వాస్తవ్యులు డాక్టర్ ఎం.డి.ఎన్. రావు తమ తల్లిదండ్రులు మిత్తింటి ఆదినారాయణ, అన్నపూర్ణమ్మల పేరిట స్థాపించిన 'మాన్-మాప్ అవార్డు' క్రింద మరి పది వేల రూపాయల బహుమతి కూడా లభిస్తుంది.

గుంటూరు జిల్లా అమృతలూరులో 1912 లో జన్మించిన శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి విద్యాభ్యాసం దాదాపు గురుకులవాసంలోనే జరిగింది. 1938-40 లో 'ఆంధ్ర వేదములు' పేరిట ప్రచురించిన గ్రంథాలలో



రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి

కృష్ణ యజుర్వేదంను తెలుగులో దండాన్వయ రూపంలో అనువదించారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో కృష్ణ యజుర్వేదమును ప్రతిపదార్థ, తాత్పర్య, మంత్ర వినియోగ, విశేషాంశములను తెలుగులో వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన సుప్రసిద్ధ పండితులే కాక సంస్కృత నాటక రచయిత, ప్రయోక్తగా కూడా ప్రఖ్యాతి చెందారు. సంస్కృత, ఆంధ్ర భాషలలో పారంగత పాండిత్యానికి, వేదాధ్యయన అధ్యాపక కృషికి శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ వారు ఈ సాహిత్య పురస్కారానికి ఆయనను ఎంపిక చేశారు.

శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త అయిన శ్రీ పి.వి. రమణయ్యరాజా 1979 లో రాజాలక్ష్మి అవార్డును, తన షష్టిపూర్తి సందర్భంగా 1987 లో రాజాలక్ష్మి సాహిత్య పురస్కారాన్ని ఏర్పాటుచేసిన విషయం పాఠకులకు విదితమే.

## ఉత్తరాలు:

1\. .... ఇక మన పత్రిక మీ ఆధ్వర్యంలో సగర్వ సుందర సహితమై వెలుగొందుతున్నది.

ఈ నెల ప్రతి కథా దేనికదే భేషుగ్గా వుంది. పదకవితా పితామహ తాళ్ళపాక వారి కీర్తనల వివరణ వైవిధ్యంగా వుంది. రచన "అడియేన్" అని వుంది. *అసలు వ్యక్తి ఎవరు? సంగీత గాయక తపస్విని శ్రీమతి M.L. వసంతకుమారి గారి మరణం సర్వులకూ ఆశనిపాతం. అవకాశం వుంటే అనుభవం వున్న సంగీత విద్వాంసులు, లేక చరిత్ర తెలిసిన వ్యక్తులచే శిల్పకళ్ళ వ్రాయించండి. మీ కృషిని అభినందిస్తూ - మిత్రుడు — వేణుగోపాల్ ఈశ్వర.

*రచయితల నిర్ణయానుసారం పేర్లు తెలుపబడవు ...సం॥

2\. ...మీ సంపాదకవర్గమునకు నా చిన్న మనవి. మాసం మాసం మీ (మా) పత్రిక మీద పాఠకుల అభిప్రాయములు స్వీకరిస్తూ వచ్చిన లేఖలపై ఉత్తమ లేఖ (అభిప్రాయమునకు) కు, అది విమర్శనలో కూడి వున్నప్పటికీ ఎంచి బహుమతి ఒక్కసారికి కనీసం (20) ఇరువది డాలర్లు ఇవ్వాయ గలరని విశ్వసిస్తూ, ఇందుకు నేను కూడా ఆర్థికంగా తోడ్పడ గలవాడనని విన్నవిస్తూ...

—సిరిపురపు రామకోటేశ్వరరావు
Flushing, NY

పాఠకులు ఎక్కువమంది పాల్గొంటే బాగుంటుంది .... సం॥

## FROM THE PRESIDENT......

Dear Members/Guests:

The year 1990 ended which means half of our two-year term is over. A mix of old and new Trustees started the year with a busy schedule in March. We celebrated the Sangeetha Murthy Day on March 10, heard mandolin concert by Srinivas (jointly sposored by CMANA) on March 24, and enjoyed feast and entertainment on March 31 celebrating Ugadi. On June 1, we helped TANA organize a Kuchipudi dance program by Prabha Ramesh and Vempati Chinna Sathyam to raise funds for AP relief.

On June 30, we honored Dr. Bezawada Gopala Reddy by giving the Dr. K.V. Rao-Jyothi Rao award and we celebrated a Summer Festival with entertainment. On July 29, we had picnic jointly with TLCA and cooperated with CMANA in a concert by Radha Venkatachalam. On August 26, TFAS went for a triple treat - Vinayaka Pooja in cooperation with HATCC, Ananda Bazaar and entertainment.

On October 20, TFAS celebrated Deepavali with feast, dance and drama entertainment by movie artists from India and an exhibit on Telugus with a record audience of more than 500 (we maintained the tradition of Telugu feast on both Ugadi and Deepavali events). On November 25, we repeated the movie star-nite and the Telugu exhibit in cooperation with TLCA, and this was the last of the 10 programs in total for 1990.

Of course, Telugu Jyothi continued monthly with enhancements and many positive comments from readers, thanks to Kidambi Raghunath.

Another exciting thing happened in 1990 - Syracuse University Library donated to us about 500 Telugu books. Thanks to Gurnek Singh and Bandaru Rama Rao of the University for thinking of us. We are in the process of cataloging the books and preparing lists. Some logistics still have to be worked out to make them available to members on loan.

During 1990 we had to kindly turn down some prrograms for practical reasons. In fact there are more Indian and US artists than we can accommodate who are anxious to come and give performances. The busy calendar of cultural events by many associations in our Metropolitan area make it particularly difficult to utilize all of the opportunities we get and we have to unfortunately miss some good programs. We hope our members understand.

In 1991, we are starting with Sangeetha Murthy Day on Feb. 23 and Ugadi on March 16. Our 'Telugu Broadway' group has already agreed to present a play at the Ugadi function. We will also have a brief General Body Meeting on the same day.

During the first half of 1991, we are planning to sponsor one or two programs by artists from India. We will inform you of the details as soon as we finalize them. There will be several artists coming from India to the TANA conference in July 1991 and usually we will arrange some of their programs in our area.

We are initiating efforts to raise funds to make Telugu Jyothi self-supporting. Soon you will be seeing a letter with details explaining the need and the goal.

Before I conclude, I want to express my sincere appreciation to all of you for supporting and encouraging the TFAS events. I also wish to thank all the Board of Trustees, Kidambi Raghunath and Ramakrishna Chalikonda for their hard work in making 1990 a success. There are a number of other members and their friends who also helped on various occasions and they are too numerous to list here.

I sincerely hope that TFAS, under the current and future Trustees, will continue to remain a good cultural, community, youth and philanthropic oriented organization 'untouched' by petty politics. To me that is the definition of success for an organization like ours, and I appeal to all members to think big and protect the Association from people-politics so that success is achieved and maintained.

We wish you a happy and prosperous 1991.

Murty P. Bhavaraju
President - TFAS

# ప్రవాసాంధ్రులు – పొలిటిక్స్ వేక మరో తెలుగోడి గోడు

పిప్పళ్ళ సూర్యప్రకాశరావు
MORGANTOWN, WEST VIRGINIA.

"తెలుగు సినిమా వచ్చింది గురో!" అని అరిచాడు పాపారావు పరుగెత్తుకొచ్చి.

'సౌత్ ఇండియన్ హోటల్'లో కూర్చున్న మోహన్రావు అప్పటిదాకా మింగలేక బాధపడుతున్న ఇడ్లీలాంటి పదార్థాన్ని, గబుక్కున మింగేసి గటాగటా నీళ్ళు తాగేశాడు.

"అయితే గురూ! నిజంగా తెలుగు సినిమా వచ్చిందంటావా?" అని అనుమానంగా అడిగాడు.

"నిజం గురూ! నీ మీద ఒట్టు" అని మోహన్రావు నెత్తిమీద చేయిపెట్టాడు.

"ఒరేయ్! ఒరేయ్! తెలుగు సినిమా గురించి నే చచ్చిపోవాల్రా" అని ఏడుపుమొహం పెట్టాడు, మోహన్రావు.

"భయపడకు గురూ! తెలుగు సినిమా ఇక్కడకు వచ్చినా రాక పోయినా నీవు మాత్రం చావవు. ఈ వూళ్ళో నాయరు హోటల్లో తిండితింటున్న ఏ వెధవా అంత తేలిగ్గా చావడురా!" అంటూండగానే "పిల్చారా?" అంటూ వచ్చాడు నాయరు, మాసిపోయిన లుంగిని మడిచి కట్టుకుంటూ.

"అహ్హ లేదే? మావాడేదో తెలుగు సినిమా గురించి చెప్తూ...."

"ఏందయ్యా? తెలుగు సినిమాయే! ఎక్కడయ్యా? నాకు భలే ఇష్టమయ్యా? ఎక్కడాడ ఉరటయ్యా?" అనడిగాడు.

వెంటనే పాపారావు సవినయంగా చేతులు జోడించి, "నాయరో! నీ పాతబాకీ నీకిచ్చేస్తాను గాని, నీవు తెలుగు మాత్రం మాట్లాడకు" అని ప్రార్థించాడు.

"ఏందయ్యో? నాకు తెలుంగు రాదనే? అసలు నేను బడ్డీకొట్టు పెట్టింది భీమవరంలో నయ్యో! ఖర్మయ్యా, ఖర్మ. మీలాంటి దిక్కులేని వాళ్ళకు వండిపోయటాన్కి ఇక్కడకొచ్చానుగాని, నాతెలుంగుకేం?" అని వాదానికి దిగాడు.

మోహన్రావు కలగజేసుకుని "మా వాడి మాట లెంగాని, కొంతమంది ప్రవాసాంధ్రులు కంటే నీవు చాలా నయం నాయరూ! ఏదీ రెండు కప్పులు స్ట్రాంగ్ కాఫీవట్రా" అన్నాడు.

పాపారావు వంక నాయరు గుర్రుగాచూసి "రెండు కాఫీ" అని గట్టిగా అరిచాడు.

"ఏరా! అరువిస్తున్నాడుకదా అని నాయరుకి గాలి కొడతావురా?" అని నిలదీసాడు పాపారావు.

"అదిసరేగాని తెలుగు సినిమా అన్నావు. ఎక్కడ? ఎప్పుడు?" అని టాపిక్ మార్చాడు.

"అప్సరలో "ఈద్" రోజున.

"అదేంటి గురూ!"

అది అంతే అప్సర ప్రొప్రయిటరు ఈ మధ్యన హైద్రాబాద్ వెళ్ళాడులే. బహుశ అక్కడున్న మన వాళ్ళు తెలుగుకంటే ఉర్దూయే బాగా మాట్లాడి ఉంటారు."

"ఎన్నాళ్ళకు సెల్చావుగుర్తూ! శోకొకటి" అని పక్కున నవ్వాడు మోహన్రావు.

శ్రుతి కలిపాడు పాపారావు.

"కుషికా బాత్ హై క్యా?" అంటూ కుర్చీ లాక్కున్నాడు భీంసింగ్.

"ఖాస్‌బాత్ హై జరూర్. హమారా పిక్చరు ఏక్‌టోఇధర్ ఆనే వాలా హై" అన్నాడు మోహన్రావు

"అచ్చా! రియల్లీ! యునో ఐలైక్ యువర్ మద్రాసీ లాంగ్వేజ్ మళయాళం" అన్నాడు భీంసింగ్

పాపం పాపారావుకి బైటనున్న ఎండకంటే ఎక్కువగానే ఒళ్ళు మండిపోయింది. భీంసింగ్ గడ్డం పట్టుకుని వేళ్ళాడుదామనుకున్నాడు. కాని దాన్కి చుక్కలగుడ్డ అడ్డువుండటంవల్ల ఆ ప్రయత్నం మానుకున్నాడు.

"ఒరేయ్ సింగూ! నీవెప్పుడైనా ఇండియామేప్ చూసావా? దక్షిణాదిన నాల్గు రాష్ట్రాలున్నాయిరా. నాల్గు. ఒక్కొక్కళ్ళకు ఒక్కొక్క భాష ఉందిరా." అని లోలోపలే అనుకుని

"మిస్టర్ వుయ్ ఆంధ్రాస్ స్పీక్ తెలుగు, ఇటా లియన్ ఆఫ్ ది ఈస్ట్" అన్నాడు పైకి.

ఈలోగా "కలుస్తా గురూ. బిల్లిచ్చెయ్య" అని సైకిలెక్కాడు పాపారావు.

• • •

కొత్తగా వచ్చిన తెలుగు ఆఫీసర్ని కాకా పట్టాలని పాపారావు పడ్డపాట్లన్నీ చిత్తయి పోయాయి. వాళ్ళత్త గారు పంపిన కొత్త ఆవకాయ జాడీడు పట్టుకెళ్ళిస్తే

"ఐలైక్ దిస్ పికిల్ వెరీమచ్. థాంక్యూ" అన్నాడు.

కనీసం ఆవకాయును ఆవకాయ అంటాడేమో అని పాపారావు ఎంతో ఆశపడ్డాడు. ఇంతెందుకు? ఆఫీసులో డ్రాఫ్ట తప్పురాస్తే తెలుగులో తిడతా




# పోయెటిక్సూ పోలటిక్సూ

డా. ఆరుద్ర

చూడమన్న దృశ్యాలనే
చూస్తున్నాయా చూపరుల కళ్ళు
పాడమన్న గీతాలనే
పాడుతున్నాయా పామరుల నోళ్ళు
నమ్మదగ్గ వాగ్దానాల మీద అప్పుడు
అమ్మకం నమ్ము అన్నదే అవసరం వుండదు
కవిత్వం ఎప్పుడూ ఒక నమ్మదగ్గ వాగ్దానం
కళ ఇప్పుడు ఒక అమ్మదగ్గ అభూత శిల్పం
మండుటెండలో మాడుతూ నువ్వు చెమటలు కక్కుతున్నా
సుగత కవిత్వం వింటూన్న నీ చెవులు ఏసీ రూములో వాసం
చేస్తాయి
గాదిలోని కందిపప్పులాగ
ఉగాది పద్యాలను కొలిపించి ఇవ్వగలవు కొన్ని సాహిత్య వర్గాలు
గాది కింద పందికొక్కుల్లాగ
అనాదిగా కవి ఖానకాలు దొలుస్తున్నాయి అనధికార దుర్గాలు
ఉత్త ఉక్తి ఉచితం
కొత్త రక్తి నకిలీ నవరత్న ఖచితం
ఇంటికో కల్పవృక్షాన్ని వెంటనే శాంక్షన్ చేస్తారు
ఇప్పుడే స్వీకరించి ఇంకో తులసికోటలో నాటుకోండి
వీధికో కామధేనువును విరాళంగా మంజూరు చేస్తారు
వీలైనప్పుడల్లా చాలినన్ని కోరికల పాలు పిండుకోండి
పలాయన కవితా కల్పవృక్ష ప్రసూనాల వితానాలకు
ఫలానా ఫలానా ఎరువులు మాత్రమే వాడాలి సుమండీ
ప్రబంధ సుగంధాలు గుబాళించకపోయినా సరే
పడికట్టు మాటల కవి సమయాలు వడకట్టి వాడుకోండి
భావకవిత్వంలో చేవ ఎండిపోతేనేం గాక
కావలసినన్ని కమనీయ విషాదాలు జాలువారించుతారు
అనుభూతివాదుల మనులేత వినువీధి పుష్పాల సన్నిభమైన
అమాంబాపతు చిత్తరవుల మొత్తాన్ని గెత్తంలాగ వాడుతారు
గోడలు కూలుతున్న ఊడలు వేస్తున్న
పూర్యాడలు భట్రాజు ప్రాసాదాల
చీడీల మీద జోడు కొయ్య గుర్రాలపై స్వారి చేసే
వీరభోగ పచ్చకర్పూర వసంతరాయుళ్ళ
ధీర లలిత లావణ్య విప్లవ పదజాలం కరవాలం దూసినా
బెత్తెడు పురోగమనం లేకపోతేనేం
నెత్తురు అత్తరులాగ పరిమళిస్తుంది చాలదూ
వెర్రి వేపకాయల్లాంటి కుర్రకారు దళాల
వర్రవర్రని జేగురు పాటలలో ఆలోచన ఆయుధమైనా
అరణ్యం శరణ్యమైనా
మాటల తూటాలు తుస్సుమంటేనేం
బూటకపు సంస్కృతిపై బుస్సుమంటున్నారు శహభాసు
గంగిగోవులాంటి విశిష్ట వశిష్ఠ వ్యవస్థల ఆశ్రమంలోని
కామధేనువు కడుపులోంచి కనురెప్పపాటు కాలంలో
గూండాల తండాలు జెండాలు పట్టుకొని ఊరేగుతూ

డేమోనని ఎంతో వుబలాట పడుతుంటాడు. కాని ఆఫీసరు మాత్రం తెలుగెక్కడ దొర్లుతుందేమో నని చాల జాగ్రత్తగా యింగ్లీషులోనే పాపారావుని తిట్టేవాడు.

కాని ఈ సారి పాపారావుకి యీ సదవకాశాన్ని జారవిడుచుకోవడం యిష్టంలేదు. ఆఫీసరుకి సినిమాల పిచ్చని తెల్సు. తెలుగు సినిమా వచ్చిందంటే ఎగిరి గంతేయవచ్చు.

ఆలోచించుకుంటూ ఆఫీసరింటికి వచ్చాడు పాపారావు. వరండాలో ఎదురైన పాపను పట్టుకుని

"పాపా ! నీపేరేంటి ? నాపేరు పాపారావు. మీ నాన్నగారున్నారా ?" అన్నాడు.

పాప బొద్దుగా, ముద్దుగా వుంది, చిత్రంగా కళ్ళు తిప్పుతూ.

"క్యా హై ? ఆప్ కవున్ హై ? క్యా కామ్ హై ?"అని ప్రశ్నల వర్షం కురిపించితే చతికిలబడి పోయాడు పాపారావు. యింతలో "షీలా !" అంటూ వచ్చాడొక పన్నెండేళ్ల కుర్రాడు. కుర్రాడితో "చూడు నాయనా ! నాన్నగారున్నారా ? ఉంటే చెప్పు. ఆఫీసులో నిద్రపోయే, సారీ పన్జేసే పాపారావు వచ్చాడని" అన్నాడు.

"సారీ ! ఐకాంట్ ఫాలో యూ" అని వినిపించుకోకుండానే వెళ్ళిపోయాడు, శివగం శ్రీనివాసరావు గారబ్బాయి.

(సారీ ! ఎస్. ఎస్. రావ్ గారబ్బాయి.)

ఇంతలో పాపారావు ఎదురు చూస్తున్న ఆఫీసరు పాపారావు ఎదురుగా వచ్చాడు.

పాపారావు వినయంగా నమస్కరించి

"సార్ ! తెలుగు సినిమా వచ్చింది సార్ ! సార్ ! తెలుగు సినిమా. . తెలుగు సినిమా. . ." అన్నాడు. అరిచాడు.

ఆఫీసరుకి, చెవిటివానికి చెవులున్నట్లుగా—

"సో వాట్ ?" అని బిల్డింగ్ అదిరేటట్టుగా అరిచాడు ఆఫీసరు.

పాపారావుకి మూర్ఛవచ్చినంత పనైంది.

కాని పడుకుని దొర్లితే, దార్ని పోయే వాళ్లు డబ్బు విసురుతారేమోనని భయపడి ఆ ప్రయత్నం మానుకున్నాడు. కాస్సేపటికి చెదిరిపోయిన ధైర్యం కూడగట్టుకుని, తిరిగా "సార్ ! పదేళ్లలో తెలుగు సినిమా యీ వూర్కి (రూర్కెలా) రావడం యిదే ప్రథమం . . ."

"సో వాట్ కెన్ఐడూ ? నో టైమ్" అని విసుగ్గా కసిగా పాపారావు వంక చూసాడు ఆఫీసరు.

పాపారావు జుట్టు పీక్కుని, పిచ్చివాడిలా రోడ్డు మీద పడ్డాడు. యిక్కడున్న తెలుగు వాళ్లందరికీ తెలుగు సినిమా చూడటం నామోషి కాబోలు!

తనపై ఆఫీసర్లతో బెంగాలీ, పంజాబీ, మళయాళ సినిమాలకు చీముడు ముక్కులతో ఉన్న పిల్లకాయలతో సహా బయల్దేరే ఆఫీసరు మరి మన తెలుగు సినిమాకి రాడేం ? లేక పోతే తను తెలుగు వాడన్న సంగతి, 'తెలుగు సినిమాకెళితే,అందరికీ తెల్సి పోతుందేమో !

* * *

మెల్లగా మలుపు తిరుగుతున్న మాణిక్యాలరావుని, స్పీడ్‌గా సైకిలు మీద వస్తున్న పాపారావు "గురో తెలుగు సినిమా వచ్చింది గురో !" అని కేకేసాడు.

కేక విని మాణిక్యాలరావు అదిరిపడ్డాడో లేక, తెలుగు సినిమా మీద మోజు పడ్డాడో తెలియదు కాని, మొత్తం మీద బేలన్స్ తప్పిపడ్డాడు.

పాపారావు పరుగెత్తుకొచ్చి జబ్బపట్టుకుని లేవదీసి, "దెబ్బలు తగిలాయా ?" అన్నాడు.

"వాల్లే వెధవ పలకరింపులు నువ్వూను." అని కస్సుమన్నాడు మాణిక్యాలరావు.

"అది కాదు గురూ ! మన సినిమా వచ్చిందని చెపుదామని." అన్నాడు.

ఆవిధంగా హుషారుగా ఈలేసుకుంటూ పాపారావు సైకిలు టైర్లు అరిగేదాకా తెలుసున్న వాళ్లకు, తెలియని వాళ్లకు, తెలుగు వాళ్లకు, తెలుగొచ్చినా తెలుగు మాట్లాడని వాళ్లకు, తెలుగు వాళ్లమని చెప్పుకోడానికి సిగ్గుపడే వాళ్లకూ, అందరికీ చెప్పాడు.

* * *

ఆ రోజు—

పాపారావు మిత్ర బృందం సిటీ బస్సు యెక్కి అప్సర వైపు పయనించ సాగారు. అనుకోకుండా కొందర్ని అదృష్టం వరిస్తుంది. పాపారావు పక్కన ఉన్న ఖాళీసీట్లో, పంజాబీ దుస్తుల్లో ఒక సన్నటి, మన్నటి అమ్మాయి కూర్చుంది. తుళ్ళుపడ్డారు మిత్ర బృందంలో ఎవరో.

"ఛాన్సు కొట్టావుగురూ !"

"ఒరేయ్ కొంచెం నేను ఆ సీటు వాకివ్వరా ?"

"చిలక బాగుందే !"

"ఎక్కడ పట్టావోయ్ పాపారావ్ ?"

"ప్రయర్ ఎప్పాయింట్‌మెంటా గురూ ?"

"తెలుగుసినిమాకి తీసుకు వెళుతున్నావా గురూ?"

"పాపారావు—పక్కన అమ్మాయి. జంటబాగుంది కదరా ?"

"ఏడిశావ్ ఆ అమ్మాయి నా పక్కన వుంటే మరీ బావుంటుందిరా !"

"అసూయవు వెధవల్లారా ! అల్లరి చేయకండి. పిట్ట పారిపోగలదు." అన్నాడు పాపారావు.

ఫక్కున నవ్వారు అందులో వున్న ప్రవాసాంధ్రు లందరు.

"మిష్టర్ ! ఒళ్ళు దగ్గర పెట్టుకుని, మాట్లాడు. పళ్ళూడగలవు." అని ఆ చిలక, స్టాపు వస్తే దిగి వెళ్లిపోయింది.

పాపారావుకి కళ్ళు తిరిగినవి.

"తెలుగులోనే తిట్టిందా గురూ?" సందేహం వచ్చింది మిత్ర బృందంలో ఒకరికి.

యింతలో ఒక నడి వయస్కురాలు, ముడి సవర జేసుకుంటూ లేచి "అవును నాయనా స్వచ్ఛమైన తెలుగులోనే తిట్టి వెళ్లింది. యింకా నయం. అమ్మాయి మంచిది కాబట్టి సరిపోయింది." అని పాపారావు దగ్గర కెళ్ళి "చూడు బాబూ యిక్కడ తెలుగువాళ్ళు రెండు వేల పై చిలుకు వున్నారు. కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడటం నేర్చుకో. నీ కోసమే చెపుతున్నానుబాబూ. కాలుకో, చేయికో నష్టం వస్తే కష్టం బాబూ" అని తనూ దిగి పోయింది.

దాంతో మొహాలు వేలాడేసిన మిత్ర బృందం సినిమా టాకీసుకి వచ్చే సరికి హాలు ముందు ఎవరూ లేరు.

"బిగినయిందేమో గురూ" అని కంగారుగా పాపారావు వెళ్లేసరికి—

"అనివార్య కారణాల వల్ల యీ రోజు తెలుగు సినిమా వేయనందుకు చింతిస్తున్నాము"

అని యింగ్లీషులో బోర్డు వుంది. అది చూసి మిత్ర బృందం పాపారావుని పట్టుకోబోతుంటే పారిపోయాడు.

* * *

మర్నాడు నాకు కనపడి, "సారీ గురూ! మిమ్మల్నందర్నీ శ్రమ పెట్టాను. అయినా వాళ్ళెవ్వం

కావడం లేదు. హాలువాడు తెలుగు సినిమా ఎందుకు వేయలేదంటావు? మనమంటే సినిమా వాడికి అలుసయి పోయిందా గురూ?" అని అన్నప్పుడు నాకు పాపారావు మీద బోలెడంత జాలి కలిగింది

[ముగింపు 15వ పేజీలో

## సోమెటకల్సా-సాంతిటికల్సా - (ముగింపు)

కండ బల ప్రదర్శనలు చండ ప్రచండంగా చేసెయ్యగలవు
ఎన్నికల విజయాల తర్వాత ఏకులు మేకులవుతాయి
పబ్బం గడిచిన మర్నాడు లోకులు మేకలవుతారు
కనకపు సింహాసనాలపై గ్రామ సింహ స్వప్నాలు
గలాభాలు సృష్టించినా గాభరాలు పెట్టవు
అవధాన కవనాల నవకాయ పిండివంటలు
అమాయక మధ్యతరగతి విస్తర్లలో వడ్డించేస్తే
అయిదేళ్ళపాటు మృష్టాన్న భోజనాలు ఆరగించినట్టుంటుందేమో
అసంతృప్తికరమైన అనుమానాల పెనుభూతాలు కాలు కదపవేమో
మట్టి దుస్తుల్లో వున్న ఉద్రిక్త పదజాలాన్ని
పేట్టీ కవితా వస్తువులలో వాడి సరఫరా చేస్తే
కార్మిక శక్తుల చేతిలో పెట్టని కర్రా విరగదు
పాలక వర్గాల బుట్టలో పెట్టిన పామూ చావదు
రాఘవా స్వస్తి, రావణా స్వస్తి సదస్యం పద్యాల పేజనులో
రక్తికట్టే రస్తాలీ కదళీ పాక గీతాలే కావాలంట
ఊసరవెల్లి ఊహల పోసుకోలు పాట
ఆశయాలు తూచేందుకు కాలేదు ధర్మకాటా
ఉత్తుత్తి కవిత్వాలకు టాటా
ఉత్తేజకరమైన భావికి బాట
ప్రజా కవితకే వుంటుంది సజావైన ప్రయోజనం
మజా కవితకు నిజానికి గమ్యం ఎడం ఒక యోజనం

## అమెరికాలో మననవ్వులు - జోకులు

1

ఒక సభలో మంత్రిగారు చదివిందే చదువుతున్నారు. ఇదేమిటండీ అంటే ఆయన సెక్రటరీ —

"ఆ పొరపడి!! నేను యిచ్చిన (1+3) కాపీలు ఆయన చదువుతున్నారు. తెలియదు కదా... మరి...."

2

బాబు, ప్రసాదు తమ తమ భార్యల ఆవాతనం గూర్చి యిలా చెప్పుకుంటున్నారు.

బాబు: మా ఆవిడ చాలా ఆదా చేస్తుంది... ఎలా అంటే; తన జాకెట్టు గుడ్డ లోంచి తన జాకెట్టు నా డ్రాయరు కుట్టుతుంది...!!!

ప్రసాదు: ఓ, అంతేనా?? మా ఆవిడవ్వతే నా డ్రాయరు గుడ్డలోంచి రెండూ కుట్టుతుంది. తెలుసా!!!

3

సెక్రటరీ: (మంత్రిగారితో):- SIR, మీరు ఆ పిచ్చి ఆసుపత్రి సూపరింటెండెంట్ మంచివాడు అయినా పనిలోంచి తీసేశారు. మరి ఆ జెనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ పనిమంతుడు కాకపోయినా ప్రమోషన్ యిచ్చారు... ఎందుకండీ?

మంత్రి:- ఓరినయ్యా! ఆ పిచ్చి ఆసుపత్రి సూపరింటెండెంటు మెటర్నిటీ వార్డు పెట్టలేదు.. అందుకని!!

— మానికొండ చలపతి
Flushing, New YORK.

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

Office Hours By Appointment

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

WITH BEST COMPLIMENTS FROM

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

(718) 622-4300

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

# *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

# కంసుడి సమ్మె - సీ యస్ మురళి

CLAREMONT, CA



కంసుడు సమ్మె చేస్తున్నాడు. మూడు రోజులనుండి నిరాహారాలు మానేశాట్ట. అయినా పిల్లవాడు మంచులో తడిసిన పువ్వులా నవనవలాడు తున్నాట్ట. 'నీకు పిల్లాడు కాదమ్మా. ఆ శ్రీకృష్ణ భగవానుడే కంసుడై పుట్టాడ'న్నమాట. యిదుగు పొదుగునోట్లోనానిపోతోంది నువ్వుగింజలాగా.

శంకర్రావు యింటిముందు బోలెడు జనం పోగవుతున్నారు. పగలంతా ఖాళీ వుండటంలేదు.

"ఎందుకు చేస్తున్నాట్ట?"

"తెలీదు."

"ఏమిస్తే మానతాట్ట?"

"తెలీదు."

"దగ్గరికి వెళ్ళకండి. విసుక్కుంటున్నాడు."

ఇలాంటి మాటలే వినపడుతున్నాయి అందరినోటా.

చిట్టి ఒక్క తిమ్మాత్రమే దగ్గర కెళ్తుంది. మిగిలిన వాళ్ళేవ రొచ్చినా దూరంగానే వుండిపోతున్నారు.

క్లాసు పుస్తకంలో వున్న గాంధీతాత బొమ్మ చింపి ముందు పెట్టు కున్నాడు కంసుడు. తదేకంగా ఆయనకేసి చూస్తుంటాడు అప్పుడప్పుడు.

* * *

ఇరవై నాలుగు సంవత్సరాలక్రితం ఓ రాత్రి మూడుగంటలవేళ పోనీ తెల్లవారగట్ల మూడుగంటలవేళ ఓ సుబ్బారాయుడుగారి పెళ్ళాం మాలక్ష్మమ్మ ఓ అమ్మాయిని కన్నది. ఆ అమ్మాయి ఎదిగి ఎదిగి ఓ శంక ర్రావుకి పెళ్ళామై ఆరు సంవత్సరాలక్రితం ఓ బుర్రసన్నాసిని నేలమీదకు తెచ్చింది.

మా లక్ష్మమ్మ కన్నపిల్ల సరోజ.

శంకర్రావు పెళ్ళిచూపుల కెళ్ళినప్పుడు వొరగా, సిగ్గుగా, కంగా రుగా ఉన్న సరోజను చూసినప్పుడు ఎర్రంచు ఆకుపచ్చ చీరకుచ్చిళ్ళు తొలగించుకుని తొంగిచూస్తున్న రెండు మెత్తని తెల్లనిపాదాలు కన్పించి నప్పుడు అవోక్కసారి తనతో నడిస్తే బాగుండునని పించింది. మరోసారి ధైర్యంగా చూసేసరికి వాలెడేసికళ్ళు సగంరెప్పలు వాల్చుకుని ముక్కు పెంక చూడటున్నట్లుంటే సరేనని ఒటుదూకాడు. సగం పైగా అందం నేనేనని బడాయిచేస్తూ కన్పించిందది. ఎవరో కితకితలు పెట్టేరు కాబోలు. కమలాఫలం తొనలాంటి పెదాలవెనక ముద్దులు మూటగట్టే పలువరస నవ్వింది. అమ్మాయిది పచ్చగా పనసపండు ఛాయ. గుండ్రంగా బొమ్మగా గుమ్మడి పండులాకాక, నాజుగ్గా తీగలా అజంతాబొమ్మ ఆశ్చర్యపడేలా ఉంది. ఇంత అందమైన పిల్ల నామెళ్ళో తాళికడుండా అని కంగారుపడి, వివాహపర్యంతం శంకర్రావు ఆ రోజున. ఆ అమ్మాయి పెళ్ళాం అయితే అదివరకటి అరుణని, కమలని, లక్ష్మిని, ఎటపెటరాలని మర్చిపోయి నువ్వేం అడిగితే అవి యిస్తానని వెంకటేశ్వర స్వామికి ప్రామిస్ చేశాడనికూడా చెప్తుంటారు. ఆయనకి మాటలురావు కనక సరిపోయింది. లేకపోతే సరోజ శంకర్రావుకు దక్కేదికాదు.

శంకర్రావూ చూడచక్కని పిల్లవాడే! వామనఛాయన్న మాటే గాని చేయెత్తుమనిషి. కళ్ళలో సైరుహీరో వెలుగుంది. అదృష్టం బాగుండి కాబోలు బి. ఏ. పూర్తి చెయ్యకుండానే బాంకులోచేరి నాల్గుచందలు తెచ్చు కుంటూ వుంటున్నాడు. సరోజకి శంకర్రావంటే ఇష్టం. శంకర్రావుకి జుట్టు నుదుటిమీద పడుండట.... అంతే కాకుండా నల్లగా కాటుకలా మెత్తగా వెల్వెట్‌లా ఉంటుందని మురిసిపోతుంది. అదీ చాలక అమృతం లాంటి మనసుందనికూడా చెప్తుంది అడిగితే.

శంకర్రావుకి సరోజా - సరోజకి శంకర్రావూ అంటే యిష్టం.

మరి సరోజ కంసుడ్ని కన్నది. పాపం. మొగుడూ పెళ్ళాం కలిసి వాడికి ముద్దుగా 'కృష్ణా.' అని పేరుపెట్టారు. వాడిచేష్టలు మరీ కృష్ణుడి చేష్టలగా వుండటంతో చుట్టుప్రక్కలవాళ్ళు విసుగెత్తి రాక్షసు డన్నారు. పోనీ అబ్బాయికి దిష్టన్నా తగలకుండా వుంటుందీ 'కంసు'డని పిలుపండమ్మా అని సలహా యిచ్చింది కుర్రసన్నాసిచేత రోజూ ఓసారన్నా గుద్దులు తినకుండా వుండని కుళలం వదినగారు. కంసుడి కధలు చాలానే వున్నాయి. చాలానే వుంటాయి. నెమ్మదిగా చెప్పుకో వచ్చు.

కంసుడికి వాళ్ళమ్మరంగే వచ్చింది. వాళ్ళనాన్న జుట్టులాగే కాటుకలా వెల్వెట్‌లా వుంటుంది. నుదురుకు అంటుతూ తలవెనుకనుంచి ముందుకి దువ్వినట్టుండే రోమను రాకుమారుడి మొహంలా వుంటుంది. చురుకైన కళ్ళు - కొంచెం చిన్నవొచ్చాయి. ఎక్కడ్నుంచో....చివర్లో కొంచెం పైకి తిరిగినట్టుండే ముక్కూ - చాలా కొట్టొచ్చినట్లు కన్పించే పిల్లడు. బలంగా జాంపండులా వుంటాడు. వాళ్ళ నాన్నందుకనే వాణ్ని 'ఒరే జామపండూ!' అంటాడు కొంచెం ధైర్యం పుంజుకున్నప్పుడూ - వాడు మంచి మూడులో వున్నప్పుడూ.

ఈ కథాకాలంనాటికి.... జూన్‌నెల 16 వ తారీకు 1968 వ సంవ త్సరంలో సాయంకాలం. ఎండ మాంచి ప్రచండంగా వుంది. సూర్యుడు మావోసేటుంగ్‌లా మండిపడుతూంటాడు పగలంతా. బాగా సాయంకాలం అయినా వేడి పూర్తిగా తగ్గలేదు. వెచ్చగా, ఉక్కపోతగావుంది వాతావరణం. శంకర్రావు యింటిముందు కొబ్బరిచెట్టు నీడపొడుగై పొడుగు పొడుగై పక్కగదిదాకా సాగివచ్చింది. 'కృష్ణుడేడీ.' అనుకుంటూ వీధిలోకి వచ్చిన సరోజకు ఊసూరు మంటూ స్కూటర్ మీద కూర్చున్న శంకర్రావు కన్పించాడు. చొక్కా బొత్తాలు సగందాకా యిప్పేసినే వున్నాయి. పాంటులోపల వేసిన చొక్కా పైకూలు వదులుగా బయట కొచ్చింది. గాలిపోయిన బుడగలాగా. నుదుటిమీద చెమటబిందువులు ప్లాస్టిక్ గుడ్డమీద పడినట్లు మెరుస్తున్నాయి.

"సరోజా." అన్నారు నీరసంగా శంకర్రావు.

"సరోజా." అన్నారు బలం పుంజుకుని - "కృష్ణ లేనట్టున్నాడే."

"ఏం?" అన్నట్లు కళ్ళు పెద్దవి చేసింది ఆవిడ.

"ఇటురా."

బంగారు పాదాలు స్కూటరువైపు నడిచాయి. స్కూటరు దిగి ఆవిడ భుజంమీద చెయ్యివేసి మూడొంతులు బరువు అక్కడపారేసి 'లోపలికినడు' అన్నాడు శంకర్రావు. కొబ్బరిచెట్టు పక్కన మందారచెట్టు. గన్నేరుచెట్టూ పెద్ద గుబురుగా వుంటాయి నేలదాకా కొమ్మలొచ్చి. ఆ కొమ్మలకింద కూర్చుని ఓ బొద్దుకుర్రాడు మాంచి ఆలోచనలో వున్నాడు. అతగాడే కంసుడు. శంకర్రావు కొడుకు కంసుడు. మందార చెట్టుమీదకు పాకుతున్న చీమల విన్యాసాలు చూస్తున్నట్లున్నాడు బహుశః.

"సర్....జా" అన్న అపసవ్యపు పిలుపు వినబడి చిరాగ్గా 'ఈ నాన్నగారికి బొత్తిగా తెలుగురాదు' అనుకున్నాడు. రెండు చిన్న కళ్ళూ స్కూటర్‌వేపు కదిలాయి. అక్కడి పరిస్థితుల్లో 'డేంజర్' ఎక్కు వైనట్లు అనిపించడంవల్ల అవి పెద్దవయ్యాయి. కంసుడు చూపువేలు ఆలోచిస్తూ ముక్కుకిందకి వెళ్ళింది.

"నాన్నగారు అలామాన్తారేం అమ్మకేసి - అదేదో సినిమాలో ఆ పొడుగాటి కుర్రాడిలాగా.... అమ్మ అలా ముసిముసి పోతుందే.... ఇదేదో చాలాకాలం పోతుం" దనిపించింది కంసుడికి.

అంతలోనే వాడికి వీపుమీద ఎవరో చరిచిన ట్లయ్యింది. నాన్నగారు అమ్మ భుజంమీద చెయ్యేసి.... ముక్కుకింద వేలు ఈ లోపలనోట్లో పళ్ళమధ్య కెళ్ళింది. అది గట్టిగా వత్తాయిదాన్ని. 'వెధవపళ్ళు, వెధవ వేలు' అంటూ విసుక్కుని బయట తీసిపడేశాడు దాన్ని. ఈ లోపల హీరో హీరోయిన్ని తీసుకు లోపల కెళ్ళిపోయాడు. గుబ్బుగా చెట్లమధ్య నుంచి బయట కొచ్చాడు కంసుడు.

వాళ్ళింట్లో మధ్య నడవావుంది. ఆ నడవాకి యిటునుండి అటు వరకు పైన ఒక అటకలాంటిది వుంది. ఆ అటకమీద పెట్టెలూ, బట్టల బుట్ట.... అలాంటి సామాను చక్కగా అమర్చి వుంటుంది అది మీద కెక్కితే పడగ్గదిచాలామటుకుకనిపిస్తుంది. పెరట్లోనూతివరకూ, వంటింట్లో దేముడి గూడువరకూ, వీధిలో గేటుదగ్గర కొంతభాగమూ చూడొచ్చు. ఇవన్నీ ఆ ఆ వైపుల వెంటిలేటర్లద్వారా కనపడేవోట్లు.... అటక ఎక్కేందుకు మెట్లలాంటి వున్నాయి.

కంసుడు అర్జెంటుగా నడవా వరకూ వెళ్ళాడు. అక్కడ వాడికి పెద్దాళ్ళిద్దరూ కన్పించలేదు. అటక ఎక్కి పెట్టెల వెనకాల ఒదిగి కూర్చుని కళ్ళు వీలయినంత పెద్దవిచేసి చూస్తున్నాడు. వాడిదగ్గర ఒక వింతరకం ఆయుధంవుంది. అది స్వయంగా తయారుచేసుకున్నది. దాని పేరు 'కంసూట్'. ఎంతో క్లిష్టపరిస్థితుల్లోతప్ప దాన్ని వాడడు కంసుడు. దానికంటే తక్కువరకం ఆయుధాలు అనేకం వాడకంలో వుంటూంటాయి సాధారణంగా - బిల్లమ్ములు, రాకెట్లు, గులకరాళ్ళు....వగైరా....వగైరా... వాడి 'కంసూట్'తో పదిహేను గజాలవరకూ యుద్ధం సాగించొచ్చు. 'కంసూట్' యించుమించు పిల్లన గ్రోవిలా వుంటుంది. ఒకవైపు బిరడా పెట్టి అందులో ఒక కన్నంచేసి బలమైన రబ్బరుతాడు దూర్చాడు. బిరడా బయట చిన్న సోడామూతకు కన్నంపెట్టి రబ్బరు ఊడిపోకుండా ముడి వేశాడు పెద్దగా! ముందువైపు పైన ఒక కన్నంచేశాడు. ఆ కన్నానికి కొద్దిగా వెనకాల ఒక రేకుబిళ్ళ వుంటుంది. ఆ బిళ్లకు వెనకవైపు ముందు చెప్పిన రబ్బరు ముడేశాడు. రెండవ వైపు మరొక రబ్బరు బిగుసుగాకట్టి ముందువైపు కన్నంలోంచి బయటికి తీసి వెనక రబ్బరుతో కట్టేశాడు. ఆయుధం ముందువైపు నయాపైసా అంతసందు మిగిల్చాడు. కొసగా!

అయినా ఆ రోజు ఆంధ్రదేశానికి వేలమైళ్ళ దూరంగా తెలుగు సినిమా ఎందుకు ఆడ లేదు?

నిజం చెప్పనా? చెపితే మీరు నమ్మక పోవచ్చు. కొన్ని నిజాలు వినడానికి సొంపుగా వుండవు. నమ్మ డానికి అసలే బావుండవు.

ప్రవాసంలో వున్న "ఆంధ్ర కళా సంస్థలు"లోని రాజకీయాలే కారణం. ఈ సంస్థలు కళాకు తల్లికి సేవ చేయక పోయినా, సీట్ల పేక సేవకే అంకితమై పోయాయి.

తమ వాళ్ళకెపుడూ సహాయం చేసుకునే సంకుచిత బుద్ధి ఆంధ్రులకు ఎపుడూ లేనట్టే వారి కళా సమితి కూడా ఆంధ్రులకు ఏమీ చేయకపోయినా పూల్లో వాళ్ళకు చాలా ఉపకారం చేసిపెట్టింది.

సమితి పెట్టక మునుపు పూల్లో పేకాడే వాళ్ళ సంఖ్య వేళ్ల మీద లెక్క పెట్టేవారు. కాని యిప్పుడు పేకాటకు అల్ కౌంటే!

వచ్చిన వెంటనే ప్రెసిడెంటుగారు యింటికి పట్టుకెళ్లి చింపుకొచ్చిన సినిమా రంగాలలో, సెక్ర టరీగారి చంటోడు చింపేసిన చందమామలో, సెంక్రితం వచ్చిన దిన పత్రికలో, దయామయు లైన మెంబర్లు తిరిగి తీసుకొచ్చి యిచ్చిన అట్ట లూడి పోయిన పుస్తకాలలో, సాహితీ సేవ కూడా చేస్తుంది.

తెలుగు సమితి కదా అని అందరూ తెలుగు మాట్లాడుకుంటారని అనుకునేరు. తెలిసిరక్కున సాహావు, మరో యిద్దరు ముగ్గురు తప్ప మిగతా వాళ్లంతా యింగ్లీషులోనే మాట్లాడుకుంటారు.

ఇహ పాలిటిక్స్ అంటారా? అడక్కండి! ఆంధ్ర ప్రదేశ్‌లోని జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమి తులు చాలా నయం అనిపిస్తుంది!

కొత్తమొహం ఎప్పుడైనా అడుగు పెడితే "మన యింటి పేరు ఏమిటి?" అని అడుగుతారు. తెలిస్తైన వాళ్ల అతితెలివినా "కులాలు" నిర్ణయించేది ఈ ప్రశ్నతోనే.

సమితికి ఫ్యాక్టరీ వాళ్లు ఇచ్చింది రెండు చిన్న గదులున్న క్వార్టరయినా, ఒక గదిలో అధికార వర్గీ యులు, మరో గదిలో అసమ్మతి వర్గీయులు పేకాడటం రివాజు.

ఆ రెండు గ్రూపులు ఎప్పుడూ ముష్టి యుద్ధానికి తలపడకుండా ఉండేటట్లు కాపోలు మధ్య నున్న తలుపు ఎప్పుడూ మూసే వుంటుంది.

నోరు లేని పెద్ద మనిషిని ప్రెసిడెంటుగాను, అప్పులెక్కువగా వున్న వాణ్ణి ట్రెజరర్‌గాను, తెలుగు రాని వాణ్ణి సెక్రటరీగాను ఎన్నుకోవడం కద్దు.

ఎలక్షన్ల ముందు అధికారంలోని పార్టీ ఎన్నో వాటికి ప్రారంభోత్సవములు చేసినట్లుగానే, ఎలక్ష న్లు వస్తున్నాయి కదా అని సమితిలోని అధికార వర్గీయులు తెలుగు సినిమా ఒకటి తెప్పించి, ప్రవాసాంధ్రుల్ని మెప్పించి, మరో యేడాది పాటు అధికారములో వుండాలని ఉబలాటపడ్డారు.

కాని అసమ్మతి వర్గీయులు ఆ విషయం ముందుగానే పసిగట్టి తెలుగు సినిమా ఆ వూరికి రాకుండా గట్టి ప్రయత్నాలు చేశారు.

"ఫిలిం బాక్సు" ఆ రోజుకి ఆ వూరికి రాకుండా రైల్వేలో పన్జేసే ఒకానొక రామారావుగారు సాయపడితే—

ఆర్. ఆర్. సకాలంలో హాలు వాడికి అందకుండా పోస్టల్‌లో పన్జేసే ఒకానొక వెంకట్రావుగారు చేత నయిన విధంగా తోటి ప్రవాసాంధ్రులకు సేవ చేశాడు.—"అయ్యా అదీ గోడు"

అడులో వాడే మెంతుగుండ్లు రెండు ఏకాలు. పల్చని కాగితంలో కారం (గుంటూరు కారం అయితే మరీ మంచిది. శ్రేష్టమూను) గానీ, దూలగొండాకు పొడిగాని గట్టిపొట్లం - కుంకుడు గింజంత - ముందుపైపు కన్నంలోంచి 'కంసూట్'లో వేస్తాడు. దీళ్ళ వెనక్కి బలంగా లాగి, కారం అయితే శత్రువు మొహంమీదికి, దూలగొండాకు అయితే మెడమీదికి గురిచూసి విడిచిపెడ్తాడు. శత్రువుని చేరేసరికి పొట్లం వదులై మందు ఆయా ప్రాంతాలమీదపడి కన్నీళ్ళూ, ముక్కునీళ్లూ, కేకలూ పెడబొబ్బలూ లాంటి విన్యాసాలకు ప్రారంభం పలుకుతుంది. అదికాకుండా పల్లేరు కాయలు కూడా వాడుతుంటాడు దానితో. పల్లేరుకాయలైతే కాలి ఎముకల మీదికి గురిచేస్తాడు. కంసుడు. ఈ ఆయుధంమీద సుమారు రెండునెల్లకాలం ఖర్చుపెట్టాడని వాళమ్మ నాతో స్వయంగా చెప్పింది. (కంసుడి యిల్లు మా యింటికి మూడిళ్ళవతల మాత్రమే వుంది.) యీ "కంసూట్" కేవలం దుష్టశిక్షణకోసం మాత్రమే వాడుతాడు కంసుడు. ఇక్కడ కంసుడిట్లా వుండగా....

నూతి దగ్గర....

"కృష్ణుడు లేనట్టున్నాడే!" అన్నాడు మళ్ళీ శంకర్రావు.

"లేడండీ! గంటసేపట్నుంచి చూస్తున్నాను - చేగోడీలు పెట్టాలని. ఎక్కడా కన్పించలేదు." అంది సరోజ

"ఓ చేదెడు నీళ్ళు తోడు సరోజా!"

సరోజ నూతిలో చేద వేసింది.

"ఉండుసరోజా!అలాగేవుండు...నువ్విప్పుడెలాఉన్నావోతెలుసా?"

"ఎలా ఉన్నానేవిఁటి?" గోముగా అడిగింది సరోజ.

"భగీరథుడు నేలమీదకు తీసుకొచ్చిన గంగ ఉరుకులెత్తేటపుడు పుట్టిన నురగలా ఉన్నావు. పచ్చని యీ నీరెండలో పచ్చగన్నేరు పూదండలా ఉన్నావు."

"బాగుంది.అన్నీచూసినట్లు మాట్లాడుతున్నారు. మొహంకడగండి. గలగలా నవ్వింది సరోజ.

"సరూ.... సరూ...."

"అబ్బ! ఏమిటి శంకర్రావుగారూ ఈ అల్లరి...." చేతులు చెంగుకు తుడుచుకుంటూ వంటింట్లోకి వెళ్ళబోయింది సరోజ.

"ఇదుగో అమ్మాయ్.... నీ కాలికెంత బురదయిందో చూడు." అంటూ దగ్గర కొచ్చాడు శంకర్రావు.

"అదుగో కృష్ణుడొచ్చాడండీ!"

ప్రక్కలో బాంబు పడినట్లయింది శంకర్రావుకి.... గబగబా సబ్బు తీసుకుని మొహం పరపరా తోమేశాడు.

"నా పిచ్చి శంకరం" అనుకుంటూ వంటింటి గుమ్మం నుంచి వెక్కిరించింది సరోజ.

పది నిమిషాల వరకూ అలా తోముతూనే ఉన్నాడు శంకర్రావు. పదకొండోనిమిషానికిమరకంక సబ్బు దొరకలేదు....అసలేఅయిపోవచ్చింది.

కాఫీగ్లాసో చేత్తో, దువ్వెనో చేత్తో పట్టుకొని గుమ్మం దగ్గర నిలబడింది సరోజ. మొహం తుడుచుకుంటూ వచ్చాడు శంకర్రావు. గలగలమంది సరోజ. విలవిలలాడాడు శంకర్రావు.

ఓ చుక్క కాఫీ సేవించాడు శంకర్రావు.

"అమృతంలావుంది సరూ.... కాస్త తాగిచూడు."

సరోజ ఓమారూ, శంకర్రావు ఓమారూ కాఫీతాగడంపూర్తయింది.

"ఈ రోజు సాయంకాలం చాలా బావుంది కదమ్మాయ్" పడగ్గది వేపు వెళ్తూ అన్నాడు శంకర్రావు.

"ఏం చేద్దాం చెప్పండి?" అతని వెనకే అడుగేస్తూ అంది సరోజ.

"కృష్ణుడు యింట్లో లేడు కదూ సరోజా!"

"లేడనే అనుకోవాలి మరి!"

"ఆ తలుపు దగ్గరగా వెయ్యరాదూ!"

"ఎందుకులెస్తురూ...."తలుపుదగ్గరగావేసి గడియలాగింది సరోజ.

"సరోజా.... నువ్వెంత బాగున్నావో తెలుసా!"

"తెలుసు..."

కంసుడికి యిదంతా కన్పిస్తూనే వుంది. మాటలుమాత్రం వినిపించటంలేదు, "ఏమిటో యీ కుట్ర నామీద" అనుకున్నాడొకసారి.

"ఏం తెలుసు.... సరోజా?"

"నేను అజంతా బొమ్మకి అమ్మమ్మలా ఉన్నానంటారు...."

"కాదు! మనవరాల్లా ఉన్నావు."

"సరోజా! నీ పెళ్ళిచూపుల కొచ్చినప్పుడు ఓ గమ్మత్తుజరిగింది. చెప్పనా?"

"నే చెప్తాను.... వినండి!...."

బుద్ధిగా వినసాగాడు శంకరం.

"మీరు సాయంత్రం షికారు కెళ్ళినపుడు.... మీకు కందిచేను దగ్గర పెసర గింజలాంటి చిన్నదీ, శనగ గింజలాంటి చిన్నవాడూ కనిచారు... చిన్నది మోకాళ్ళ పైకి చీర గోచీకట్టు కట్టి నెత్తిమీద పచ్చగడ్డి మూట పెట్టుకు నిలబడింది. ఆపటా చిన్నవాడు అన్నాడు కదా.... "ఒసేవ్ పెడే, పెడీ... అదాటున నే గుర్తొస్తే ఏం చేతవ్ చెప్పే!" - 'సన్నబియ్యం కూట్లోకి ఉల్లిపాయ పులుసు జేసి సేనిగట్టుమీద కొచ్చి పెట్టనక, పుట్టనక ఎతికి సెయ్యట్టుకుంటే నోరటమంట మావా! ఎందుకడిగినావ్ సెప్పు మావా!" 'కాదులేమే.'

"చూడు సరోజా.... కాలం వృధా అయిపోతోందిగానీ...." అంటూ అద్దం తగిలాడు శంకర్రావు.

"కృష్ణుడెలాగా ఇంట్లో లేడు కనక అలా షికారు పోయొద్దాం ఓ గంటసేపు. బట్టలు మార్చుకో దలిస్తే మార్చుకో!"

"సరోజా! అర్జంటు.... ఈ లోపల కొంచెం పనుంది...."

"వ్యవహారం ముదురుతోంది" అనుకున్నాడు కంసుడు.

శంకర్రావు సరోజకి దగ్గరిగా, చాలా దగ్గరగా వచ్చేశాడు. రెండు చేతులూ భుజాలమీద వేసేశాడు. సరోజ నవ్వుతోంది.... మెడ నిమురుతున్నాడు వేళ్ళతో నెమ్మదిగా...., ఇద్దరి మొహాలూ దగ్గర కొచ్చేశాయి. కంసుడుఆత్రంగా చూస్తున్నాడు.'ఛ!....నాన్నగారుఅమ్మ పెదాలుకొరుకుతున్నారు. అమ్మ అరవదే .... తిరిగి కొరుకుతుందా.... ఛ! ఎంగిలి మనుషులు....' కంసుడికి కోపం వచ్చింది. చూసింది చాల్లే అనుకున్నట్లు గబగబా లేచి కిందికిదిగొచ్చాడు.గుమ్మం ముందు అసహనంగానిలబడ్డాడు.

ఆ మధ్య సరోజ ఓ సారి కంసుడికి కొ రలాగా, చాక్లేటిసి 'జాంపండే' అంటూ ముద్దెట్టుకుంటే దూరంగావెళ్ళి నిలబడి చెప్పాడు- ముద్దు ఖరీదు మూడు పైసలని. మరో ముద్దు పెట్టుకుని వాడికి ఐదు పైసలు యిచ్చింది సరోజ. 'అమ్మకసలు ఏం తెలీదు. నాకు ఎంగిళ్ళంటే యిష్టం లేదని తెల్సుకోదేం' అంటూ కోపం పడ్డాడు కంసుడు. వాడి మెదడు తీవ్రంగా ఆలోచించడం మొదలుపెట్టింది. మంచి అయిడియా మొలిచింది కాసేపట్లో.

తలుపులు తెరుచుకుని సరోజా శంకర్రావులు.... సరోజ భుజం మీద శంకర్రావు చెయ్యి.... చటుక్కున చూసి తల దించుకున్నాడు కంసుడు. కంసుడ్ని చూసి ఇద్దరూ అవాక్కై దూరంగా జరిగారు. 'నాన్నగారు ముసలివారై పోతున్నారు' అనుకున్నాడు కంసుడు. వాడి తాతగారు కర్రనానుకోడం చూశాడు వాడు.

సరోజ గదిలోకెళ్ళే ముందు తెల్లచీర. ఇప్పుడు ఎర్రచీర కట్టుకుని, నల్ల జాకెట్టు తొడుక్కుంది. ఈ మార్పు చూసి - మనస్సులో చిరాకుపడి తల పంకించాడు కంసుడు.

"ఎక్కడున్నావురా యింతవరకూ" అంటూ కొడుకు తలమీద చెయ్యి వెయ్యబోయింది ముందుగా తేరుకున్న సరోజ.

"జుట్టు రేగిపోతుందని తెలీదు కాబోలు" అన్నాడు బుంగమూతి పెట్టి కంసుడు.

చెయ్యి వెనక్కు లాక్కుంది సరోజ.

"నాన్నగారూ!" అంటూ హుంకరించాడు కంసుడు.

ఉలిక్కిపడ్డాడు శంకర్రావు.

"ఊఁ!" అన్నాడు ఏడుపు మొహంతో;

"నాకో అయిదు రూపాయిలు కావాలి...."

"ఎందుకురా?"

"ఎంతధైర్యం?" అని మనసులో చిరాకుపడ్డాడు కంసుడు.

"అర్జంటుగా తాతగారి ఊరువెళ్ళి ఆయన్ను తీసుకురావాలి"కంసుడి తీక్షణమైన మొహంచూసి ఫక్కుమన్నారు సరోజా, శంకర్రావూ....ఓక్షణం కళ్ళు మూశాడు కంసుడు.

"మీ నవ్వులయ్యాయా!" అన్నాడు కళ్ళుతెరిచి.

"తాతగారెందుకురా జాంపండూ!" అంది సరోజ.

"జాంపండుకాదు.... కృష్ణుడనో, కంసుడనో పిలు."

"అయిదు రూపాయలిస్తారా ఇవ్వరా?" మూడుసార్లు అడిగాడు.

శంకర్రావు యివ్వనన్నాడు.

'సరే వెళ్ళండి' అని విసవిసా నడిచి వీధరుగుమీద కూర్చుని ఆలోచిస్తున్నాడు తీవ్రంగా. 'అంత అయిడియా వేస్తే లాభంలేకపోయిందే' అనుకుంటున్నాడు.

సరోజా, శంకర్రావూ తలుపులు తాళంవేసుకుని బయటికెళ్ళడానికి సన్నాహాలు తున్నారు.

"షికారుకెళ్దాం వస్తావురా కృష్ణుడూ" అనడిగారు స్కూటరు మీద కూర్చుని.

"నేనురాను_మీరు వెళ్ళవచ్చు."అన్నాడు ఎదమొహంపెట్టిచిరాగ్గా.

నవ్వుకుంటూ తుర్రుమన్నారు స్కూటరు మీద వాళ్ళిద్దరూ; 'ఇక్కడేవుండు'అనిచెప్పికూడావెళ్ళారునవ్వులమధ్య కాస్తతెరిపిచేసుకుని.

'హుఁ!' అనుకున్నాడు కంసుడు. ఆలోచన చేస్తూ చేస్తూ ఇటూ అటూ చూస్తూ కూర్చున్నాడు.

మోకాళ్ళక్కొంచెం కిందగా ఉన్న పరికిణీ కట్టుకుని పువ్వుల జాకెట్టు తొడుక్కుని కాటుకకళ్ళు ఇటూ, అటూ సారిస్తూ ముద్దుగా నడిచి వస్తూన్న చిట్టి కన్పించింది కంసుడికి. చిట్టికీ వాడి వయసే వుంటుంది. కంసుడికోసమే బయలుదేరినట్టుంది. వాడ్ని చూడగానే అటొచ్చింది.

"ఆడుకుందాం రారా కంసుడూ!" అంది దగ్గరకొచ్చి

"ఇప్పుడాట లేవిటే" అంటూంటే దానిచేతిలో పెద్ద పొట్లం కన్పించింది వాడికి.

"నీకోసమే తెచ్చాన్రా కంసుడూ," అంటూ పొట్లం ఇప్పింది. దాంట్లో దోసెడు జంతికముక్కలూ, పెద్ద నిమ్మకాయంత మినపసున్ని వుండా వున్నాయి. వెంటనే వాటి నుద్ధరించడానికి పూనుకున్నాడు కంసుడు.

"ఒసే చిట్టీ ఎక్కడివే యివి?"

"ఓ.... ఇంకా చాలా వున్నాయి తెలుసా?.... పెద్ద గంపలో

# తెలుగు రుబాయీలు

- తిరుమల శ్రీనివాసాచార్య
HYDERABAD - INDIA

బ్రతుకంతా ఒకే తపం - పరహితం
పలుకంతా ఒకే వ్రతం - సూనృతం
ప్రభాకరా! నీకు రవికి ఉందొక బంధం
అక్షరాల నీ పేరు ప్రభా సమ్మితం.

*

తెలుగు భాష మొగ్గ దొడిగె నీ సాధనలో
తెలుగు చరిత పూలుపూచె నీ శోధనలో
తెలుగు కైత కొత్త కొత్త నెత్తావులను
పుక్కిలించె ప్రభాకరా! నీ బోధనలో.

నిన్ను గాంచి పులకించెను తాళపత్రజాలం
నిన్ను తాకి వికసించెను ప్రాజ్ఞన్నయకాలం
మట్టిని దాగిన మణులను ప్రభాకరా!
వెలికి తీసి పంచెను నీ జిజ్ఞాసాశీలం.

*

హేమగిరులు కదిలినవి నీ శిరస్సులో
హిమశిఖరులు కరిగినవి నీ మనస్సులో
ప్రభాకరా! ఓ మానవతా మూర్తీ!
ప్రజా రుజలు తొలగినవి నీ తపస్సులో.

*

కమలబంధు కిరణాలు పూచేదాక
కృష్ణానది కెరటాలు పొంగేదాక
ప్రభాకరా! నీ చరిత్ర నిత్య నవ్యమై
విభాసించు తెలుగుజాతి నిలిచేదాక.

*

మకరరాశి లోనికి అర్కుడు వచ్చె
మామగారి ఇంటిలోకి అల్లుడు వచ్చె
సంబరాలతో ఇల్లే పొంగులెత్తగా
కట్నాలను తలచి మామ నిలువున చచ్చె.

*

శ్రీమంతులు తమ ఇళ్ళను అద్దెకిచ్చిరి
మరికొందరు పుస్తకాల నద్దెకిచ్చిరి
రాజకీయమో! కాలవైపరీత్యమో!
ధీమంతులు తలలనే అద్దెకిచ్చిరి.

*

కొవ్వొత్తి కొరడాతో కొట్టేనా!
పూలతీగ కత్తి చేతపట్టేనా
ప్రేమ దైవమన్నమాట నిజం నిజం
మనిషిని చంపే మతాలు పుట్టేనా!

తెచ్చింది మా అమ్మ."

"మిఠాయివుండలు కూడా వున్నాయా?"

"ఓ ఉన్నాయి."

"అవెందుకు తేలేదు...." విసుక్కున్నాడు కంసుడు.

"మీ అమ్మతో మొన్న పెళ్ళికెళ్ళావు కదూ!" అన్నాడు కాసేపాగికళ్ళుమూసుకుని,"పెళ్ళివాళ్ళిచ్చివుంటారు."అనికూడాఅన్నాడు.

తనముందు కూర్చున్న జ్ఞానివేపు భక్తితో చూసింది చిట్టి.

తినడం పూర్తిచేసి, కుళాయిదగ్గర కెళ్ళి మంచినీళ్ళు తాగివచ్చాడు కంసుడు.

"ఆడుకోడానికి రారా కంసుడూ...." అంది మళ్ళీచిట్టి.

కంసుడు మాట్లాడలేదు.

"చిట్టీ! నువ్వు మంచిదానివి" అన్నాడు ఓ నిమిషం తర్వాత.

సిగ్గుపడింది చిట్టి.

"నీకు మాంచి మొగుడొస్తాడు" అన్నాడు దృఢ నమ్మకంతో.

"మొగుడంటే .... పెద్దగా మానాన్నలాగా. మీనాన్నలాగా వుంటాడు కదురా...."

"చిట్టీ! నీవన్నీ ఉత్త పాలపీకి ప్రశ్నలే... వేస్తే సిగరెట్ లాంటి ప్రశ్నలడగాలి.... తెలిసిందా?"

"తెలిసింది" అంది తలవంచుకుని చిట్టి.

"చిట్టీ.... సమ్మె చెయ్యాలనుకుంటున్నానే నేను...."

"సమ్మె అంటే ఏమిటని అడగబోయి తమాయించుకుంది చిట్టి.

"హాఁ!" అన్నాడు కంసుడు. అవలించకముందే పేగుల్లెక్క పెట్టాడు మరి.

"సమ్మె అంటే సత్యాగ్రహం అన్నమాట. గాంధీతాత మాట విన్నావుగా.... ఆయన అస్తమానూ చేసేవాట్ట. సత్యాగ్రహం చేసేటప్పుడు అన్నం తినరన్నమాట...."

"గాంధీతాతకస్తమానూ జొరం వచ్చేదన్నమాట...." అంది చిట్టి. తెలిసిందన్నట్లు కళ్ళు గుండ్రంగా తిప్పి.

"అబ్బబ్బ! అది లంఖణం అంటారు. ఇదివేరు. దీన్ని నిరశన వ్రతం అని కూడా అంటారు...."

"అంటే?"

"నీకు కోపం వచ్చిందనుకో...." అని పది నిమిషాలసేపు నిరశన వ్రతం గురించీ. వాళ్ళమ్మా నాన్నా చేసిన నేరం గురించీ, దానికివాడు ప్రతిఘటన తెలియబర్చ దల్చుకున్న విధానం తెలియజేశాడు. నిరశన వ్రతం చేస్తే చచ్చిపోతారని, అప్పుడు అల్లకల్లోలం జరుగుతుందనీ.... అంతవరకూ రాకుండా వ్రతం చేసేవాడి కోర్కెలు తీరుస్తారనీ ఘట్టిగా చెప్పాడు. ఆంధ్రరాష్ట్రం రావడానికి పొట్టిశ్రీరాములు చనిపోయిన వైనం కూడా తెలియచేశాడు.

"నువ్వు చచ్చిపోకురా కంసుడూ.... నేను మంచిదాన్ని కదురా.... నీతో ఎప్పుడూ దెబ్బలాడనురా!" అంది చిట్టి ఏడుపుమొహం వేసి.

ఆ తర్వాత చిట్టీ, వాడూ మరో పది నిమిషాలు మాట్లాడుకున్నారు. వాడికి చిటిపొద్దున్న ఎవరూ చూడకుండా గన్నేరుచెట్టు మొదట్లో మిఠాయి వుండలూ అవీ పొట్లం కట్టి తెచ్చిపెట్టే ఏర్పాటు జరిగింది వ్రతం జరిగినన్నాళ్ళూ అలా చేస్తానని మాట యిచ్చింది చిట్టి. మిఠాయి కాకపోతే.... ఏదో ఒకటి తెస్తానంది.

"ఆవకాయ ముక్కలు కడిగి తెస్తూండు" అన్నాడు కంసుడు చిట్టిని యింటిదగ్గర దిగపెట్టి వచ్చేముందు.

సరోజా, శంకర్రావూ వచ్చారు....

"నిద్రపోతున్నావా కృష్ణుడూ!" అన్నారు ఒక్క గొంతుకలో.... ముఖం మరోవైపు తిప్పుకున్నాడు కంసుడు.

లోపలికెళ్ళిపోయారు యిద్దరూ చిలకా గోరింకల్లా! లోపల పెద్ద శబ్దాల్లా వినిపించాయి.

'నవ్వుతున్నారు' అనుకున్నాడు కంసుడు.

ఓ గంట గడిచింది.... అక్కడే కూర్చున్నాడు కంసుడు.

చేతులు తుడుచుకుంటూ వాళ్ళమ్మ వచ్చింది.... "భోజనాలు చేశారన్నమాట" అనుకున్నాడు కంసుడు.

"కృష్ణుడూ! అన్నానికి రావురా?" అంది వాళ్ళమ్మ బుజ్జగింపుగా.

"నే నివ్వాళనుంచి అన్నం తినను" అన్నాడు ఘనంగా.

అరగంటసేపు అడిగింది వాళ్ళమ్మ.

అరగంటలో మూడే ముక్కలు చెప్పాడు....

'నా క్కోపం వచ్చింది!'

"మీరు చేసిన పని నచ్చలేదు!"

"నన్ను చిన్నవాణ్ణనుకోవద్దు" – అని.

మొదటి రెండు జవాబులూ ఎందుకు అన్న ప్రశ్నకి. చివరిది మా చిన్నవి కదూ, కన్నవికదూ అన్న అవమానాలకి.

సరోజ దాదాపు ఏడ్చినంత పని చేసినట్టుగా కంసుడు అనుకున్నాడు.... చివరికి విసుగెత్తి వెళ్ళిపోయింది. ఆ తర్వాత శంకర్రావు వచ్చాడు....శంకర్రావు పావుగంటలోనే విసుగెత్తిపోయాడు. వెళ్తూ వెళ్తూ కంసుడ్ని యింట్లోకి తీసికెళ్ళి పక్కమీద కూర్చోపెట్టాడు. 'పోనీ నిద్రపో' అని.... కంసుడు అభ్యంతరం చెప్పలేదు.

ఒకరోజు..రెండురోజులు..మూడురోజులు సాగిందికంసుడి నిరశవ్రతం.

సరోజ, శంకర్రావు కంగారుపడిపోతున్నారు.

చిటిమూలాన కంసుడికి ఏ లోటూ లేకుండానే సాగిపోతోంది. వీలు చూసుకుని మందార పొదలోకి వెళ్ళివస్తున్నాడు. 'నా వెనకాలే పొద దగ్గర కొస్తే నే చచ్చినంత ఒట్టు' అన్నాడు. వాళ్ళెదురుగుండా నీళ్ళు మాత్రమే ముట్టుకుంటున్నాడు.

సరోజ కళ్ళమ్మట నీళ్ళెట్టుకుంది.

శంకర్రావు ఆఫీసుకి సెలవు పెట్టుకున్నాడు. మూర్రోజుల గెడ్డం పెరిగింది. రెండ్రోజులున్నించి పక్కింట్లవాళ్ళు యిచ్చిన కాఫీమీదే వున్నారు చిలకా గోరింకా. ఒక్కసారిగూడా పడగ్గదివైపు వెళ్ళలేదు. నడవాలోనే వుంటున్నారు యిద్దరూ.... కంసుడు నడవా ముందున్న వీధి అరుగుమీద కూర్చుంటున్నాడు పగటిపూట.

"ఆ తల్లికీ తండ్రికీ రెండురోజులై నిద్రలేదమ్మా" అని బోలెడు జాలిపడుతున్నారు వచ్చినవాళ్ళంతా.

పగలు పన్నెండు గంటలైంది.

"ఇంకా చిట్టి రాలేదేం చెప్మా!" అనుకున్నాడు కంసుడు. పది కొండోసారి చెట్టు మొదట్లోకి వెళ్ళివచ్చాడు.

కడుపులో కాలుతోంది.

సహనం చచ్చిపోతోంది.

చిట్టి వచ్చింది....దాన్నందరూ చుట్టుముట్టారు.

"నువ్వన్నా చెప్పుతల్లీ....ఎందుకు కంసుడు యిలా అయ్యాడ"ని అడిగారు.

చిట్టి కళ్ళు మిటకరించింది. నోరు కదపలేదు. అలాగని కంసుడు చెప్పాడు దానికి.

"చిట్టీ!" అని పిల్చాడు కంసుడు.

అందరూ దూరంగా వెళ్ళారు.

నీరసంగా నడుస్తూ వచ్చింది చిట్టి.

"తెచ్చావా?"

"దొరకలేదు."

"హాఁ!...." అన్నాడు కంసుడు. కళ్ళు మూసుకున్నాడు.... కళ్ళు తెరిచాడు....నవ్వాడు....

ఈ చేష్టలన్నీ చేష్టలుడిగి చూశారు సరోజా, శంకర్రావూ. సరోజలో ఆశ వెలిగింది

శంకర్రావుకు 'హోప్' కలిగింది.

మూడు రోజుల తర్వాత నవ్వాడు కంసుడు.

కంసుడు నవ్వాడు.

ఇద్దరూ లేచారు....నడిచారు కంసుడి దగ్గరికి....

ఏమి టన్నట్లు చూశాడు కంసుడు.

అందరూ ఊపిరి బిగపట్టి చూస్తున్నారు.

"కృష్ణుడూ!" అంది సరోజ.

"అమ్మా!" అన్నాడు కంసుడు.

"కృష్ణుడూ!" అన్నాడు శంకర్రావు.

"నాన్నగారూ!" అన్నాడు కంసుడు.

"కోపం తగ్గలేదా?" అన్నారు ముక్తకంఠంతో.

"హాఁ!" అన్నాడు కంసుడు.

"చెప్పరా!" అన్నారు ఒక్క గొంతుకతో.

"చెప్తాను....లోపలకి పదండి" అన్నారు కంసులవారు.

మొగుడూ పెళ్ళాం ముఖాలు చూసుకున్నారు.

శంకర్రావూ, సరోజా, కంసుడూ! చిట్టీ లోపలికి కదిలారు. జనం బిక్కచచ్చిపోయి, అడుగు నేలకు పాతుకుపోయినట్లు నిలబడ్డారు.

లోపల....

"చిట్టీ!" అంటూ గట్టిగా దాన్ని ముద్దుపెట్టుకున్నాడు కంసుడు....

శంకర్రావు క్కోపం వచ్చింది.

"ఏవిటా వెధవపని?" అన్నాడు కంసుడి చెవిపట్టుకుని....

"చెవి వదలండి!" అన్నాడు కంసుడు.

"వదలండీ!" అంది సరోజ ఏడుపుమొహం పెట్టి.

"హాఁ!" అన్నాడు శంకర్రావు.... చెవి వదిలేశాడు.

"నే చేసిందేంపని నాన్నగారూ!" అన్నాడు కంసుడు గంభీరంగా.

"వెధవపని" అన్నాడు శంకర్రావు కసీమని.

సరోజ భయంగా చూసింది.

"వెధవపని.... పెద్దవాళ్లు చేస్తే మంచిపనా?"

జవాబులేదు.

"హాఁ!" అందుకే ఈ సత్యాగ్రహం చేశాను.... ఎంగిలి తినకూడదని మీరేగా చెప్పారు....మీరూ....అమ్మా.... యింకెప్పుడూ చెయ్యకండి.... సత్యాగ్రహం ఆపేస్తున్నాను.... యిక వెళ్ళండి!"

సరోజా, శంకర్రావూ నవ్వుకున్నారు. విరగబడి నవ్వుకున్నారు. సరోజ భుజంమీద చెయ్యివేసి నవ్వాడు శంకర్రావు. కంసుడు, చిట్టి వెనక్కి తిరిగి నుంచున్నారు.

"హాఁ!" అన్నాడు కంసుడు.

"హాఁ!" అంది చిట్టి.

"ఇంక నవ్వకండి! అమ్మా వంట చెయ్" అని చిట్టిని తీసుకుని పెరటివేపు వెళ్ళాడు కంసుడు.

వీధిలో జనం అరుస్తున్నారు.

శంకర్రావు అరుగుమీద కొచ్చాడు.

"మా కృష్ణుడు సమ్మె ఆపుచేశాడు."

ప్రశ్నలమీద ప్రశ్నలు వేశారు జనం.

శంకర్రావు దేనికీ జవాబు చెప్పలేదు. ఆకాశంవైపు చూపించాడు.

జనం ఆకాశంకేసి చూశారు. తల పంకించారు.

... 'అంతా భగవత్సంకల్పం' అన్నారు.

... చేతులు జోడించారు.

స్టౌ వెలిగించింది. శంకర్రావు అద్దంముందు కెళ్ళాడు రేజరూ ఎట్సెటరా తీసుకుని.

కంసుడు కీర్తి, సముద్రంలా పొంగుతోంది చుట్టుపట్ల....

తిలకించాడు స్వర్గలోకంలో కృష్ణుడు.

"సత్యా! మన చిరంజీవి పేరు తెచ్చుకుంటున్నాడు."

సత్యాదేవి బోసినవ్వు నవ్వింది ఔ నన్నట్లు.

---

1991 నూతన సంవత్సరానికి

సుస్వాగతం

స్వాగతం స్వాగతం
నూతన సంవత్సరమా!
దీవించు ఎల్లరను
శాంతి సుఖములొసగి.

గతము ఎలా! గడచినను
మరచిపో! మన్నించి
ఉదయమై కాంక్షించు!
కరుణను అందరిలోన.

హింసను విడనాడు
దయజూపి మాయడల
విశ్వమానవాళి ఇక
కీర్తించు నినుపొగడ.

–సిరిపురపు రామ
కోటేశ్వర రావు
Flushing, NY

---

ఎన్నికలు

ఎన్నికలు ఎన్నిసార్లు
జరుపుకున్నా
రోజా రాజ్యాంగం
మార్చుకున్నా
పిడికెడు మెతుకు
మారకున్నా
జాలికి మాత్రం
ఒరిగేది సున్నా!

– విప్పర్ల సూర్యప్రకాశ రావు




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

**MATRIMONIALS:**

**M9012132:** Correspondence invited from (working) brides in high 20's for 5'8" tall, fair complexioned Telugu Brahmin Chartered Accountant, CPA, 30 yrs. employed in New York Accounting Firm. Pl.Cl. (508) 875-0418, giving your Tel. No. on Answering M/C.

**F9011183:** Physician father invites alliance from Telugu Brahmin Doctors for his fair & pretty daughter doing Masters. Please call (606) 886-9216

**F9011193:** For an Arya Vysya girl, 20 yrs, fair and good looking from US PR/CT, well placed boys or student visa holder (Arya Vysya only). Pl. call sister at (201) 499-9411

**F9012202:** Correspondence invited from professional young men in mid to high 20's for an accomplished 25 yr. US educated Telugu Brahmin MD girl. Pl. Cl privately Mr. Nath at (508) 493-2603 during Office Hours.

**F9012212:** Correspondence invited from professional young men in mid to high 20's for an accomplished 23 yr. US educated Telugu Brahmin Mech.Eng.girl. Pl.Cl private Mr. Nath at (508) 493-2603 during Office Hours.

**F9101221:** For a divorced in 10 days, employed girl, 38 yrs. 5'2", well educated, musician and painter from settled gentleman. Caste or region no bar. Pl.w.r.t.following address.

******************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

******************************

PR=Permanent Resident
CT=Citizen of US

------------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

******************************

# శిశిర విక్రాంతి

శీతల వాత పోతములు జీర్ణ.పరిచ్యుత పత్ర వృక్షముల్
స్వాతిశయమ్ము జూపు హిమపాత వినిర్మిత భిత్తికా భ్రమల్
ధౌత విశుద్ధ తూలతతి దన్కి చరించెడి మేఘ పంక్తులున్
ఖ్యాతి వహించి శైశిర వికాసము దెల్పె జగమ్ము వెల్లెడన్

వల్లని వెన్నెలల్ విరిసి, సాంద్రవినీలత మోవిభావరిన్
మెల్లగజేరి, తారకలమేలము లాడెదు ధూర్త సోముడున్
ఉల్లము జల్లనంగ, విరహోజ్జ్వల రూపముదాల్చి సాగెదున్
కల్లయొకింత లేదుగద! కాలముకర్మము తప్ప వచ్చునే!

చలి గిలిగింతల, వెచ్చని
వెల్లి కౌగిలి మురిపెమిడగ జిత్తజులీలల్
కొలువై నిండిన జంటల
తలపులలో శిశిర మిగిరె దాస్యపు వృత్తిన్

కరకు గుండెలోన కసిరేగి, చెలరేగి
అరుణ ధారలెవ్వొ! అవనిబర్వె
శిశిర తీవ్ర తేమి చేయు? మంచిచెదుల
నరసి చూడలేని యధముల యెడ.

బదుగు బ్రతుకు తడవి బాములవెలయించి
వెట్టుపుట్టబట్ట జిచ్చునిడుమ
మేడ మిద్దెలున్న మేరువు బరికింప
వణకు - సీతు - దవ్వు పరుగుతీయు

— ఎస్.టి.పి.వి.రామానుజాచార్యులు






## When you need to make the right move.



Triveni Gurikar

Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118



DEGNAN & BOYLE
REALTORS
THE SIGN OF EXPERIENCE



ITS

## Independent Travel Services

We Handle:

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

**Phone (215) 670-2668**

**1111 Independence Ct.**
**West Lawn, PA 19609**
**Prabha V. Maruvada**
Travel Consultant



## Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles    Coins
Chains    Bars
Rings    Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT**
**DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi**
**Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

FROM ROUTE 80 E AND NJ TURNPIKE N: Take Exit 70, and follow 70B for Teaneck;
Turn Left on Third Light for Queen Anne Road; FROM ROUTE 4: Take exit for Queen Anne Road.
FROM NY CITY (WASHINGTON BRIDGE): Take Route 80 Local and Exit 70 and then
Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

# సుచరిత

కొల్లగంటి లక్ష్మీనరసింహారావు

మూడు ముళ్ళు...
ఏడు అడుగులు...
పది అడుగల పాతగది...
ఇదేనా జీవితమంటే...?

సుచరిత మెల్లిగా పక్కమీద లేచి కూచుంది. పక్కనే భర్త రామారావు గురకపెడుతూ గాఢ నిద్రలో వున్నాడు. వాతావరణం అంతా ప్రశాంతంగా వుంది. దూరంగా ఎక్కడో కుక్కలు మొరుగుతున్నాయి. గడియారం చేసే శబ్దం తప్ప గదంతా నిశ్శబ్దంగా వుంది. పిల్లలు ముగ్గురూ నిద్రబోతున్నారు.

సుచరితకుఅసహనంగా వుంది. అలజడిగా వుంది. ఆందోళనగా వుంది. ఏదో చెప్పరాని బాధతో ఆమె గుండె బరువెక్కింది. బాధగా నిట్టూర్చింది.

బాధ... బాధ... బాధ.

బరువు... బరువు... బరువు.

ఆమె బాధకి కారణం చక్రపాణి.

తను కష్టపడిపోతోందని సుచరిత అనుకుంటోంది. బాధల్లో వున్నానని భ్రమిస్తోంది. తను తప్ప ఈ ప్రపంచంలో ప్రతిమనిషీ సుఖంగానే బ్రతుకుతున్నారని ఊహిస్తోంది.

తను అనుభవించేవి ఎలాంటి కష్టాలో, ఎలాంటి బాధలో ఆమెకి తెలీదు. జస్ట్ కష్టపడిపోతోంది. అంతే!

తన కష్టాల్ని కడ తీర్చేవాడు చక్రపాణి. దట్సాల్!

చప్పుడు కాకుండా తలుపు తీసి ఆరుబయటకు వచ్చింది. బయట వెన్నెల విరగకాస్తోంది. ఆ వెన్నెలంటే సుచరితకు ఎంతో ఇష్టం. వెన్నెలను చూడగానే ఆమె గుండెను ఏదో మధుర భావం ఆనంద సాగరంలో ముంచివేస్తుంది.

వెన్నెల అనగానే ఆమెకు చక్రపాణి గుర్తుకొస్తాడు. కారణం చక్రపాణికీ వెన్నెలంటే ప్రాణం.

ఎందుకో - తనకు తెలియకుండానే ఫక్కుమని నవ్వింది సుచరిత. తెరలు తెరలుగా నవ్వింది. ఆ వెంటనే "నేల మీద చతికిలిబడి భోరుమంది."

సుచరిత తండ్రి పేరు రామనాథం. రామనాథానికి నలుగురు ఆడ పిల్లలు. ఒక్కడే మొగపిల్లవాడు. ఆఖరి అమ్మాయి సుచరిత.

రామనాథం ఏదో మిల్లులో గుమస్తాగా పని చేసేవాడు. నాలుగైదు షాపుల్లో ఎకౌంట్స్ రాసే వాడు. వేణ్ణీళ్లకు చన్నీళ్ళుగా వుంటుందని ఆయన భార్య వేదవతి అప్పడాలు, సాంబార్ పొడి, చారుపొడి చేసేది. వాటిని పొట్లాలు కట్టి షాపుల్లో వేసేవాడు రామనాథం. ఆయనకి పిల్లలంటే వల్లమాలిన అభిమానం. సుచరిత అంటే ఆ అభిమానం పాలెక్కువ.

సుచరిత పుట్టాకే తనకు కలిసొచ్చిందని ఆయన నమ్మకం. తండ్రి నక్షత్రాన కూతురు పుడితే మహర్జాతకురాలౌతుందని అంటారు. తన నక్షత్రాన పుట్టిందని సుచరిత మహర్జాతకు రాలౌతుందని, కట్టుకున్నవాడు అదృష్ట వంతుడౌతాడని తరచూ అంటుండేవాడు రామనాథం.

సుచరితది మొదట్నుంచీవిచిత్రమైన మనస్తత్వం. ఆమెలో సరదా పాలెక్కువ. అల్లరి ఎక్కువ. కొంటెతనం ఎక్కువ. వీటన్నింటికి మించి ఆ పని చేయొద్దు అంటే అదేపని చేసేది. ఎందుకు చేసావంటే 'నా ఇష్టం చేస్తే ఏమైంది?' అనేది.

బళ్ళో మాస్టారు కుడిచేత్తో అక్షరాలు రాయాలి అంటే ఎందుకు? అని ఎడం చేత్తోనే అక్షరాలు రాయడం నేర్చుకుంది. కుడిచేత్తోనే అన్నం ఎందుకు తినాలి? ఏం ఎడం చేత్తో తినకూడదా? తల్లి తండ్రులు తిడతారని భయపడి ఎవరూ చూడకుండా ఎడంచేత్తో అన్నం తిని - 'తింటే ఏమైంది?' అనుకునేది. ఇంతెందుకు - తల్లి తండ్రులు పాటించే నియమాలు - నిష్టలు - సరిహద్దులు ఏవీ సుచరితకు పనికిరావు.

సుచరిత లోని ఈ విపరీత మనస్తత్వాన్ని మొదట తల్లిదండ్రులు పట్టించుకోలేదు. అలా పట్టించుకోకపోవడం తప్పని కూడా వారికి తెలీదు. ఏదో చిన్నపిల్ల - పెద్దదైతే అదే మారుతుందని వాళ్ళు అనుకుంటూ నవ్వుకునే వారు.

అదే వాళ్ళు చేసిన పొరపాటు.

అదే వాళ్ళ పీకలదాకా వచ్చింది.

సుచరిత పుష్పవతి అయ్యాక ఓ రోజు వేదవతి కూతురును పిలిచి చెప్పింది.

"అమ్మాయ్! నువ్విప్పటి దాకా ఏం చేసినా - ఏమన్నా పట్టించుకోలేదు. ఇప్పటి నుంచి నువ్వు జాగ్రత్తగా వుండాలి. నీ పని నువ్వు చేసుకోవాలే తప్ప ఎవరి విషయాల్లోనూ జోక్యం చేసుకోకూడదు. ఎవరితో మాట్లాడకూడదు. ముఖ్యంగా మగపిల్లలతో...!

"మాట్లాడితే ఏమవుతుంది?" అని అనబోయి, తల్లి ఏమన్నా అంటుందేమో అని భయపడి సరేనన్నట్టు తలూపింది.

అంతే!

ఆ రోజు నించీ మగపిల్లలతో మాట్లాడితే ఏమౌతుందని స్కూల్లో కనపడ్డ ప్రతీ మగపిల్ల వాడ్నీ పిలిచి మరీ మాట్లాడేది.

స్కూల్లో సుచరిత గురించి గాలి కబుర్లు రేగడం మొదలు పెట్టాయి. అవి రామనాథం చెవుల పడ్డా పట్టించుకోలేదు. ఇది ఇరవైయ్యో శతాబ్దం. ఈ శతాబ్దంలో ఆడపిల్లలకు కూడా మగపిల్లలాగే స్వేచ్ఛ కావాలి. ఏదో మగపిల్లలతో మాట్లాడినంత మాత్రాన తప్పు పట్టటమేనా అని సరిపెట్టుకున్నాడు.

సరిగ్గా అప్పుడే—

"నువ్వెంత అందంగా వుంటావో తెల్సా?" అన్నాడు కుమార్ సుచరితతో.

ఆ మాటలు సుచరితకు కొత్తగా వున్నాయి.

ఆమె వోణీవేస్తున్న మొదటి రోజుల్లోనే ఆమె చుట్టూ వున్న మగజనం వెకిలిగా, దేబిరింపుగా, కక్కుర్తిగా, ఆరాధనగా చూడడం ఆమెకు తెలుసు. ఆమెకు అదంతా సరదాగా వుండేది. జస్ట్ ఫన్నీగా వుండేది. దట్సాల్.

"నువ్వు కార్తీకపూర్ణిమ అంత అందంగా వుంటావు. తేనె, గంధం, నీరు, నిప్పులతో తయారైన అపురూప శిల్పంలా వుంటావు" అన్నాడు కుమార్.

నిజమా... అన్నట్టు చూసింది సుచరిత.

కుమార్ పొగడ్తలవల్లో, సుచరితలో వున్న విపరీతమైన మనస్తత్వం వల్లో - లేక ఆ వయస్సులో వున్న ఆకర్షణో... ఏది పని చేసిందో కాని ఓ రోజు సుచరిత ఇంట్లో వాంతులు చేసుకుంది.

కూతరు వాలకం చూసి వేదవతి గాభరాగా "దూరంగా వుండి ఎన్నాళ్ళయింది?" అని అడిగింది.

"మూడు నెలలు..."!

ఆ రోజు శుక్రవారం. పెద్దమ్మాయిని చూడడానికి మగపిల్లవాడి తల్లిదండ్రులు వస్తున్నారు. వచ్చిన సంబంధం కుదిరితే అయిదు వారాలు సంతోషిమాత వ్రతాన్ని చేసుకుంటానని మొక్కుకుంది వేదవతి. ఆ రోజే వ్రతాన్ని మొదలు పెట్టింది. ఆ వ్రతం చేస్తున్న వాళ్ళు బాధపడకూడదు. ఏడవ కూడదు. కన్నీళ్ళు అసలే పెట్టుకోకూడదు. అది నియమం.

కూతురు చెప్పింది వినగానే వేదవతి తలమీద స్నానం చేసి వెళ్ళి పూజగదిలో వున్న సంతోషిమాత పటం ముందు బోర్లా పడిపోయింది.

వేదవతికి ఏడుపు తన్నుకొస్తోంది. కానీ, ఏడవకూడదు. కన్నీళ్ళు పొంగుకొస్తున్నాయి. అయినా కన్నీరు పెట్టకూడదు.

అదో భయంకరమైన దుస్థితి.

మానవత్వం, కరుణ, జాలి, దయ వున్న వాళ్ళకు మాత్రమే ఆ తల్లి పరిస్థితి అర్థమవుతుంది.

ఈ విషయం బయటకొస్తే భర్త గుండె ఆగిపోతుంది. పెద్దపిల్లల పెళ్ళిళ్ళు కావు. కుటుంబం నవ్వుల పాలౌతుంది. పెళ్ళి మాపుల తతంగం అయిపోగానే, సుచరితని వెంట పెట్టుకుని పక్క వూళ్ళో వున్న తమ్ముడి దగ్గరికి వెళ్ళొస్తానని భర్తకు చెప్పి బయలుదేరింది.

దగ్గర్లో వున్న సిటీకి తీసుకెళ్ళి తెలిసిన డాక్టర్ దగ్గిర గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్ చేయించి నాలుగు రోజుల తర్వాత యింటికి తీసుకొచ్చింది.

ఇక ఆ వూర్లో వుంటే లాభం లేదని కూతురు చదువు మాన్పించేసి, వైజాగ్‌లో వున్న మరో తమ్ముడి దగ్గిరికి పంపించింది.

రెండు నెలలు గడిచాయి.

సుచరిత కనిపించడం లేదని తమ్ముడి దగ్గర్నుంచి

ఉత్తరం రావడంతో అంతా

ఇంటికి తాళం వేసి

బయల్దేరారు.

వేదవతి అయితే వైజాగ్ చేరేదాకా దారి పొడవునా ఏడుస్తూనే వుంది. రామనాథం అయితే శిలే అయిపోయాడు.

వీళ్ళు అక్కడికి చేరేసరికి మరో కొత్త విషయం తెలిసింది వేదవతికి. ఆమె తమ్ముడు వాళ్ళు వుంటున్న యింటిపక్కనే వుంటున్న రామారావు కూడా కనిపించడం లేదని.

రామనాథం హతాశుడయ్యాడు.

వారం రోజుల తర్వాత సుచరిత, రామారావులు ఇద్దరూ పెళ్ళి బట్టలతో దిగారు.

కూతురు ఎవరికీ చెప్పకుండా పెళ్ళి చేసుకుందన్న మాట వినగానే వేదవతి స్పృహ తప్పి పడిపోయింది. రామనాథం మంచమెక్కాడు.

ఆ తల్లిదండ్రుల బాధంతా ఒక్కటే - ఆఖరి కూతురు పెళ్ళి చేసుకుంటే, పెళ్ళికాని పెద్ద ఆడపిల్లల భవిష్యత్తు ఏమౌతుందని!

ఆ తర్వాత కాలాన్ని బట్టి వీళ్ళ పెళ్ళి తల్లిదండ్రులు అంగీకరించారు. పెద్ద పిల్లల పెళ్ళిళ్ళు ఎలాగో జరిగిపోయాయి.

సుచరితకి ముగ్గురు పిల్లలు పుట్టారు. పెద్ద పిల్లలిద్దరూ ఆడపిల్లలు. మూడో కాన్పుల్లో మగ పిల్లవాడు పుట్టాడు.

రామారావు ఏదో ఆఫీసులో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. వచ్చేది గొర్రె తోకలాంటి జీతం. ఎదుగూ బొదుగూ లేదు. మూడో తారీఖు వచ్చేటప్పటికే జీతం అంతా అయిపోయేది. ఆ తర్వాత చేబదుళ్ళు, అప్పులు ఇబ్బందులు పరేసరి!

ఇలా వుండగా—

రామారావు వుంటున్న ఇరుకు గది పక్కనే వున్న ఇంట్లో ఓ బ్రహ్మచారి వుంటున్నాడు. అతడి పేరు చక్రపాణి.

ఓ రోజు రామారావు ఆఫీసుకు వెళ్ళగానే "ఎక్స్‌క్యూజ్‌మీ మేడం, కొంచెం కాఫీపొడి వుంటే ఇస్తారా?" అని అడిగాడు చక్రపాణి.

సుచరిత కాఫీపొడి ఇచ్చింది.

తెల్లవారి కాఫీ పొడి తిరిగి యిచ్చేస్తూ "థాంక్స్" అన్నాడు. అలా అంటున్నప్పుడు అతనికళ్ళు సుచరితను చూసి తళుక్కుని మెరవటం సుచరిత గమనించి నవ్వుకుంది. ఆ రోజునించి ఆమె బొట్టులో మార్పు వచ్చింది. చీరకట్టులో మార్పువచ్చింది.

రెండు రోజులాగి మళ్ళీ కాఫీ పొడి అడిగాడు చక్రపాణి. సుచరిత యిచ్చింది.

మళ్ళీ అడిగాడు. మళ్ళీ మళ్ళీ యిచ్చింది.

మళ్ళీ అడిగాడు. ఇచ్చింది.

"ఏంటి? మీరసలు కాఫీ పొడికొంటామే మానేసారా?" కవ్వింపుగా అడిగింది.

"ఏం చేయమంటారు? మీ చేత్తో యిచ్చిన కాఫీ పొడి రుచే వేరు. అద్భుతంగా వుంటోంది. అందుకే..." చిన్నగా అన్నాడు చక్రపాణి.

అదీ మొదలు—

ఆ తర్వాత వాళ్ళ పరిచయం చాలా వేగంగా అభివృద్ధి చెందింది.

ఉదయం తొమ్మిది గంటలు కాగానే రామారావు ఆఫీసుకు వెళ్ళిపోయేవాడు. పిల్లలు స్కూల్‌కి వెళ్ళేవారు. ఆ వెంటనే చక్రపాణి రామారావు ఇంట్లోకి దిగిపోయే వాడు. సుచరిత చక్రపాణికి ఇష్టమైన వంటకాలన్నీ చేసి పెట్టేది. మాట్నీలు, మార్నింగ్ షోలు, దేవుడి గుళ్ళు, పార్కులు - ఒకటేంటి వాళ్ళిద్దరూ తిరగని ప్రదేశమంటూ లేదు.

ఓ రోజు చక్రపాణి అడిగాడు సుచరితని "ఇంత దరిద్రాన్ని ఎలా భరిస్తున్నావు?"

సుచరిత మౌనంగా వుండి పోయింది.

"ఎన్నాళ్ళయింది మీ పెళ్ళయి?"

"పదేళ్ళయింది"

"పదేళ్ళా? ఐ పిటీ యూ" పదేళ్ళ నించి యింత వరకాన్ని భరిస్తున్నారన్న మాట!"

మళ్ళీ సుచరిత మౌనంగా వుండి పోయింది.

"నువ్వు ఈ యింట్లో మసిగుడ్డలో దాక్కున్న మాణిక్యంలా అయిపోయావు. నువ్వు ఏ లక్షాధికారికో పెళ్ళానివి కావల్సిన దానివి. రామారావు దగ్గర ఏముంది? పిడికెడు బూడిద - కడివెడు కన్నీళ్ళు... అంతేగా..."

నిజమేననిపించింది సుచరితకు.

రామారావు పొద్దున ఇంటి నుంచి బయట పడితే మళ్ళీ రాత్రి ఏ పదింటికో ఇల్లు చేరుకునే వాడు. వచ్చే జీతం చాలక ఆఫీసు వదిలాక రెండు చోట్ల పార్ట్ టైం పని చేస్తున్నాడు.

తనని ప్రేమించి పెళ్ళి చేసుకుందని, తన కోసం సుచరిత చాలా త్యాగం చేసిందని అతడి నమ్మకం. ఆమెని కష్టపడకుండా చూసుకోవాలని అతడెప్పుడూ మనసు లోనే అనుకునేవాడు. కానీ,ఎప్పుడూ బయట పడలేదు.

ఆ రోజున సుచరిత పుట్టిన రోజు "సాయంత్రం త్వరగా యింటికి వచ్చేస్తారుగా" రామారావు ఆఫీసుకి బయలు దేరుతుంటే అడిగింది సుచరిత.

"ఏంటి విశేషం?" అడిగాడు రామారావు.

"మీకు వున్న కొద్ది మతిమరుపు ఎక్కువౌతుంది. ఇవాళ నవంబర్ పదకొండు. నా పుట్టిన రోజు!"

"సారీ... మర్చిపోయాను. నాలుగింటి వరకల్లా మళ్ళీ వస్తా..." అని ఆఫీసుకి బయల్దేరాడు.

ఆఫీసులో—

రామారావు పర్మిషన్ లెటర్ చూసి అడిగాడు ఆఫీసర్ "ఎందుకు పర్మిషన్?"

"ఇంటి దగ్గర పనుంది"

"ఏంటాపని..."

"నా భార్య పుట్టిన రోజు అందుకే..." నసుగుతూ అన్నాడు రామారావు.

"హ... హ... హ..." ఏదో వినకూడదని మాట విన్నట్టు ఫెళ్ళున నవ్వాడు ఆయన.

ఆ ఆఫీసర్ నక్షత్రం, ఆయన భార్య నక్షత్రాలని



# మన జీవనవిధానం - ఆయుర్వేదం

వివరణం: ఈశ్వర వేణుగోపాల్
NEW BRUNSWICK, NJ.

మన నిత్యజీవిత దినచర్య - ఆచారాలు - అలవాట్లు శ్రద్ధగా ఆచరిస్తే ఆరోగ్యభాగ్యం పొందవచ్చుననేది అందరికీ తెలిసిందే. మన ఆచరణ అర్థవంతంగా వుండాలంటే ఆచారంలోగల అంతరార్థాలు తెలుసుకోవాలి. అర్థం జ్ఞానం లేని ఆచరణ వ్యర్థం గదా!

మన పూర్వీకులు చెప్పిన మాట వేదం - అందుకే అన్నారు పెద్దల మాట చద్దిమూట. మన ఆహారవిహారాలన్నీ ఆరోగ్య సూత్రబద్ధం చేశారు. చివరకు మనం పాడేపాటల్లో కూడా ఆరోగ్యసూత్ర అంతరార్థాలమయం చేశారు. అందుకు ఉదాహరణ వాళ్ళాగజ్జి - కంకాళమ్మా = ఇది గృహవైద్య చిట్కాలమయం.

వాళ్ళాగజ్జి = గజ్జి అనే చర్మవ్యాధి (అనేక చర్మవ్యాధులకు)

కంకాళమ్మా = అమ్మవారు, గాలిపొక్కులు, చికెన్ పాక్స్ మొదలైనవి. వీటికి రకరకాలయిన ఆకుకూరలు, మూలికలు వాడమన్నారు.

వేగుల చుక్క = సూర్యోదయం కాకపూర్వం యీ మందులు రాయాలి.

ఇక పైన వచ్చేవన్నీ మందులు.

1. వెలగా మొగ్గ = వెలగకాయ చెట్టు యొక్క మొగ్గ
2. మొగ్గా కాదు = మొగ్గ పనిచేయకపోతే
3. మోదుగ నీరు = మోదుగ ఆకు తెచ్చి కషాయం తాగించాలి. ఆ కషాయంలో రోగభాగాలు కడగాలి.
4. నీరూ కాదు - నిమ్మలబావి = అది పనిచేయకపోతే నిమ్మ ఆకులు వేడినీటిలో మరగించి కషాయంగా వాడాలి.
5. బావీ కాదు - బచ్చలికూర = పైది పనిచేయకపోతే బచ్చలికూర వాడాలి.
6. కూరా కాదు - గుమ్మడిపండు = అదిపని చెయ్యకపోతే - గుమ్మడిపండు ఆకు, పండాలి
7. మిరియాలపోతు = మిరియప్పగడ్డి కషాయం వాడాలి.
8. పోతూ కాదు - పాలిమేరగట్టు = అది పనిచేయకపోతే ఎర్రమట్టి
9. ఈగల మట్టి = అనగా తేనెటీగల మట్టి - మైనం కరగించి పూయాలి
10. చుట్టి కాదూ - తూముడు మట్టి = ఒక తూము బరువుగల మట్టిని తెచ్చి పట్టుగా వెయ్యాలి.
11. మట్టీ కాదు - మంచి గంధపు చెక్క - మట్టి పనిచెయ్యకపోతే మంచి గంధపు చెక్క సాన బట్టి వాడాలి.

పై వివరించినవి విడివిడి కషాయాలుగా వాడాలి. పైపూతలుగా కూడా వాడవచ్చును. ఒకటి పనిచెయ్యకపోతే ఇంకొకటి. చివరగా అన్నది తాలాతీసి - కడుగాబెట్టు = అంటే ఈ పైన కషాయాలతో కడగాలని, అని ఒక అర్థం - కాలుపై గల రోగాలు మటుమాయం అవుతాయని అర్థం. పై పాట మనందరికీ వచ్చును. కానీ యిది కేవలం పిల్లలు ఆడుకునే పాటగానే తెలుసును. చూశారా ఈ ఆటలో - పాటలో వైద్యాన్ని ఎంత సున్నితంగా - సులువుగా యిమిడ్చారో - అందుకే మన పెద్దలు మేధావులు. ఇకముందు ఇంకో పాట.

మనవి: మన తెలుగు ఆడపడుచులకు విన్నపం - ఎవరైనా యిలాంటి పాటలు తెలిసినా, సంపాదించగలిగినా - నాకు అందజేస్తే వివరించడానికి ప్రయత్నిస్తాను — వేణుగోపాల్

పైన వ్రాసినవి వివరణమాత్రమే - వైద్యంగా ఉపయోగించకండి - చేయకండి — కి.ర.

తెలుగు కళా సమితి సభ్యత్వం పునః నమోదు చేయండి.

బట్టి ఆయన పిల్లి అయితే భార్య ఎలుక. ఆయన ఏమిగాతే ఆమె సింహం. ఇంట్లో ఒక్క క్షణం ఒకరి కొకరికి పడదు. భార్య పోరు పడ లేక ఎక్కువ కాలాన్ని ఆఫీసులోనే ఖర్చు పెట్టేస్తాడు. ఆయనకి రామారావు సరదాగా గడపడం యిష్టం లేక పోయింది. శాడిజం.

సరిగ్గా నాలుగింటికి ఆ పని చెప్పాడు. అది అయిపోగానే ఈ పని చెప్పాడు. రాత్రి ఎనిమిదింటి దాకా ఏదో ఒక పని చెప్పి చేయించి "మిస్టర్ రామారావ్ - అన్నట్టు నీ భార్య పుట్టిన రోజన్నావు కదూ... ఇక నువ్వు వెళ్లొచ్చు..." అన్నాడు.

రామారావు ఉసూరుమంటూ రెండు బస్సులు మారి ఇంటికి చేరుకున్నాడు. అప్పటికి రాత్రి తొమ్మిదిన్నర దాటింది.

రామారావు యింటికి వెళ్ళే సరికి అప్పుడే సుచరిత తలుపుతీస్తుంది. భర్తను చూడగానే ముఖం మాడ్చు కుంది.

"ఎక్కడికి వెళ్ళావు?" అడిగాడు.

"మీ కోసం చూసి చూసి గుడికి వెళ్ళొస్తున్నాను" అంది సుచరిత.

నిజానికామె సాయంత్రం ఆరింటి దాకా భర్త కోసం ఎదురు చూసిన మాట నిజమే. ఆరు దాటగానే పిల్లల్ని తీసుకుని చక్రపాణితో సినిమాకు వెళ్ళి పోయింది. తను యిలా పరాయి మగాడితో సినిమాలూ, షికార్లకూ తిరగడానికి కారణం భర్తే అని తనని తాను సంబాళించుకుంది. తను దిగజారు తున్నదని, తను చేస్తున్నది తప్పని ఆమెకి తెల్సు. కానీ ఆ తప్పు తనది కాదు. తనని సరిగ్గా చూసుకోని భర్తది అని అందంగా ఆత్మవంచన చేసుకుంది.

రెండు నెల్లు గడిచాక - ఓ రోజు చక్రపాణితో సరదాగా అంది "త్వరగా పెళ్ళి చేసుకోరాదు? ఈ చేతులు కాల్చుకునే బాధ తప్పుతుందిగా!"

"నీ అంత అందమైన అమ్మాయివుంటే చూడు. పెళ్ళి చేసుకుంటాను"

ఏంటి? తను అందంగా వుంటుందా? పెళ్ళయిన పదేళ్ళలో మొదట్లో తప్ప ఎప్పుడూ తన అందాన్ని భర్త పొగిడిన పాపాన పోలేదు.

"నిజం సుచరిత! ప్లీజ్ నా మాట విను! నువ్వు నాతో వచ్చెయ్. నిన్ను పెళ్ళి చేసుకుంటాను. పువ్వుల్లో పెట్టి చూసుకుంటాను"

"మరి పిల్లలు?"

"పిల్లల్ని కూడా తీసుకొచ్చెయ్"

"నాకు ఆపరేషన్ ఐంది. ఇక నాకు పిల్లలు పుట్టరు"

"ఫర్వాలేదు - నీ పిల్లల్నే నా పిల్లలుగా చూసు కుంటాను. నాకు పెళ్ళి కాదని కాదు. నీకు ఈ నరకం నించి విముక్తి కలిగించడమే నా వుద్దేశ్యం. నువ్వు రానంటే జీవితాంతం నేను పెళ్లి చేసుకో కుండానే వుండి పోతాను. నువ్వు కాదంటే చచ్చి పోతాను"

ఇదంతా గతం —

ప్రస్తుతం సుచరిత తల ఆలోచనలతో వేగిపోతోంది. తను చక్రపాణితో వెళ్ళిపోతే అంతా లేచిపోయిందని అంటారు. అంటే ఏంటి? తను సుఖపడుతుంది. కావల్సిందంతే! ఈ పదేళ్ళలో తనేం సుఖపడింది?

అలా ఎంతసేపు కూచుందో ఆమెకి తెలీదు. నిద్ర వస్తున్నట్టనిపించి వెనక్కి వెళ్ళి పక్కమీద వాలిపోయింది.

అప్పటికప్పుడే ఓ నిర్ణయానికి వచ్చేసింది.

వారం రోజుల తర్వాత —

ఆ రోజు రామారావు పెళ్ళి రోజు. సాయంత్రం ఆఫీసు వదలగానే మల్లెపూలు, స్వీట్స్, పళ్ళు కొను క్కొని త్వరత్వరగా యిల్లు చేరుకున్నాడు. ఇంటికి తాళం వేసుంది. పిల్లలు కూడా లేరు. ఏ సినిమాకైనా వెళ్ళుంటుందేమోనని అర్థరాత్రిదాకా ఎదురు చూశాడు. తెల్లారిపోయింది. అయినా సుచరిత జాడ లేదు.

ఎందుకో అనుమానం వచ్చి ఇల్లంతా పరీక్షగా చూశాడు. పెట్టె తెరిచి చూశాడు. పిల్లల బట్టలు, భార్య బట్టలు, నగలు ఏమీ లేవు.

ఆగ మేఘాల మీద మామగారికి టెలిగ్రాం ఇచ్చి పిలిపించాడు. ఆయన రాగానే ఇద్దరూ కల్సి పోలీసు రిపోర్ట్ యిచ్చారు.

మరో పది రోజుల తర్వాత సుచరిత చక్రపాణితో కలిసిపట్టుబడింది. రామారావు నిర్ఘాంతపోయాడు. తన భార్య లేచిపోవటమా? ముగ్గురు పిల్లల తల్లి, తనతో పదేళ్ళ పాటు కాపురం చేసిన సుచరిత లేచి పోవడమా?

సుచరిత చక్రపాణి దేవుడంది. మహాత్ముడంది. తన ఈ దుస్థితికి భర్తే కారణం అంది. తన భర్త అసమర్థుడంది. పనికిరాని వాడంది. తనని, పిల్లల్ని పట్టించుకోడంది. ఇన్నాళ్ళూ తాము చేసింది కాపురమే కాదంది. ఈ పదేళ్ళలోనూ నేనేం సుఖ పడ్డానంది. చక్రపాణిని రక్షించటానికి - చక్రపాణిదేం తప్పులేదు. అతను నన్ను తీసుకెళ్ళడం కాదు — నేనే ఆయన్ని తీసుకెళ్ళాను అని పోలీసులకు స్టేట్‌మెంట్ రాసి మరీ యిచ్చింది.

రామనాథం కూతురి నిర్వాకం చూసి తల బాదు కున్నాడు. నోరు బాదుకున్నాడు. ఇంటికి తీసుకెళ్ళి నచ్చజెప్తే కూతురు దారిలోకి వస్తుందని సుచరితను ఇంటికి తీసుకెళ్ళిపోయాడు.

ఓ ఫైన్ మధ్యాహ్నం — అక్కడ్నించి పిల్లల్ని తీసుకుని మాయమైంది సుచరిత.

** ** **

"ఇదీ సుచరిత కథ! దయచేసి ఈ కథ రాయండి" అన్నాడు కైలాష్.

అంతవరకు కథ వింటంలో లీనమైపోయిన నేను కళ్ళు తెరిచాను. కైలాష్ కళ్ళు ఎర్రబడి వున్నాయి. కుర్చీలో చేరగిలబడి ఎటో చూస్తున్నాడు.

కైలాష్ నేనూ ఒక ఆఫీసులో పనిచేస్తున్నాం. కైలాష్‌ది చాలా రఫ్ కారెక్టర్. చాలా నిర్లక్ష్యంగా వుంటాడు. అతడి కళ్ళలో ఎప్పుడూ కసి వుంటుంది. అది ఎవరిమీదో తెలీదు. ఎందుకు తెలీదు. కసి! అంతే!

మేం పనిచేసే ఆఫీస్‌లో ఎం.డి. కూడా కైలాష్‌ని చూసి భయపడతాడు. కారణం అతని రఫ్‌నెస్!

"ఇది ఎవరి కథ?"

"ఎవరి కథ అయితే ఏంటిసార్! ఇది ఆడదాని చేతిలో మోసపోయిన ఓ అభాగ్యుడి కథ. వాస్తవాన్ని మరచి కలల్లో తేలిన ఓ అభాగ్యురాలి కథ. ఇది వాళ్ళిద్దరికీ పుట్టిన దురదృష్టపు పిల్లల కథ! ప్లీజ్! మీరు తప్పకుండా రాయండి!"

"ఊహూ... నేను రాయను"

దెబ్బతిన్నట్టు చూశాడు కైలాష్.

"ముందు ఈ కథలో సుచరితకు, మీకు ఏం సంబంధం వుందో చెప్తే రాస్తాను."

కైలాష్ మెల్లిగా కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు. రెండు సార్లు గదిలో అటు యిటు తిరిగాడు. సిగరెట్ వెలిగించి బూట్లు తొడుక్కున్నాడు. గుమ్మం వరకు వెళ్ళి, వెనక్కి తిరిగొచ్చి మళ్ళీ కుర్చీలో కూచు న్నాడు.

"మీరడిగిందానికి సమాధానం నేను తర్వాత చెప్తాను. ఈ కథకు ముగింపు ఏమిద్దామనుకుంటు న్నారు?" కైలాష్ అడిగాడు.

"అది కూడా మీరే చెప్పండి" అన్నాన్నేను.

"సుచరిత చక్రపాణి దగ్గిరికే మళ్ళీ వెళ్ళి పోయింది. నేను చెప్పక్కర్లేదనుకుంటా. ఆమె అతనితో వెళ్ళిపోయాక ఆరునెల్లు సుఖంగానే గడి చాయ్. ఆ తర్వాత చక్రపాణి నిజ స్వరూపం బయట పడింది. ప్రేమించి పెళ్ళిచేసుకున్న భర్తనే పదేళ్ళ తర్వాత వదిలి నాతో వచ్చేశావు. నా దగ్గర ఎన్నాళ్ళుంటావు అన్నాడు. నేను నిన్ను ఎలా నమ్మాలి? అన్నాడు. ఆఫీసుకు వెళ్ళినా, నువ్వు మీ ఆయన ఆఫీసుకి వెళ్ళగానే నాతో కథ నడిపినట్లు - ఇంకెవరితో నన్నా ఇప్పుడు కథ నడపవని గ్యారంటీ ఏమిటి? అన్నాడు. ఇంకా చాలా చాలా అన్నాడు. తిట్టాడు. కొట్టాడు. పీకపిసికి చంపడం తప్ప అన్నీ చేశాడు.

అప్పటికి గాని సుచరితకు తెలిసిరాలేదు. తను చేసింది ఎంత పొరపాటో!

ఆమె ఇప్పుడు పుట్టింటికి వెళ్ళలేదు. భర్త దగ్గరకు వెళ్ళలేదు. మరి ఎక్కడికి వెళ్ళాలి? రెండేళ్ళు గడిచాక పిల్లల్ని తీసుకుని భర్త దగ్గరకు వచ్చింది.

"నన్ను క్షమించండి! మీకు ద్రోహం చేశాను" అని కరువుతీరా ఏడుద్దామనుకుంది. కానీ, ఆ అదృష్టంకూడా ఆమెకు లేదు.

"ఏమైంది?" ఆత్రుతగా అడిగాను.

చేతిలో చివరంటా కాలిన సిగరెట్‌ను ఏష్ ట్రేలో కుక్కి మరో కొత్త సిగరెట్ వెలిగించాడు కైలాష్. చిన్నగా ఆవులించి మళ్ళీ చెప్పసాగాడు.

"సుచరిత వచ్చేసరికి రామారావు మెంటల్ హాస్పిటల్‌లో వున్నాడు. దారుణమైన విషయమేమి టంటే కూతురు మళ్ళీ తన దగ్గిర్నుంచి వెళ్ళిపోగానే ఆమె తండ్రి హార్ట్ ఎటాక్‌తో ఆ రాత్రే చని పోయాట్ట."

"మైగాడ్..." పైకే అనేశాను "ఇప్పుడు సుచరిత ఎక్కడ వుంది?"

"ఇక్కడే వుంది... లేచిపోయిన దాని కూతుళ్ళు కాబట్టి ఆమె కూతుళ్ళకు పెళ్ళిళ్ళు కావు. కొడుకు - అఫ్‌కోర్స్ - మగాడు కాబట్టి ఏదో వుద్యోగం చేస్తున్నా డనుకోండి. సుచరిత మాత్రం రోజూ - పది సంవత్సరాల నుంచీ ఏడుస్తూనే వుంది. నిజానికామె ఎప్పుడో చనిపోయేది. ఒకే ఒక్క కారణం ఇంకా ఆమెని బతికిస్తోంది."

"ఏంటది?"

"తన భర్త ఏనాటికయినా పిచ్చి తగ్గి హాస్పిటల్ నుంచి వస్తాడని ఆమె నమ్మకం. వచ్చాక భర్తకి నాలుగే నాలుగు మాటలు చెప్పాలనుకుంటోంది. 'క్షమిం చండి...' నేను మీకు ద్రోహం చేశాను... ఈ ద్రోహిని క్షమించండి..."

నిశ్శబ్దం —

చీమకాళ్ళు విరిగితే వినిపించేంతటి భయంకరమైన నిశ్శబ్దం ఆ గదిలో.

పది నిమిషాలకి కైలాష్ కుర్చీలోంచి లేచి 'గుడ్ నైట్' అంటూ గది బయటకు నడిచాడు.

గేటు దాకా వెళ్ళి అతన్ని సాగనంపుతూ అడిగాను "ఇంతకీ — సుచరితకు మీకూ వున్న సంబంధం ఏమిటో చెప్పనేలేదు."

"ఆమె నా తల్లి..."

అంటూ వేగంగా వెళ్ళి పోయాడు కైలాష్.

నా చుట్టూ మహార్ణవం లాంటి మాయా శూన్యం.

రెండు కలయికలు

చీకటి-వెలుగులే
—జీవితం
మంచి-చెడులే
—పరమార్థం
భార్యా-భర్తలే
—సంసారం
తోడు-నీడలు
—మానవత్వం
మనసు-మాటలు
—మంచితనం
తల్లీ-దండ్రులే
—దైవత్వాలు

— చలపతి మానికొండ
FLUSHING, NEWYORK.

సంతాపం॥

మన తోటి తెలుగు వాడు, సంఘీయుడు లాంగ్ ఐలండ్ వాస్తవ్యుడు డా॥ సోదం జయప్రకాశరెడ్డి, 52 డిసెంబరు 18, 1990 న ప్రొద్దున 7.30 గంటల ప్రాంతంలో ఆకస్మాత్తుగా హృద్రోగంతో మరణించారని తెలుపుటకు చింతిస్తున్నాం. వారి సతీమణి శ్రీమతి పద్మావతీ రెడ్డి గారికి, చిరంజీవులకు తె.క.స సంతాపం తెలుపుతున్నది. ......... సం॥

పై సంఘటనలు ఈ మధ్య తరచుగా జరుగుతున్నాయి. ఆరోగ్యమే మహాభాగ్యం. జాగ్రత్త తీసుకోవలెను.. కె.ర.

# ఏటికి నీళ్ళు తగిలాయి

— పోలవరపు కోటేశ్వరరావు




ఏరు ముందా? యేరోపొర్ణం ముందా? అనుకుంటూ నిలబడ్డాడు రాజయ్య. నిన్న మంటలు జిమ్మిన సూరీడు మళ్ళీ రాబోతున్నాడు. సముద్రపు గాలికి ఇంటి ముందున్న వేప చెట్టు తల ఆడిస్తోంది.

రాజయ్య గూడెంలో పెత్తందారు. మాటా మంచీ వున్న మనిషి. అంటరానివాడిగా అగ్రవర్ణాలవారు 'రాజిగా' అని పిలిస్తే ఆ పిలుపులో వున్న దోషం అతనికి తెలియదు. అలవాటైపోయిన ఆ పిలుపును కాదని ఎవరైనా 'రాజయ్యా!' అంటే ఏదో ప్రమాదం వచ్చినట్టుంటుంది.

ఎదురుగా కృష్ణానదిలో సన్న జాలు వంకరలు తిరిగి నడుస్తోంది, వయ్యారాలుపోతూ నడుస్తోంది, ఉరకలేస్తూ నడుస్తోంది.

చిన్నపిల్లలు పాకుతున్నట్టు కదులుతోంది. రాజయ్య నది వంక చూసి తనలో తాను నవ్వుకున్నాడు. వేప మండ విరిచి ఆకులూ, ఈనెలూ తీసివేశాడు. ముఖం పుల్ల నోట్లో పెట్టుకుని, నములుతూ నది వంకే చూస్తున్నాడు.

"ఇయ్యేడు యేరే ముందొచ్చేత్తుందనుకుంటా" నంటూ రాజయ్య భార్య రమణమ్మ మొగుడి పక్క కొచ్చి నిలబడింది.

రాజయ్య మాట్లాడలేదు. నదివంకే చూస్తూ నిలుచున్నాడు.

ఎన్ని రోజులు ఎన్ని గంటలు ఆ నదిని అలా చూస్తూ నిలుచున్నా అతనికి విసుగనిపించదు.

ఆ ఇసుకా, ఆ బుసకా, ఆ లంకా, అటువైపు దూరంగా కనిపించే శ్రీకాకుళం, ఆ పైన స్వామివారి గాలి గోపురం అతని కంటికి ఇంపుగా వుంటాయి. మనసుకు మంచిగా వుంటాయి.

ఆ నది ఏ రూపంలో వున్నా అతనికి ఆనందంగానే వుంటుంది.

రమణమ్మ మొగుడి చేయి కదిలించి, "ఎప్పుడు చూసినా అట్లా ఆ నదివంక చూస్తావు. అక్కడ నీకేం కనిపిస్తుంది?" అని అడిగింది.

రాజయ్య భార్యవైపు చూడకుండా "చెప్పినా నీకు తెలవదులే" అన్నాడు.

ఆ సమాధానానికి ఆమెకు కోపం వచ్చింది. "తెలవక పోతే నా బతుకే తెల్లారకుండా కూచోదులే. నువ్వట్లాగే మాత్తానుంచో. పనీ పాటా ఏమీ చేయొద్దు" అంది.

అతను వినిపించుకోకుండా దూరంగా నడచివెదుతున్న మనుషుల వంక చూస్తున్నాడు. వాళ్ళ చేతుల్లో మూడు రంగుల జెండాలున్నాయి. వాళ్ళంతా శ్రీకాకుళం వైపు వెళ్తున్నారు.

రమణమ్మ భర్త ముందుకొచ్చి నిలబడింది. ఆమెకు బాగా కోపంగా వుంది. "ఏమయ్యో! నే చెప్పేది వింటావా"?

అతను ఒక మాటు పెళ్ళాం వైపు చూసి, మాట్లాడకుండా వూరుకున్నాడు.

"కంచంలోకి నాలుగు మెతుకులు రావాలంటే చేతులాడించాలి, చేతులు" అంది. ఆ మాటకు రాజయ్యకు కోపం వచ్చింది. "ఆపి యదవ ముండా! పొద్దున్నే మొదలెట్టావ్ గొనుగుడు" అని కసురుకున్నాడు.

రమణమ్మ వెనకాడలేదు. ఆమె కూడా బిగ్గరగానే అంది.

'అలా నోరు పారేసుకోకపోతే, ఈ పాకెంక చూడు. ఐనా, ఈ కానదిలో నీళ్ళు కనిపిస్తే, ఒళ్ళు తెలవదు.'

ఆ మాటలు విని రాజయ్య నవ్వుకున్నాడు. ఆ నవ్వు పెదవులు దాటి బయటకు రాలేదు. పళ్ళు తోముకుంటూ, "అసలు సంగతి చెప్పు" అన్నాడు.

రమణమ్మ రాగాలు తీస్తూ చెప్పింది.

"మొన్న సుడిగాలొచ్చిందా?"

"వచ్చింది."

"పాక మీద కప్పేసి మూడేళ్ళయిందా?"

"అయింది."

"గాలికి కప్పు కదిలిపోయిందా?"

"పోయింది."

"తొలకరి చినుకులు పడబోతున్నాయా?"

"ఐతే ఏమంటావే?" అతను చిరాకుపడుతూ అడిగాడు.

"తెలవదేమిటి? నీ కంతా యటకారమే" అంది.

రాజయ్య అప్పుడు పకపకా నవ్వాడు.

ఆ నవ్వు చూసి రమణమ్మ మురిసిపోయింది. పైకి కనపడకుండా "నీకు నా మాటంటేనే యటకారం" అంది.

"దొరగారి నడిగాను. తాటాకులు కోయించి, మడం తొక్కించాడు. వాటిలో కావాల్సినవి తీసుకు వెళ్ళమన్నాడు."

"ఆ పని తొరగా చేసేయ్" అంది.

రాజయ్య మట్టి బానలోని నీళ్ల ముంతలో తెచ్చుకుని ముఖం కడుక్కున్నాడు. కట్టుపంచె కుచ్చి చెంగుతో ముఖం తుడుచుకున్నాడు. ఏటివంక చూస్తూ నిలబడ్డాడు. కరకరమని పొద్దుపొడుస్తోంది. ఏటిలంక మీదుగా, చెట్ల కొమ్మల కిందుగా సూరీడు పరుగెత్తుకొస్తున్నాడు. కళ్ళు జిగేలుమంటూ కిరణాలు విసురుతున్నాడు.

రమణమ్మ కోళ్ళగంప లేపింది. అవన్నీ బయటికి పరుగులు తీశాయి. మెడలు నిక్కించి, ఒళ్లు విరుచుకున్నాయి. ముక్కులతో ఈకలు కదలించి, పేను ఏరుకున్నాయి.

పెద్ద పుంజు పెట్టల వెంట పరుగెత్తుతూ దొంకలోకి దూకింది. పెట్ట పరుగెత్తి పరుగెత్తి దొరికిపోయింది.

'ఇవ్వాళైనా ఇది గుడ్డెడితే బాగుండు. అల్లుడికి కంచంలోకి ఏమీ లేదు' అనుకుంది రమణమ్మ.

రాజయ్య సూరీడు కిరణాల వంక చూచాడు. అవి కృష్ణమ్మ పాదాల మీద వాలి భక్తితో కొలుస్తున్నట్టున్నాయి. 'అందుకే కాబోలు సరిగా నిద్దరోకుండా తొందరగా సూరీడొచ్చాడు. వస్తూనే తీర్థం తీసుకోను నీటి మీద వాల్తున్నాడు. అందరికీ కిట్టమ్మంటే పేమే' అనుకున్నాడు రాజయ్య.

ఆ కాకుళయ్య గుడిలోని అయ్యవారికి మల్లే ముక్కట్టుకు మునగటానికి సూరీడొస్తున్నాడేమో!

ఈ ఆలోచన రావడంతోటే రాజయ్య ఫక్కున నవ్వాడు!

రమణమ్మ మొగుడి వంక చూసింది. అరవైయేళ్ళు నిండినా అందరికిమల్లే ఈయనకు బొజ్జ రాలేదనుకుంది. తనను మనువాడిన తొలి రోజుల్లో సరసాలాడుతూ అన్న మాటలు గుర్తుకొచ్చాయి.

"నసే! రవణా! రెండేళ్ళయ్యేసరికి నువ్వు మా యజమానిగారి దొడ్లోని రుబ్బురోలు మాదిరిగా అయిపోతావే. నేను మాత్రం సురిటీగా ముల్లుకర్రల్లే వుంటా!"

రమణమ్మ మూతి తిప్పింది. ఈ చెవి నుంచి ఆ చెవి వరకు మూతి వంకరలు పోయింది. "చాల్లేవయ్యా! బడాయి. తొందరెందుకూ? ఎవరు ఒళ్ళు చేస్తారో చూద్దాం" అంది.

రాజయ్యకు ఆ మాటకు కోపం రాలేదు. పెళ్ళాం

మూతివంక చూశాడు. కదులుతున్న పెదాల వంక చూశాడు.

కొత్తగా కట్టిన తాళిబొట్టు వంక చూశాడు.

పసుపుతాడు కిందుగా బిగుతుగా వున్న జాకెట్టు వంక చూశాడు.

ఇంకొంచెం పక్కకు, కిందకూ జరిగిన చూపు

అతో ఆమె వయసుకు మించిన పాలిండ్ల వంక చూశాడు.

ఆ చూపు రమణమ్మకు అర్థమయింది.

ఆ కొంటె నవ్వు రమణమ్మకు చిరుకోపం పుటి మింది.

ఆమె సిగ్గుపడుతూనే "నీ బుద్దేం బుద్దో పాడుబుద్ది. ఎప్పుడూ యదవాలోచన్లు" అంటూ చెంగు సరిచేసుకుంది.

రాజయ్య

పెళ్ళాం వంక చూశాడు. ఆమె ఎటో చూస్తోంది.

"ఏంటి చూత్తున్నావ్?" రాజయ్య అడిగాడు.

"ఏటికి నీళ్ళు తగిలినట్టున్నాయ్."

వెనుక వైపుగా తప్పటడుగులు వేస్తూ మనుమడు వచ్చి తాత కాలు పట్టుకుని నిలబడ్డాడు.

రాజయ్య వాడిని ఎత్తుకున్నాడు. రమణమ్మ మనుమడి బుగ్గలను సవరించి, పని చేసుకోను వెళ్ళింది.

మనుమడు తాత గడ్డం మీద చేయి వేసి పెరిగిన వెంట్రుకలతో ఆడుకుంటున్నాడు. మీసాలు పట్టుకుని లాగుతున్నాడు.

రాజయ్య వాడి చిన్న చేతుల మీద ముద్దులు గుమ్మరించాడు.

శ్రీకాకుళం తిరనాలకు వెళ్ళాలని రాత్రి పొద్దు పోయి వచ్చిన కూతురూ, అల్లుడూ ఇంకా లేవనే లేదు. మనుమడు మాత్రం ముందే లేచాడు.

రాజయ్య సంతానమంతా ఇర్రగ్గడెపోయారు.

మొగుడూ పెళ్ళాం మాత్రం పాత ఇంటి పట్టునే నిట్టాడి పాకలో వుంటున్నారు. కూలి చేసుకుని కలో గంజో తాగి గౌరవంగా బతుకుతున్నారు.

మనుమడిని వదిలి రాజయ్య బయలుదేరాడు.

రమణమ్మ వెనుక నుంచి అడిగింది —"ఎక్కడికి పొద్దున్నే బయలుదేరావ్?"

"ఏటికాడికి."

"అక్కడి కెందుకూ?"

"పనుంది."

"ఆ! పని వుంటూనే వుంటుంది. నీళ్ళొంటే పడి సత్తావ్."

రాజయ్య మాటాడలేదు.

"నువ్వెళ్ళకపోతే ఆ వచ్చే యేరు ఆగిపోదులే. ఇల్లు కప్పే సంగతి చూడు."

రాజయ్య చెప్పులు లేని కాళ్ళతో నీళ్ళ వైపు బయలుదేరాడు.

"పిడి జిమ్మడ, ఈ దెప్పుడూ ఇంతే. ఏ రొత్తం దంటే సంబరం. ఏరు పొంగిందంటే సంబరం. వడ్లిరిగిందంటే సంబరం. లంక తేలిందంటే సంబరం. ఏం మనిషో! ఏంటో!"అనుకుంది.

రాజయ్య నీళ్ళ దగ్గర కొచ్చాడు.

వేసవిలో సన్నబడి చక్కగా నడిచే నదిలో ఏదో మార్పు వచ్చింది. తన మనుమడు పాకుతున్నట్టు ఆ నీళ్ళు అంచులకు పాకుతున్నాయ్. పసిబిడ్డ తప్పటడుగుల్లా అలలు అటూ, ఇటూ ఊగుతున్నాయ్. నీటి వాసనలో ఏదో మార్పు వచ్చింది.

ఇసుకలో తడి అంచులు దాటి పైకి పెరుగుతోంది.

చిన్న చిన్న పుల్లలూ, ఆకులూ కొట్టుకొస్తున్నాయి. తెప్పలుగా తేలి వాలుకుపోతున్నాయి.

నురుగులు కక్కుతూ నది నడచిపోతోంది.

రాజయ్య ఎగువకూ, వాలుకూ చూశాడు. తన తల్లి ముసలితనంలో వంగిన నడుంతో నడచినట్టుగా పైన వంపులో నది మెల్లగా సాగుతోంది.

కోటేరు చాలులా మరో వైపు నుంచి కొత్త జాలు వచ్చి కలుస్తోంది. అక్కడే నిలచిన అతని పాదాల కింద చెమ్మ తగిలింది. తన మనుమడు పక్క తడి చేసినట్టుగా ఆ కాస్త చోటూ తడిసిపోయింది.

నది వస్తోంది.

అతని మనసు పొంగిపోయింది. అతని ఆలోచనలు పరుగులు తీశాయి.

తనలో తాను అనుకున్నాడు — కిట్టమ్మ వస్తోంది.

ఆగకుండా ప్రతి సంవత్సరం వస్తుంది.
త్రుళ్ళిపడుతూ నడుస్తుంది.
తొందర చేస్తూ నడుస్తుంది.
లంకలను ముంచి తేలుస్తుంది.
వడ్డులను ఒరిసి నడుస్తుంది.
మురికినీళ్ళతో ముచ్చటలు పోతుంది.

చంద్రుడు నీళ్ళతో వయ్యారాలు పోతుంది.
ఎదురొడ్డిన వృక్షాలను పెకలించి వేస్తుంది.
వాన చినుకులతో సరసాలాడుతుంది.
కన్నె వయసులో బుసలు పెడుతుంది.
నడిమి వయసులో తేటపడుతుంది.
ముదిమి వచ్చినపుడు మునగదీసుకుంటుంది.
ఎన్నో అందాలను నింపుకుంటుంది.
ఎన్నో సంబరాలను పలుపుకుంటుంది.

రాజయ్య తలలో ఎన్నో ఆలోచనలు.

తనకు అరవైయేళ్ళు నిండబోతున్నాయి. ఆమె ప్రతి సంవత్సరం వందేళ్ళ బతుకు బతుకుతుంది. సజీవంగా వుండి మరో సంవత్సరం కొత్త జీవితం ప్రారంభిస్తుంది.

అందుకే ఏరోప్లాన్లంతో పోటీ పడుతుంది.

రాజయ్య పాదాల దగ్గరకు నీళ్ళు వచ్చాయి. దగ్గరలో చేప పిల్లలు ఈతలు కొడుతున్నాయి.

తాను చాకిరీ చేస్తున్నట్టు కృష్ణమ్మ కష్టపడుతుంది. ఈ జనం కొరకు తానూ కమఠం చేస్తుందేమో!

ఈ ఊహ రావడంతోటే అతని మనసు కరిగిపోయింది. "కావలసినంత సంపదను కూర్చే మా తల్లి! మా లచ్చిమి!"అనుకున్నాడు.

భక్తితో ఆమె వంక చూశాడు.

పొడిచి బారెడు పొకిన సూరీడువంక చూశాడు.

వంగి నీళ్ళు తీసుకుని, నెత్తి మీద చల్లుకున్నాడు.

రెండు చేతులూ కలిపి నమస్కరించాడు.

దూరంగా ఒడ్డు మీద మనుమడిని చంకను వేసుకుని రమణమ్మ నిలబడి చూస్తోంది. భర్త వంక చూపిస్తూ "మీ తాతను చూడరా! నీ మీద కన్నా ఆ నీళ్ళ మీదే ప్రేమ" అంది.

ఆ పసివాడు రెండు చేతులూ టపటప కొడుతూ బోసినవ్వు నవ్వాడు.

---

నిర్మాత, దర్శకులైన పి.పుల్లయ్యగారు చాలా కలుపుగోరు మనిషి, చమత్కారి. అయితే ఆయన హాస్యం కొద్దిగా ముతకగా వుంటుంది.

ఓ సారి కొత్తగా పెళ్ళయిన ఓ బాల హీరో ఆయన పిక్చర్‌లో నటిస్తూ, షూటింగ్ మొదలు పెట్టిన ఒక గంటలోపునే "సార్! ఈ రోజు మా ఆవిడ ప్రసవించే రోజు. నన్ను ఈ షాట్‌తో పంపించెయ్యాలి. నర్సింగ్ హోమ్‌కు వెళ్ళాలి" అంటూ అల్టిమేటమ్ జారీ చేశాడు.

దానితో తలమునిగిన పనితో తబ్బిబ్బవుతున్న శ్రీ పుల్లయ్య "నాయనా! కాల్ షీట్ రోజున నువ్వు వుండాలిగాని, రిలీజు డేట్‌లో నువ్వెందుకోయ్?" అని ముద్దుగా కోప్పడ్డారు.

ఒక నటునితో ప్రతి సెట్‌కూ హాజరయ్యే ఓ పనిలేని పుల్లయ్యను చూసి అల్లురామలింగయ్య "చూడు నాయనా! నువ్వేదైనా పనికోసం ప్రయత్నించ కూడదూ?" అన్నాడు.

"ఎందుకు?" అన్నాడు పుల్లయ్య.

"బాగా డబ్బు సంపాదించవచ్చు కదా!"

"ఊ... సంపాయించి"

"బ్యాంకులో నిలువ చేయవచ్చు."

"ఆ... నిలవ చేశాక."

"అప్పుడు ఏ చీకూ చింతాలేకుండా హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు కదా?"

"అయితే, ఇప్పుడు మాత్రం నేను విశ్రాంతి తీసుకోవడం లేదేమిటి?" అని (ఆ) పుల్లయ్య అనే సరికి, రామలింగయ్య తెరిచిన నోరు మూయకుండా అలాగే వుండిపోయాడు కొంతసేపటి వరకు.

---

## వర్షంలో జలకం

—టి. చంద్రశేఖరరెడ్డి

నిలబడి చూస్తే
వరండాలో
నిండా విషాదం వ్యాపించిన
గుండెలా వుంది నింగి

చూపును మెత్తగా
చంపేస్తూ
పల్చగా వ్యాపిస్తోంది
చీకటి

గొంతు చించుకుంటున్న
నక్షత్తుల్లా పురుగులు—
ఆవులిస్తున్న
జ్ఞాపకాల్లా మెరుపులు

ఎన్నాళ్ళనుంచో దాచుకున్న
కన్నీళ్ళని
ఎడతెరిపి లేకుండా
వర్షిస్తోంది ఆకాశం
నిష్క్రమించిన రవి
రగిల్చిన వేడికి
అణువుకొక జ్వాలం
ఆవహించి
నిర్విరామంగా
స్నానం చేస్తోంది నేల.

**FREE:** Get 1 N.Y. Lotto Ticket Free with Each Conversion

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

R.K VIDEO DUB
PAL • NTSC • SECAM

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377

(718) 639-2881 • 1-800-734-0880 (Within N.Y.S.)
1-800-851-8514 (Outside N.Y.S.)

Or visit any of our following locations
QUEENS: R.K. VIDEO DUB. INC at SAM & RAJ
37-08 74th St., Jackson Heights, NY 11372 (718) 803-1013. Ask for LILU
MANHATTAN: 1182 Broadway, Suite 1607, N.Y., N.Y. 10001
(212) 213-8457 11AM-5PM
FLORIDA: 1871 NW 20th St., Miami, FL. 33142
(305) 226-7531, 1-800-321-6166 Ask For GINA
BOMBAY, INDIA: 483832, 481468. Ask For PRATAP

**AVS AND CEL CONVERTERS ON SALE**

## TELUGU FINE ARTS SOCIETY

with pomp and pride celebrates
**PRAJOTHPATTHI UGADI DAY**
at Franklin High School, Hamilton St.
Franklin Twp. Somerset, New Jersey
on **MARCH 16, 1991, SATURDAY, at 5.00 PM**

Program: 5.00 - 6.30 PM Delicious Dinner
6.30 - 9.30 PM Variety Entertainment with Play, Dance & Songs

Those interested in participating in the above program, please contact (till Feb. 23, 1991), Ms. Srilata Rao (201) 755-7512, Dr. Murty Bhavaraju (201) 334-4586 or Mr. Mahesh Saladi (718) 458-6290. Your participation is appreciated.

**COME AND ENJOY THE TELUGU HOSPITALITY**

తెలుగు కళాసమితి ప్రజోత్పత్తి
ఉగాది సంరంభాలు.
మార్చి 16, 1991, శనివారం

---

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA
P.O. BOX 1827, TROY, MI 48098
invites applications for

## THE SECOND MISS & MISTER TELUGU AMERICA

<u>Eligibility Requirements:</u>

a. Contest is open to all never-married (and winner should remain so till the next contest) youth between 17 and 21 years on May 31, 1991.
b. Should have stayed for 10 years in USA & Canada and continuously for one year (except for absences totalling 120 days) prior to May 31, 1991.
c. At least one of the ancestors should be of Telugu Origin
d. Should have at least a "B-" average for two years prior to May 31, 1991.

Judging in Academic & Extra Curricular (School, Community & Social Activities, Telugu Speaking Skills (only), American or Middle Eastern Fine Arts (No Belly Dancing), Indian Fine Arts, IQ & Poise and Extempore Answers to questions etc.

Please send $5.00 (non-refundable) for application to Dr. Kidambi Raghunath, 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. (908) 463-0876. <u>LAST DATE FOR APPLICATION: MAY 15, 1991.</u>

---

## Sri Ranganatha Temple
Sri Ranganatha Seva Samithi, Inc.
P.O. Box 120, Pomona, NY 10970
(914) 354-1587
**SRI RAMA JAYAM**

Devotees of Morris County, NJ invite you, your family and friends to participate in the upcoming SRIMAD VALMIKI RAMAYANA PARAYANAM lecture series in English by Venkata Narasimha Dasa at Northland Park Recreation Center, Livingston, NJ.

| | | Hosted by |
|---|---|---|
| 1. | 1/ 6/91, Sun, 3-6 PM | Sasikala & Parthasarathy |
| 2. | 1/13/91, Sun, 3-6 PM | Malini & Chandrasekhar |
| 3. | 1/20/91, Sun, 3-6 PM | Padma & Surya Iyer |
| 4. | 1/27/91, Sun, 3-6 PM | Shanti & Raghu |
| 5. | 2/03/91, Sun, 3-6 PM | Usha & Niranjan |
| 6. | 2/09/91, Sat, 4-7 PM | Lokamatha & Venkata Ramu |
| 7. | 2/17/91, Sun, 3-6 PM | Sharada & Somasekhar |
| 8. | 2/24/91, Sun, 3-6 PM | Mala & Prasad |
| 9. | 3/03/91, Sun, 3-6 PM | Mala & Subramanyam |
| 10. | 3/10/91, Sun, 3-6 PM | Lakshmi & Guru Raja Rao |
| 11. | 3/16/91, Sat, 4-7 PM | Prema & Rajagopala Achari |
| **12.** | **3/24/91, Sun, 11 AM - 6 PM** | **SRI RAMA NAVAMI CELEB.** |

Prasadam will served after each day's discourse.

Directions: From NJTP or GSPkwy, take 280 West. On 280 W. take exit 5A and proceed through first traffic light. Take second right onto Congressional Pkwy. Turn right onto Jefferson Street and go half a block to the parking lot.
For More Information: Dr. Sasikala Iyengar (201) 538-5548,
Dr. P. Sundaram (201) 533-0618

---

## SRI VENKATESWARA TEMPLE
Hindu Temple & Cultural Society of USA, Inc.
presents
**BALAVIHAR FOR CHILDREN**
**Youth & Adult Classes**
By
Brahmachari Krishnamoorthy
Chinmaya Mission
1.30 - 4.00 PM Alternate Sundays
St. Andrews Episcopal Church, Murray Hill
For Details, Call
Murali: (201) 464-4159, Sriram Sastry: (201) 665-2383,
Reddy: (201) 947-5758

Directions: Exit 43 on Route 78 West. Make right turn at the end of ramp. Make a right at the second traffic light to Mountain Ave. Make a left the next light to South St. Church at 419 South St. (Opposite Bell labs.)

---

**Special Classes**
**ON HOW TO PERFORM PUJA AT HOME**
March 1991
Program Conducted by: **Dr. M.G. Prasad,**
**Dr. S. Yegnasubramanian**
For Details, Call: Anuradha: (201) 464-4159, Uma V.: (201) 337-6283, Reddy: (201) 947-5758.

---

SRIMAD RAMAYANAM DISCOURSES (SANSKRIT & TAMIL)
(Srimad Valmiki & Kamba Ramayanams)
February 23, 1991 - June 15, 1991
Ved Mandir, 1 PM - 4 PM, Alternate Saturdays
By A. Natarajan & N. Gopalsundaram
Appeal for Sponsorship of $100/Family
PL.CALL: Paul Rajan (201) 821-1339 or Reddy: (201) 947-5758

ANSWER TO THIS MONTH TELUGU JYOTHI'S 20 QUESTIONS

New York City is first in having first Chiropodist (1844); Departmental Store (Lord & Taylor 1848); Toilet paper (1857); Gift Coupon (1865); spiked running shoes (1868); Tuxedo (1886), Computor for data processing (1889 - used by US Census Bureau); Escalator (Coney Island(1896); Police motor cycle patrol (1905); Blurbs on a book jacket (1907); National Censorship Board (1909); Television sets installed in hotel bedrooms (1932); Pop-music chart (1936); TV Commercial (1941); Movie theatre driven out of business (1949); first comic strip in a newspaper; first film review in a newspaper; first crossword puzzle in a newspaper, etc.

New York State was the first to preserve an historic site (Washington's HQ at Newburgh); establish a State Park (Niagara Reservation); declare a piece of land "forever wild" (the Adirondack and Catskill forest area) First railroad in USA ran from Albany and Schenectady; has first light-house lighted by natural gas (Barcelona Lighthouse on Rt 5 and Lake Erie First potato chip was created for dinner guests at a Saratoga Springs hotel; first electric lights in a hotel (1881 - Blue Mountain Lake Hotel first US born President (Martin Van Buran, eighth US President) who started the word "O.K." He was the first President for whom "Hail to the Chief" was played.

(mostly from Daily News)

There are many more and I am sure you know some I have not mentioned.

Answer to December 1990 Question of the Month..........................................................................KVR

Q: In the history of the world, which country had the higherst number of Kings?

A: Egypt! Most countries have become democratic and have disposed of the kings and kingdoms, the few that still retain 'Kings and Queens as nominal heads of the state, are far less in number to Egypt's 1000 plus kings it had ever since history could be recorded.

JANUARY 1991 QUESTION OF THE MONTH

Q: WHICH IS THE LARGEST HOTEL CHAIN IN THE WORLD?..................................(Answer in next month's issue)


## The Fastest Way For Your Savings To Grow...

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

NEW YORK: 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
LOS ANGELES: 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
CHICAGO: 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# JYOTHI SILKS & SAREES

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*

# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

Telugu Fine Arts Society

తెలుగుకళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

CHILDREN/: DATE OF BIRTH ____________ ____________
____________ ____________
____________ ____________

ADDRESS: ____________________ No. Street
____________________ City State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:________________ DATE:__________

==============================================

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

==============================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

----------------------------------------------

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents

# SAM & RAJ





## NEW YORK'S NEWEST LANDMARK

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**